ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 159, పేజీలు : 12 వెల : 8.00


**కేదార్‌నాథ్‌లో ఇక మొబైల్స్ బంద్** 5లో

**అలసిపోను.. వెనకడుగు వేయను: శరద్ పవార్**



శనివారం హన్మకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో తెలంగాణ గవర్నర్ తమిళిసై, కేంద్రమంత్రి గడ్కరీ, కిషన్ రెడ్డి ఉన్నారు.

## కెసిఆర్‌పై 'నిఘా' గురి

- తొమ్మిదేళ్లుగా నియంత పాలనలో మగ్గుతున్న తెలంగాణ
- బిఆర్ఎస్, కాంగ్రెస్ జూటా పార్టీలు
- దళితులకు మూడెకరాల భూమి ఏదీ?
- రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ ఇళ్లు.. అన్నీ హుళక్కి
- వరంగల్లు విజయోత్సవ సంకల్ప సభలో ప్రధాని మోడీ

**హన్మకొండ, జులై 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు గురిపెట్టాయని ప్రధాని నరేంద్ర మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. చేసిన స్కాంల నుండి బయటపడేందుకే కెసిఆర్ కొత్త నాటకాలను తెరపైకి తెస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ పర్యటనలో భాగంగా శనివారం హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభ వేదికగా రూ.6100 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని అనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో కెసిఆర్ టార్గెట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు మోడీని తిట్టడం.. కుటుంబ పార్టీని పోషించడం.. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడం.. రాష్ట్రాన్ని అవినీతిలో కూరుకుపోయేలా చేయడమే నాలుగు ప్రధాన పనులని విమర్శించారు. దేశంలో అందరికంటే అతిపెద్ద అవినీతి సర్కార్ కెసిఆర్‌దేనని దుయ్యబట్టారు. తెలంగాణలో ఆరంభమైన బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి ఢిల్లీ వరకు చేరిందన్న ఆయన అందుకే కేంద్ర నిఘా సంస్థలు తెలంగాణపై గురిపెట్టాయని అన్నారు.

చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన వీరవనితలు సమ్మక్క, సారక్కలు ఏలిన, కాకతీయ వంశీయులైన రాణిరుద్రమదేవి పరిపాలించిన ప్రాంతాన్ని సందర్శించడం గొప్పవరంగా ఆ అవకాశాన్ని కల్పించిన ఓరుగల్లు ప్రజానీకానికి మొదటగా అభినందనలు తెలుపుతున్నానని ప్రధాని మోడీ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ విస్మరించిందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందని, కేసీఆర్ తన కుటుంబానికి మాత్రం ఉపాధి కల్పించుకున్నారని ఎద్దేవా చేశారు. మిగులు రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ ≫2



శనివారం హర్యానాలోని సోనిపట్‌లో దుక్కిదున్ని నాట్లువేస్తున్న రాహుల్ 2లో

**ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. నాట్లు వేసిన రాహుల్**

# వచ్చేది కురుక్షేత్ర యుద్ధమే

## ప్రజలంతా సైనికులు కావాలి

### ప్రపంచానికే ఆదర్శంగా ఆర్‌బికెల రూపకల్పన

### రైతు సంక్షేమమే సర్కార్ లక్ష్యం

### వైఎస్సార్ రైతు దినోత్సవ సభలో సిఎం జగన్



శనివారం కళ్యాణదుర్గంలో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నగదును జమచేస్తున్న సిఎం జగన్

**అనంతపురం, జులై 8 ప్రభాతవార్త బ్యూరో :** రానున్నది మహాకురుక్షేత్ర సంగ్రామం అని మీ బిడ్డమీకు మేలు చేసిఉంటే సైనికుల్లా మీరే అండగా నిలబడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలో నిర్వహించిన వైఎస్ఆర్ రైతు దినోత్సవంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శనివారం పాల్గొన్నారు. తొలుత వేదికపై దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతులందరికీ మేలు చేయాలన్నదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానం అన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి రైతుల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. నాన్న గుర్తుకువస్తే రైతులు గుర్తుకు వస్తారని, ఉచిత విద్యుత్ గుర్తుకు వస్తుందని, జలయజ్ఞం గుర్తుకు వస్తుందని, ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇళ్ల నిర్మాణాలు వంటి ప్రతి పథకంలోనూ మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తుకు వస్తారన్నారు. దివంగతనేత వైఎస్ఆర్ భౌతికంగా లేకున్నప్పటికీ ఆయన కొనసాగించిన సంక్షేమ పథకాలు ఎప్పటికీ ప్రజలు మర్చిపోరని, మహానేత జ్ఞాపకార్థమై నేడు అనేక పథకాలకు వైఎస్ఆర్ పేరును పెడుతున్నామన్నారు. రైతులను ఆదుకోవాలన్న లక్ష్యంతో ఏ సీజన్‌లో నష్టపోయిన పంటలకు ఆసీజన్‌లోనే భీమాపరిహారాన్ని అందిస్తున్నామన్నారు. గత ఏడాది నష్టపోయిన పంటకు నేడు రూ.1117 కోట్లు భీమా పరిహారాన్ని 10.2 లక్షల మంది రైతులకు అందించడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా గతనాలుగేళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీపాలనలో మీబిడ్డ రూ.7802 కోట్లు రైతుసంక్షేమానికిభీమాను అందిస్తే.. ≫6

## సంక్షేమానికి ప్రతిరూపం వైఎస్

### సిఎం జగన్‌లో ప్రజలు వైఎస్‌ను చూస్తున్నారు..

### రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ 74వ జయంతి వేడుకలు

### డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించిన కార్యకర్తలు



శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సభలో ప్రసంగిస్తున్న సజ్జల

**విజయవాడ, జూలై8, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం జగన్‌లో రాష్ట్ర ప్రజలు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని చూసుకుంటున్నారన్నారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జలరామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. తండ్రి ఆశించిన ప్రజాసంక్షేమాన్ని సిఎం జగన్ అమలుచేస్తున్నారన్నారు. సంక్షేమానికి పర్యాయపదంగా నిలిచిన నాయకుడు దివంగత వైయస్ రాజశేఖరరెడ్డి అన్నారు. తెలుగు ప్రజలకు ఆయన ఆదర్శంగా నిలిచారన్నారు. ఉభయ తెలుగురాష్ట్రాల చరిత్రలో నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ప్రజల మధ్య నుంచి వచ్చిన నాయకునిగా రాబోయే తరాలుకూడా వైఎస్సార్‌స్మరించుకుంటూనే ఉంటారన్నారు. ఆయన హయాంలో రైతులకు అనేక సంక్షేమ ఫలాలు అందాయి. రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానేత వైయస్ఆర్. వైయస్ఆర్ జయంతిని రైతు దినోత్సవంగా సిఎం జగన్ ప్రకటించారన్నారు. తండ్రి స్ఫూర్తితోనే సిఎం జగన్ రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు సిఎం జగన్ సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

గత నాలుగేళ్ల సిఎం జగన్ తన పరిపాలనలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సిఎం జగన్ పాలనకు నిదర్శనంగా జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పూర్తి సంతృప్తి స్థాయిలో ఉన్నారన్నారు. సిఎం జగన్ పరిపాలనను ప్రకృతి కూడా దీవించడంతో సకాలంలో వర్షాలు పడుతున్నాయి. దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మెరుగ నాగర్జున, ఎంపీ నందిగం సురేష్, శాసనమండలి చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు తదితరులతోకలిసి భారీకేక్‌ను కట్ చేసారు. అనంతరం ≫2



## రోజుకో ఘోరం ప్రతిచోట ప్రభుత్వ టెర్రరిజం

### ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం: చంద్రబాబు

**అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** బకాయిలు చెల్లించాలని కోరినందుకు ధర్మవరంకు చెందిన చేనేతల వర్గ వస్త్ర వ్యాపారులపై విజయవాడలో వైఎస్సార్సీ గూండాలు అమానుష దాడికి పాల్పడ్డారని, బాధితులను నగ్నంగా వీడియోలు తీసి వికృతానందం పొందరని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రోడ్డువేయమని డిప్యూటీ సిఎంను అడిగిన దానికి చిత్తూరు జిల్లాలో దళిత వర్గానికి చెందిన కానిస్టేబుల్‌పై కేసు పెట్టి, సస్పెండ్ చేశారన్నారు. ప్రకాశం జిల్లాలో పింఛన్ డబ్బు అడిగిన వితంతు మహిళపై కేసు పెట్టారన్నారు. రోజుకో ఘోరం, ప్రతి చోటా ప్రభుత్వ టెర్రరిజం ఇదీ రాష్ట్రంలో ≫2



## 10 నుంచి ఫీవర్ సర్వే

### డెంగ్యూ, మలేరియా, ఇతర విషజ్వరాల నియంత్రణకు చర్యలు: మంత్రి రజని

**విజయవాడ, జులై8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తరుణ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు. ఈ నెల 10 నుంచి ఫీవర్ సర్వే ప్రారంభించే విధంగా అధికార యంత్రంగాన్ని సంసిద్ధం చేసామన్నారు. డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల నియంత్రణకు ఇప్పటికి కార్యాచరణ చేపట్టామన్నారు. గతంలో జ్వరాలు ప్రబలిన ప్రాంతాలను హాట్‌స్పాట్లుగా గుర్తించి, నియంత్రణ చర్యలు ప్రాంభించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. రాష్ట్రంలో తరుణం(సీజన్) మారుతున్న పరిస్థితి అన్నారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో పారిశుద్ధ్య నియంత్రణ చర్యలను తీసుకుంటామన్నారు. దోమలు నివారణకు ఫాగింగ్, దోమ తెరల పంపిణీ కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. మందుల కొరత రానీయకూడదన్నారు. డెంగీ, మలేరియా జ్వరాల నిర్ధారణ కిట్లు సబ్ ≫2

## జెసి, కేతిరెడ్డి మధ్య సవాళ్ల పర్వం

### తాడిపత్రిలో వేడెక్కిన వాతావరణం

### జెసి వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యేలు

**తాడిపత్రి,జులై8,ప్రభాతవార్త:** తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డిల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు తీవ్రస్థాయికి చేరుకోవడంతో వాతావరణం వేడెక్కింది. తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని ఉచిత పంట బీమా విషయంలోనూ, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని ఆహార్యం, శుభోదయం విషయంలోనూ జెసి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం విమర్శించడంతో వారిద్దరూ శనివారం ఘాటుగా స్పందించారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని పెన్నానది వంతెన సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భారీ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఎమ్మెల్యే అయినంత మాత్రాన వ్యవసాయం చేయకూడదని చట్టం లేదని, అందరి రైతుల్లాగా మా కుటుంబ సభ్యులకు కూడా పంటల బీమా మంజూరైందని ఆయన తెలిపారు. మార్కెట్ ధరలకు తక్కువకాకుండా తాము ఇతరులతో భూములు కొనుగోలు చేశామని, జెసి కుటుంబంలా ఇతరుల భూములను దౌర్జన్యంగా లాక్కునే సంస్కృతి మాది కాదని ఆయన అన్నారు. గత రెండు నెలలుగా జెసి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్సీ నాయకులను విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడని, తన వద్ద ఉన్న సాధారణ వ్యక్తులతో పనికిరాని విమర్శలు చేయిస్తూ తన ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. రాజకీయంగా తన ఉనికిని కోల్పోతున్నాననే భయంతో ఏది పడితే అది మాట్లాడుతున్నాడని, వ్యవసాయంపై నాకున్న మక్కువతోనే పండ్లతోటలను పెంచుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంలేని జేసీకి ఎలా వ్యవసాయం చేయాలో నేర్పిస్తానని, ప్రజలపై పడి దోచుకుంటూ, వారిని మభ్యపెడుతూ మళ్లీ అధికారం చేజిక్కించుకోవాలని చూస్తున్నాడని ఎద్దేవా చేశారు. మున్సిపల్ అభివృద్ధికి తాము పనిచేస్తుంటే అడ్డుకునేది జెసియేనని, పోలీసు అధికారులను ఎదిరించే బెదిరించే సంస్కృతి జెసిదేనని ఎమ్మెల్యే విమర్శించారు. దమ్ముంటే నీవు గాని, నీకు చెందిన వ్యక్తులు గాని నా తోటలో అడుగుపెట్టి చూడాలని, వైఎస్ జగన్ పెట్టిన బిక్షగా భావిస్తున్న ఎమ్మెల్యే పదవి లేకపోతే నీ కారుకూతలకు తాడిపత్రి వీధుల్లో మెట్టుతో కొడుతూ తిప్పేవాడినని ఎమ్మెల్యే ఘాటుగా మాట్లాడారు.

నేను పెద్దపప్పూరుకు వచ్చి ఒకసారి మాట్లాడితేనే ఏడుస్తున్నావ్, రెండోసారి వచ్చి మాట్లాడితే రక్తం కక్కుకొని చస్తావంటూ జెసి ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఘాటుగా విమర్శించారు. తన కటింగ్ గురించి, వాడే వాహనం గురించి మాట్లాడిన జెసిపై ఆయన తీవ్ర వ్యక్తిగత విమర్శలు గుప్పించారు. నడవడం చేతగాని జేసీకి రాజకీయాలు ఎందుకని, తాడిపత్రిని సంకనాకిచ్చిందని జెసినే కదా అని ఆయన విమర్శించారు. తాను విదేశాల్లో చదువుకున్నప్పుడు వెయిటర్‌గా పని చేశానంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్న జెసి తన కొడుకును విదేశాల్లో చదివిస్తున్నప్పుడు మసాజ్‌లు చేసేవాడా అంటూ వ్యంగంగా మాట్లాడారు. తెలంగాణా నుంచి వలసవచ్చిన జెసి కుటుంబం అడ్డదారుల్లో సంపాదించి ప్రజలను దోచుకున్నారని ఆయన విమర్శించారు. సిమెంట్ ఫాక్టరీల వద్ద, గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద దోచుకొనే మీరా నన్ను విమర్శించేదని పేర్కొన్నారు.

**సోము వీర్రాజు సహా 10మందితో బిజెపి జాతీయ కార్యవర్గం** 2లో


### వచ్చే ఎన్నికల్లో 'వారాహి' యాత్ర

## ప్రభావం అధికం

### జనసేన అధినేత పవన్

### నేటినుంచి మలివిడత యాత్ర

**విజయవాడ,జులై8,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలను తన వాదనతో ఏకీభవిస్తున్నారనే బలీయమైన నమ్మకం తనకుందని జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ఆయన జనసేన ముఖ్యనేతలు, పార్టీ కీలక నేతలు, ముఖ్య కార్యకర్తలతోను, వారాహి యాత్రపై తన అవగాహన అంశాన్ని వెల్లడించారు. శనివారం పవన్ ఇక్కడి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా పదేళ్లుగా మనం చేస్తున్న రాజకీయ పోరాటాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. మనచిత్తశుద్ధిని నమ్ముతున్నారన్నారు. అధికారంముఖ్యంగా మనం ఉద్యమించడం లేదు. ప్రజలు అధికారపార్టీ ట్రిక్కులకు, జిమ్మిక్కులకు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలు మన వాదన వింటున్నారు. తొలి విడుత వారాహియాత్ర సార్వత్రిక ఎన్నికల్లో గట్టి ముద్ర వేస్తుందన్నారు. వారాహి యాత్రకోసం పడిన కష్టం వృథాకాదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అదికార పార్టీ గట్టి ప్రతిఘటనను ఇస్తుందన్నారు. మలి విడుత యాత్రను కుడా ఇదే విధంగా పట్టుదలతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మనం ఎంత బలంగా ముందుకెళ్తే, రాష్ట్రానికి అంత మేలు జరుగుతుందన్నారు. ఈ నెల9వ తేది ఆదివారం నుంచి రెండో దశ వారాహి విజయయాత్ర ప్రారంభమవుతుంది. ఏలూరు నుంచి ఈ యాత్రను



ప్రారంభిస్తారు. ఆదివారం సాయంత్రం 5గంటలకు ఏలూరులో పాత బస్‌స్టాండ్ అంబేద్కర్ కూడలిలో బహిరంసభ నిర్వహించనున్నారు.

10వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు ఏలూరు జనవాణి నిర్వహించనున్నారు. సాయంత్రం ఆరు గంటలకు ముఖ్యనాయకులు, వీర మహిళలతో పవన్ సమావేశం అవుతారు. 11వ తేదిన మధ్యాహ్నం 12 గంటలకు దెందులూరు నియోజకవర్గ ముఖ్యనాయకులు, వీరమహిళలతో జనసేనాని భేటీ అవుతారు. సాయంత్ర 5గంటలకు తాడేపల్లిగూడెం చేరుకుంటారు. 12వ తేదిన సాయంత్రం 5గంటలకు తాడేపల్లిగూడెంలో బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగిస్తారు.



శనివారం వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న సిఎం వైఎస్ జగన్

# తండ్రికి తనయుడి నివాళులు

## ఇడుపులపాయలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త :** తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. డాక్టర్ వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం ఇడుపులపాయకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరుకున్నారు. ముందుగా హెలిప్యాడ్ వద్ద జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టరు విజయరామరాజు, జేసీ గణేష్ కుమార్, డీఐజీ సెంథిల్‌కుమార్, ఎస్పీ అన్బు రాజన్, తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైఎస్ఆర్ సమాధి వద్దకు చేరుకున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి సమాధి వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మౌనం పాటించి ప్రార్థనలు చేశారు. అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వైఎస్ భారతి, వైఎస్ విజయమ్మ, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అలాగే ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకెపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందురెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, పోతుల సునీత, రమేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, డాక్టర్ సుధ రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ జఖియాఖనం, ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టరు విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్, జేసీ గణేష్‌కుమార్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఇడుపులపాయలో సింహాద్రిపురం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో సీఎం సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

# ఫీవర్ సర్వే

>> సెంటర్లు, విలేజీ,అర్బన్ క్లినిక్‌ల్లో అందు బాటులో ఉంచామన్నారు.పారిశుద్ధ్యం విషయంలో పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వ యంతో చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు.సురక్షిత మంచినీరు,వ్యక్తిగత పరిసరాల శుభ్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 15 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. ప్రజలకు అందుతున్న మంచినీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. సురక్షిత మైన మంచినీరు ప్రజలకు అందించాలన్నారు. పంచాయతీల కార్యదర్శులతో వైఎస్సార్ విలేజీ హెల్త్ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది కలిసి పని చేయాలన్నారు. ప్రజలు ఆరోగ్యం విషయంలో అందరు బాధ్యతగా ఉండా లని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖముఖ్యకార్యదర్శి మువ్వ తిరుమల కృష్ణప్రసాద్, కార్యదర్శి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌పై 'నిఘా' గురి

>>రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఉన్న గిరిజనులకు, దళితులను, బడుగు బలహీన వర్గాలను దగా చేశారన్నారు. ఎన్నికల సమయంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన మాట విస్మరించారని తెలిపారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కట్టిస్తానన్న మాటలు నీటి మూటలయ్యాయని తెలిపారు. నిరుద్యోగులకు భృతి నెలకు మూడు వేల రూపాయలు ఇస్తానని నిరుద్యోగులను సైతం మోసం చేశారని కేసిఆర్‌పై నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు జుటా పార్టీలని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ సుదీర్ఘ పరిపాలనలో దేశం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉండేదని గత పది సంవత్సరాలుగా కేంద్రంలో తమ ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రపంచ దేశాల్లో అతిపెద్ద ఐదవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అవినీతి లేని పరిపాలనను అందిస్తున్నామని తెలంగాణలో సైతం అవినీతి లేని పాలన కావాలంటే రాబోయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బిజెపి పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరిస్తూ నిధులు మంజూరి చేస్తుంటే అట్టి నిధులు తామే ఇస్తున్నట్లు కేసిఆర్ ప్రభుత్వం మభ్య పెడుతున్నదన్నారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో అనుసంధానం చేస్తూ అనేక జాతీయ రహదారులను వేల కోట్ల రూపాయలతో నిర్మించామన్నారు. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు సౌకర్యవంతమైన నాలుగు లైన్ల రోడ్డలను నిర్మించడంతో ఇతర రాష్ట్రాలకు రవాణా ఎగుమతులు, దిగుమతులకు రహదారులు కేంద్రబిందువుగా నిలిచాయన్నారు. తెలంగాణ బిజెపి అధ్యక్షులు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బిజెపి రాష్ట్ర అధ్యక్ష స్థానాన్ని ఇచ్చినందుకు మొదటగా ప్రధాని మోడి, కేంద్రపార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడానికి రాష్ట్ర నాయకుల సమన్వయం చేసుకొని తన శక్తివంచనలు లేకుండా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కలుస్తాయని తాము ఏ పార్టీతో కలువబోమని స్పష్టం చేశారు.

## బిజెపి జాతీయ కార్యవర్గంలోకి సోము వీర్రాజు, బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై8:** బిజెపి అధిష్ఠానం నూతనంగా బిజెపి జాతీయ కార్యవర్గంలో 10 మంది నేతలకు చోటు కల్పించింది. ఎంపీ, తెలంగాణ బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజులను జాతీయ కార్యవర్గంలోకి తీసుకుంది.వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ అధ్యక్షుడు సురేశ్ కశ్యప్, బిహార్ మాజీ అధ్యక్షుడు సంజయ్ జైశ్వాల్, చత్తీస్‌గఢ్ సీనియర్ నేత విష్ణుదేవ్ సాయి, పంజాబ్ మాజీ అధ్యక్షుడు అశ్విని శర్మ, జార్కండ్ మాజీ అధ్యక్షుడు దీపక్ ప్రకాశ్, రాజస్తాన్ సీనియర్ నాయకుడు కిరోడీ లాల్ మీనా, రాజస్థాన్ మాజీ అధ్యక్షుడు సతీష్ పూనియాలకు కూడా బిజెపి జాతీయ కార్యవర్గంలో చోటు లభించింది.

# ట్రాక్టర్‌తో దుక్కి దున్ని.. నాట్లు వేసిన రాహుల్

**సోనిపట్, జులై 8:** కాంగ్రెస్‌లో అగ్రనేత రాహుల్ గాంధీ రైతుగా మారారు. శనివారం ఉదయం హర్యానాలోని సోనిపట్‌లో ఆకస్మికంగా పర్యటించిన ఆయన, పొలంలోకి దిగి ట్రాక్టర్‌తో దుక్కిదున్నారు. నాట్లేశారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కాంగ్రెస్ తమ ట్విట్టర్ ఖాతాలో పంచుకోగా, ప్రస్తుతం ఇది వైరల్‌గా మారాయి. ఢిల్లీ నుంచి సిమ్లా వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో సోనిపట్‌లో ఆగారు. బరోడా, మదీనాలోని పలు గ్రామాల్లో తిరిగిన ఆయన, పొలం పనుల్లో ఉన్న రైతులతో ముచ్చటించారు. ఆ తర్వాత పొలంలోకి దిగి ట్రాక్టర్ నడిపారు. రైతులతో కలిసి వరి నాట్లేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారత్ జోడో యాత్ర చేపట్టిన తర్వాత నుంచి రాహుల్ ఈ మధ్యకాలంలో అనేక రంగాలకు చెందిన ప్రజలతో మమేకమవుతున్నారు. ఇటీవల ఢిల్లీ-ఛండీగఢ్ హైవేపై ట్రక్కు నడిపి లారీ డ్రైవర్ల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఆయన, ఆ తర్వాత ఓ మెకానిక్ దుకాణంగా బండిని రిపేర్ చేస్తూ కనిపించారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన సమయంలోనూ రాహుల్ ట్రక్కులో ప్రయాణించిన విషయం విదితమే.



శనివారం హారిద్వార్‌లో గంగా స్నానంకోసం అధికసంఖ్యలో వచ్చిన కన్వరియాలు

# దేశ రాజకీయాల్లో వైఎస్సార్సీ స్వతంత్రంగా ఉంటుంది

## ఇండిపెండెంట్‌గా ఉండే సిఎం జగన్ కేంద్రం నుంచి నిధులు తీసుకుని వస్తున్నారు:సజ్జల

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజకీయాల్లో తమ పార్టీ స్వతంత్రంగానే వ్యవహ రిస్తుందని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.సీఎం జగన్మోహన రెడ్డి తమ ప్రభుత్వం కేంద్రంతో సహకారించే వైఖరినే అవలంభిస్తుందని వెల్లడించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంతో తమ ప్రభుత్వం స్నేహపూర్వకంగా వ్యవహరిస్తోందన్నారు. పేదరికాన్ని నిర్మూలించే రీతిలో రా ష్ట్రాభివృద్ధి జరగాలన్నదే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు. స్వతంత్రంగాను ఉంటూ కేంద్రంతో సీఎం జగన్ సఖ్యతను కలిగి ఉంటున్నా రన్నారు. చంద్రబాబు ఎన్ని కారుకూతలు కూసినా, సీఎం జగన్ కేంద్రంతో సమన్వయంతో ఉంటూ రాష్ట్రాభివృద్ధికి నిధులు తీసుకుని వస్తున్నారన్నారు. రాజకీయ విధానాల విషయంలో తమ పార్టీ వైఖరి తమకు ఉందన్నారు. ఎన్డీఏతో కలవాలని తెలుగు దేశం పార్టీ ఆరాటపడుతుందన్నారు. ఎన్డీఏ మీటింగ్‌కు టిడిపిని పిలుస్తారా?, చంద్రబాబు వెళ్తారా! అన్నది భారతీయ జనతాపార్టీకి, తెలుగు దేశం పార్టీకి సంబంధించిన విషయమన్నారు. అధికారం కోసమే కలిసే ప్రయత్నం చేస్తే ఆ కూటమికి రంగు,రుచి,వాసన ఉండదన్నారు. మోడీని ఇష్టం వచ్చినట్లు తిట్టిందీ చంద్రబాబునేని అన్నారు. బీజేపీకి 'పార్ట్‌నర్‌గా ఉండి కుడా చంద్ర బాబు కేంద్రం నుంచి ఒక్కటి కుడా సాధించకు రాలేకపోయారన్నారు. జగన్ ఇండిపెండెంట్‌గా ఉండి కుడా కేంద్రం నుంచిఇ నిధులు తీసుకుని రాగలుగుతున్నారన్నారు.అవసరం అయినప్పుడు ఏ అంశంపైనైనా అభిప్రాయాలను నిర్భయంగా చెప్పగలుగుతున్నారన్నారు.

2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే చంద్రబాబు మళ్ళీ ఇప్పుడు వల్లె వేస్తున్నారన్నారు.ఆ హామీలు నేరవేర్చకుండా ప్రజలను ఆయన ఘోరంగా మోసం చేసిన విషయం స్పష్టమైందన్నారు.ప్రజలకు జ్ఞాపక శక్తి తకువని చంద్రబాబు అనుకుంటున్నారన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిత్వ హననం చేసిందే చంద్రబాబేనన్నారు. దుర్మార్గపు ఆలోచన లతో వ్యవహరించే నైజం చంద్రబాబు దన్నారు. పవన్ కల్యాణ్‌కుడా ఆతాను ముక్కేనన్నారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/07/23

**DAY - SINGAM SERIES Dr No:194**
1st Prize Rs.100000/- 774281
2nd Prize Rs.7000/- 30143
3rd Prize Rs.3500/-
05181 08982 09013 12605 16560
21919 58339 62849 73331 78590
4th Prize Rs.200/-
0576 2689 3182 3828 7256 8138 8174
8959 9076 9639
5th Prize Rs.100/-
3410 5182 5849 7094 7696 7735 8611
9294 9546 9671
6th Prize Rs.50/-
0053 1314 2466 3936 6306 7784 9197
0092 1359 2572 4200 6347 7845 9349
0230 1547 2654 4256 6495 8008 9456
0244 1571 2746 4310 6571 8094 9507
0268 1619 2765 4468 6632 8115 9531
0446 1647 2915 4519 6850 8253 9577
0511 1692 3109 4549 6892 8255 9703
0531 1825 3130 4668 7128 8269 9746
0573 1838 3158 4786 7143 8449 9844
0666 1843 3179 5151 7235 8592 9890
0676 1943 3396 5337 7319 8919
0843 2021 3470 5705 7423 8849
0968 2050 3489 5977 7427 8919
1131 2062 3695 6009 7477 9120
1167 2260 3902 6243 7627 9146

**DAY - KUIL SERIES Dr No:194**
1st Prize Rs.100000/- 132546
2nd Prize Rs.7000/- 49298
3rd Prize Rs.3500/-
03794 19102 35596 36110 36359
44002 49365 59866 67935 72951
4th Prize Rs.200/-
0318 0503 1039 1212 5278 6422 6994
7614 8828 9983
5th Prize Rs.100/-
0929 2879 4177 4560 5671 7104 8123
8634 8961 9092
6th Prize Rs.50/-
0082 1157 2473 4296 5873 6960 8765
0096 1323 2653 4297 5883 7171 8774
0106 1399 2671 4450 5951 7421 9058
0169 1636 2675 4628 6019 7430 9059
0188 1654 2804 4669 6064 7733 9261
0227 1660 2953 4860 6164 7936 9572
0338 1733 3250 4885 6168 7937 9683
0599 1743 3265 5245 6227 7946 9734
0664 1865 3430 5361 6364 8110 9851
0674 1895 3796 5384 6378 8113 9854
0881 1971 3891 5570 6382 8115
0913 2139 4048 5621 6411 8429
1004 2254 4065 5628 6429 8618
1008 2287 4112 5812 6437 8661
1124 2400 4145 5849 6459 8731

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:08/07/23

**DAY - ROSA SERIES Dr No:194**
1st Prize Rs.100000/- 452138
2nd Prize Rs.7000/- 28473
3rd Prize Rs.3500/-
17170 21997 44637 47155 54122
57250 79640 82125 85285 94873
4th Prize Rs.200/-
2702 3135 3979 4170 5626 5983 6647
7000 7116 7357
5th Prize Rs.100/-
1445 1667 3895 6030 7864 8006 8056
8064 9164 9854
6th Prize Rs.50/-
0022 1753 2825 4756 5885 7269 9281
0065 1754 2993 4758 5929 7348 9326
0137 1839 3093 4799 6072 7391 9383
0206 1939 3115 4859 6114 7395 9514
0434 2024 3157 4892 6147 7440 9577
0465 2127 3559 5142 6231 7525 9628
0468 2229 3720 5200 6320 7776 9802
0575 2390 3729 5352 6325 7898 9831
0749 2437 3810 5401 6491 7933 9881
0891 2461 3858 5458 6512 7941 9888
1003 2562 3871 5636 6770 7995
1116 2587 3877 5743 6799 8181
1214 2591 3950 5755 6801 8316
1223 2769 4150 5760 7046 8395
1583 2790 4492 5792 7068 9049

**DAY - DEAR SERIES Dr No:194**
1st Prize Rs.100000/- 539423
2nd Prize Rs.7000/- 55568
3rd Prize Rs.3500/-
02508 30525 37286 45991 58664
62458 70200 81716 93739 98263
4th Prize Rs.200/-
0987 3097 4111 4882 8090 8134 8558
8993 9199 9207
5th Prize Rs.100/-
1168 3784 4546 4680 5709 5769 7950
8408 8884 9523
6th Prize Rs.50/-
0028 1031 2873 4362 6002 7782 9253
0041 1080 2892 4696 6181 7802 9257
0059 1135 3091 4853 6319 7939 9266
0126 1240 3100 4855 6399 8027 9400
0155 1481 3131 4869 6411 8441 9431
0224 1611 3190 4959 6419 8590 9695
0274 1650 3230 4975 6702 8603 9781
0304 1765 3533 5080 6779 8914 9895
0633 1889 3977 5150 7127 8923 9953
0694 1919 3953 5388 7268 9032 9982
0734 1936 4033 5397 7517 9089
0745 2085 4039 5427 7539 9095
0751 2177 4044 5750 7586 9163
0878 2439 4101 5957 7602 9170
1201 2654 4191 5999 7748 9240

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/07/23

**DAY - THANGAM SERIES Dr No:194**
1st Prize Rs.100000/- 775779
2nd Prize Rs.7000/- 35082
3rd Prize Rs.3500/-
00390 12005 34415 37608 46711
70635 83496 91892 98450 98843
4th Prize Rs.200/-
0058 1698 2111 4239 4244 5466 5514
6172 8508 8639
5th Prize Rs.100/-
0275 0825 2084 2441 2565 5035 5426
6044 6646 6740
6th Prize Rs.50/-
0119 1305 2550 4274 5206 7252 8605
0374 1415 2586 4288 5429 7316 8653
0443 1569 2610 4300 5511 7329 8871
0587 1650 2651 4371 5674 7368 8916
0657 1730 2968 4394 5681 7615 9065
0737 1748 3383 4490 5915 7729 9103
0781 1791 3397 4583 5953 7837 9377
0784 1816 3410 4602 5982 7970 9418
0786 1843 3882 4658 6017 7983 9588
0898 1949 3902 4720 6143 8106 9737
0992 2037 3913 4887 6453 8132
1079 2041 3955 4943 6967 8169
1120 2079 4055 5016 7040 8259
1173 2165 4124 5055 7157 8390
1301 2180 4171 5125 7227 8457

**DAY - VAIRAM SERIES Dr No:53**
1st Prize Rs.50000/- 256890
2nd Prize Rs.7000/- 22461
3rd Prize Rs.3500/-
13875 20399 21682 35143 38140
39710 45081 48679 66567 73722
4th Prize Rs.200/-
1066 1004 3771 4651 5229 5861 8410
8445 8753 9995
5th Prize Rs.100/-
0743 2046 2386 2776 3232 4162 7491
7968 8453 8711
6th Prize Rs.50/-
0060 1883 3149 5179 6958 7799 8890
0074 1947 3227 5335 7025 7991 8947
0265 2124 3262 5368 7058 8030 9134
0301 2125 3300 5432 7080 8174 9140
0811 2261 3541 5433 7093 8177 9204
0859 2295 3653 5751 7117 8316 9273
1123 2394 3672 5768 7265 8328 9696
1133 2641 3690 5899 7295 8401 9794
1138 2644 4039 5929 7528 8606 9860
1171 2692 4171 5933 7552 8607 9987
1248 2807 4323 5947 7571 8727
1276 2889 4400 5970 7652 8740
1339 2956 4850 6219 7721 8744
1451 3043 5033 6309 7723 8763
1644 3133 5077 6852 7757 8794

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/07/23

**DAY - NALLANERAM SERIES Dr No:194**
1st Prize Rs.50000/- 862208
2nd Prize Rs.7000/- 97067
3rd Prize Rs.3500/-
07960 17117 17694 21534 24416
25328 27842 29960 54188 57101
4th Prize Rs.200/-
0848 2285 2479 3464 4062 4265 4947
7000 7315 7872
5th Prize Rs.100/-
0037 0829 2862 3479 3853 4566 6331
8716 8854 9452
6th Prize Rs.50/-
0248 1609 2519 4039 5695 7462 9049
0281 1731 2646 4191 5759 7935 9061
0367 1850 2700 4231 5793 7999 9078
0462 1890 2739 4365 5936 8044 9409
0493 1970 2882 4498 6031 8121 9414
0791 1998 2893 4694 6060 8178 9455
0853 2034 3060 4744 6063 8211 9657
0874 2103 3119 4879 6246 8251 9790
0935 2254 3217 4890 6463 8341 9835
1045 2332 3515 4910 6563 8606 9865
1364 2339 3573 4928 6767 8622
1413 2450 3627 5470 6898 8676
1438 2481 3761 5474 7120 8702
1544 2517 3912 5478 7229 8796
1602 2518 3954 5626 7231 8979

**DAY - MANI SERIES Dr No:53**
1st Prize Rs.50000/- 178637
2nd Prize Rs.7000/- 93652
3rd Prize Rs.3500/-
10416 32371 38573 41897 46641
48701 54615 60452 61439 63434
4th Prize Rs.200/-
0406 0768 1070 1303 2893 2974 3933
6249 7001 8300
5th Prize Rs.100/-
1392 2183 3513 4411 4716 5168 7348
9592 9636 9789
6th Prize Rs.50/-
0117 2885 4251 5556 6948 8117 9126
0364 3079 4337 5626 7033 8127 9156
0370 3204 4389 5753 7076 8130 9224
0462 3339 4443 5877 7107 8139 9365
0559 3439 4510 5889 7283 8251 9385
0640 3460 4693 6169 7373 8370 9494
0888 3560 4784 6328 7453 8431 9496
1164 3749 4846 6345 7588 8443 9561
1203 3769 4967 6426 7594 8537 9741
1280 3805 5034 6472 7718 8596 9792
1671 3821 5181 6494 7812 8597
2053 3882 5276 6584 7850 8650
2817 3923 5314 6748 7906 8730
2825 4030 5325 6909 7950 8765
2834 4172 5447 6923 8073 9053

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/07/23

**DAY - KUMARAN SERIES Dr No:194**
1st Prize Rs.50000/- 938295
2nd Prize Rs.7000/- 62303
3rd Prize Rs.3500/-
10893 27201 34990 39631 47234
74522 81565 83058 92674 94329
4th Prize Rs.200/-
1607 2179 2788 3165 4157 4556 4977
5193 5888 7142
5th Prize Rs.100/-
1562 1959 3370 3432 3459 3802 5922
5964 7978 9355
6th Prize Rs.50/-
0001 2004 3270 4805 6448 7512 9164
0048 2040 3405 5124 6452 7573 9214
0645 2060 3444 5241 6591 7633 9231
0798 2117 3518 5515 6680 7801 9304
0919 2385 3549 5577 6859 7834 9422
0979 2430 3648 5634 7006 7959 9501
1056 2468 3997 5714 7029 8087 9537
1138 2519 4133 5801 7067 8109 9597
1170 2569 4154 5867 7213 8226 9676
1180 2816 4231 5878 7228 8418 9966
1302 2873 4292 6009 7279 8456
1343 2952 4529 6051 7313 8650
1536 2967 4581 6091 7338 8961
1590 3100 4667 6202 7369 9037
1899 3186 4801 6228 7449 9120

**DAY - VISHNU SERIES Dr No:194**
1st Prize Rs.50000/- 938135
2nd Prize Rs.7000/- 57968
3rd Prize Rs.3500/-
07694 14149 21803 36981 41412
50106 63316 67555 69584 93383
4th Prize Rs.200/-
0088 0654 0778 1276 3465 5242 8161
8230 8836 9617
5th Prize Rs.100/-
1243 1371 5509 5546 6323 7668 7681
8535 8675 8904
6th Prize Rs.50/-
0058 1669 2245 3758 5788 6912 8442
0116 1686 2261 3788 5865 7074 8663
0128 1691 2444 3885 5924 7167 8713
0170 1730 2674 3946 6233 7177 8889
0208 1809 3048 4013 6283 7263 8939
0262 1826 3063 4190 6578 7327 9035
0569 1881 3077 4536 6593 7379 9326
0686 1894 3132 4552 6648 7618 9717
0799 1903 3161 4961 6653 7725 9769
0835 1948 3235 5002 6709 7801 9861
1052 1951 3303 5005 6741 7917
1232 1964 3438 5068 6746 7978
1314 2048 3519 5204 6803 8171
1595 2071 3588 5205 6805 8210
1601 2088 3697 5627 6806 8290

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/07/23

**SWARNALAXMI SERIES Dr No:194**
1st Prize Rs.50000/- 454610
2nd Prize Rs.7000/- 98961
3rd Prize Rs.3500/-
19656 21429 32327 32667 43862
65222 65741 76371 76817 87746
4th Prize Rs.200/-
1041 2279 3587 5383 6265 6396 6657
7661 8185 9020
5th Prize Rs.100/-
2653 2951 2963 4658 4810 6099 6601
8441 9111 9239
6th Prize Rs.50/-
0050 1413 2685 4813 6926 8238 9253
0137 1464 3227 4909 7161 8436 9415
0192 1551 3378 4928 7240 8526 9447
0208 1600 3513 5022 7328 8574 9538
0451 1624 3814 5162 7432 8625 9587
0587 1737 3856 5164 7480 8636 9644
0590 1759 3864 5361 7515 8637 9657
0609 1812 3878 5461 7560 8720 9915
0707 2080 3920 5615 7713 8774 9958
0779 2249 3974 5630 7769 8884 9998
1127 2289 4030 5635 7777 8888
1138 2359 4231 5664 7951 8929
1318 2562 4311 5897 8013 8985
1355 2577 4322 5980 8208 9094
1361 2668 4692 6019 8215 9204

**DAY - LION SERIES Dr No:53**
1st Prize Rs.50000/- 742754
2nd Prize Rs.7000/- 64746
3rd Prize Rs.3500/-
18162 29636 31449 42384 53810
64301 75645 86176 97206 97629
4th Prize Rs.200/-
0597 0966 1262 1992 3846 4480 6061
6481 6923 7441
5th Prize Rs.100/-
0202 3920 5270 6574 7287 7677 7758
8309 9540 9812
6th Prize Rs.50/-
0007 1260 2817 4255 5975 7686 9551
0119 1277 2855 4291 6005 7687 9619
0218 1344 3041 4494 6113 7752 9639
0241 1542 3217 4572 6135 8062 9680
0474 1685 3327 4786 6350 8224 9760
0491 1789 3373 4915 6721 8473 9810
0551 1875 3499 5001 6776 8514 9849
0566 1887 3515 5096 6793 8544 9963
0635 1967 3652 5376 6844 8676 9970
0658 2121 3700 5412 6872 8801 9979
0724 2288 3744 5604 6926 8920
0816 2405 3816 5649 7126 8948
0877 2452 3829 5728 7414 9024
0956 2608 3921 5772 7608 9215
1089 2733 3956 5819 7658 9403

# ఎసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లలో 25% డిస్కౌంట్

## రైల్వే బోర్డు కొత్తనిర్ణయం.. తక్షణమే అమల్లోకి..

**న్యూఢిల్లీ,జులై 8:** ఎసీ చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్‌దరలపై రైల్వేశాఖ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ తరగతులు ఉన్న అన్ని రైళ్లలో టికెట్‌ధరపై 25 శాతం వరకూ డిస్కౌంట్ ఇచ్చేందుకు నిర్ణయించింది. వందేభారత్ సహా అనుభూతి, విస్టాడోమ్‌కోచ్‌లు ఉన్న రైళ్లకు కూడా ఇది వర్తిస్తుంది. ఆక్యుపెన్సీ ఆధారంగా టికెట్‌ధరలపై ఈ డిసౌంట్ ఇస్తారు. ఆక్యుపెన్సీ పెంచే లక్ష్యంతోరైల్వేబోర్డు ఈనిర్ణయం తీసుకుంది. టికెట్‌ధరలను నిర్ణయించే అధికారి ఆయా రైల్వేజోన్లలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్‌మేనేజర్లకు అధికారాలు దఖలుపరిచింది. దేశవ్యాప్తంగా వందేభారత్ రైళ్లు విరివిగా అందుబాటులోకి వస్తున్నాయి. కొన్ని రూట్లలో ఆదరణ బాగానే ఉన్నప్పటికీ మరికొన్ని రూట్లలోమాత్రం టికెట్‌ధరలు అధికంగా ఉన్న కారణంగా ఆక్యుపెన్సీ తక్కువగా ఉంటోంది. ఈనేపథ్యంలో రైల్వేబోర్డు కొత్త పథకంతో ముందుకువచ్చింది. అనునభూతి, విస్టా డోమ్ కోచ్‌లున్న రైళ్లసహా ఏసి చైర్‌కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లున్న అన్నిరైళ్లకు ఈస్కీం వర్తిస్తుందని రైల్వేబోర్డు ప్రకటించింది. డిస్కౌంట్ మొత్తం మూలధరలో గరిష్టంగా 25శాతంవరకూ ఇస్తారు. రిజర్వేషన్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జి, జిఎస్టీ వంటి ఇతర చార్జీలు అదనంగాఉంటాయి. గడచిన 30 రోజుల్లో 50శాతంకన్నా తక్కువ ఆక్యుపెన్సీ కలిగిన రైళ్లను పరిగణనలోనికి తీసుకోవచ్చని పేర్కొంది. డిస్కౌంట్‌నిర్ణయించే ముందు ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను కూడా పరిగణనలోనికి తీసుకుంటారు.

# సంక్షేమానికి ప్రతిరూపం వైఎస్

>> సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎంతోమంది నాయకులు వచ్చినా అరుదైన నాయకుడిగా డా.వైయస్.రాజశేఖరరెడ్డి నిలిచిపోయారన్నారు. మహానేత వైఎస్సాఆర్ చనిపోయి ఇప్పటికి 10 సంవత్సరాలు దాటినా, ఇంకా దశాబ్దాలు దాటినా ప్రజలు ఆయనను మరిచిపోలేరని పేర్కొన్నారు. చరిత్రను ఒక మేలి మలుపు తిప్పి ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నిజమైన పాలకుడు ఎలా ఉండాలో ప్రపంచానికి చాటిచెప్పిన మహానాయకుడు డా.వైయస్ఆర్ అన్న విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదన్నారు. చరిత్రలో యుద్ధాలు చేసారని, అశోకుడు చెట్లు నాటించెను అని పుస్తకాల్లో చదివామని సజ్జల పేర్కొన్నారు. అయితే ఆ రోజుల్లో ప్రజలకు ఏది అవసరమో, పాలకుడు ఏది చేసారో అలాంటి వారిని ప్రజారంజక పాలకులని, మహానాయకుడని, ప్రజల మనిషని, మహామనిషి అని సజ్జల కీర్తించారు. అయితే ఇప్పుడు రాచరికం పోయి ప్రజాస్వామ్యం వచ్చిందన్నారు. విధానపరంగా నిర్ణయాలు తీసుకుని పనులు చేసిన నాయకులు ఉండవచ్చు అని సజ్జల తెలిపారు. అయితే పార్టీల పరిమితులు ఉన్నప్పటికీ ఒక వ్యక్తిగా ఉమ్మడి రాష్ట్రంలో 8కోట్లమంది ప్రజల భాగ్యవిధాతగా చరిత్రలో మరచిపోలేని మహామనిషిగా నిలిచిపోయిన ఘనతను వైయస్ఆర్ సాధించారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. డా.వైయస్ఆర్ నాయకునిగా కోట్ల మందికి బంగారు భవిష్యత్తుకు నాంది పలికారని, భవిష్యత్ తరాలు కూడా చెప్పుకుంటారని సజ్జల తెలిపారుఒక వ్యక్తిగా డా.వైయస్ఆర్ తన కుటుంబాన్ని ప్రేమించారని, రాష్ట్రాన్ని తన కుటుంబమని అనుకున్నారని తెలిపారు. దేశానికి నేత అయితే దేశాన్ని కూడా తనకుటుంబమే అని డా.వైయస్ఆర్ అనుకునే వారని సజ్జల పేర్కొన్నారు. ఒక వ్యక్తి నుండి సమాజంలో మనిషిని ఎలా తీసుకువెళ్లవచ్చో డా.వైయస్ఆర్ చూపించారన్నారు. అలాంటి మహానేత వైఎస్సాఆర్ మనమధ్య లేకపోవడం, రాష్ట్రం విడిపోవడం మన దురదృష్టమని సజ్జల ఆవేదన వ్యక్తం చేసారు. అయితే దివంగత వైయస్ఆర్ తనయుడు వై.యస్. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలించడం మనం చేసుకున్న అదృష్టమని సజ్జల పేర్కొన్నారు. టిడిపి హయాంలోని గత ఐదేళ్ల చీకటి రోజులు తీసేస్తే సిఎం జగన్ బాధ్యతలు చేపట్టిన తరువాత ఈ నాలుగేళ్లలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రి పీఠం అధిష్టించినప్పటినుండి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయన్నారు. అలాగే వైయస్ఆర్ అధికారంలో రాష్ట్రం ఎంత పచ్చగా ఉందో, ఈ రోజు జగన్ పాలనలో కూడా రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ఎప్పుడూ చరిత్రలో ఊహించని విధంగా రాయలసీమకు వరదనీరు పంపించడం జరిగిందని సజ్జల తెలిపారు. రాష్ట్ర మంతా చెరువులు, డ్యామ్‌లు నిండాయని, ఇప్పుడు ముందస్తుగా వర్షాలు పడ్డాయని, ముఖ్యమంత్రి జగన్ పాలనను ప్రకృతి దీవించిందని సజ్జల శ్లాఘించారు.ఒక నాయకుడిగా, పాలకుడిగా, ముఖ్యమంత్రిగా తిరుగులేని మెజారిటీతో అధికారంలోకి వచ్చిన వైయస్ జగన్మోహనరెడ్డి ఏమి చేస్తున్నారో ఎన్నిసార్లు చెప్పినా కూడా తనివితీరదని సజ్జల అన్నారు. ఇప్పటికే ఏడాది కాలంలో మేనిఫెస్టోలో చెప్పినవన్నీ పూర్తి చేసారని, సంక్షేమ క్యార్యక్రమాలపై క్యాలెండర్లు కూడా విడుదల చేసారని సజ్జల తెలిపారు.

**వైఎస్ రాజశేఖరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోను వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఉత్సవాలు రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించారు. పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో వైఎస్ జయంతి ఉత్సవాలు అన్ని జిల్లాల్లో జరిగాయి.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ట్విట్ చేసారు.వైఎస్సార్ తన చివరి శ్వాస వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేసారు.ప్రజలంటే ఎనలేని ప్రేమ కలిగిన నాయకుడు వైఎస్సార్, ప్రజలు, కాంగ్రెస్‌కు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేనిదని ఖర్గే వ్యాఖ్యానించారు.

# టెర్రరిజం

>>పరిస్థితి అని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసుశాఖను వైఎస్సార్సీ అనుబంధ విభాగంగా మార్చిన దుస్థితే ఈ పరిస్థితికి కారణమని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి తమ పోకడలపై ప్రజలు ఏమనుకుంటారో అని లేదన, సమాజం గమనిస్తోందని కూడ లేదన్నారు.. ఈ వైకాపా ప్రభుత్వ పాపాలకు ప్రజలు తిరుగులేని గుణపాఠం చెప్పటం మాత్రం ఖాయం అన్నారు.

## వారం - వర్జ్యం

**9-7-2023 ఆదివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
సప్తమి రా.12-04; ఉత్తరాభాద్ర రా.12-59
వర్జ్యం ఉ.11-23 ల 12-53
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. శ్రమ అధికం. విద్యార్థులకు విజయం.

**వృషభం:** ప్రశాంతత కరువవుతుంది. వృథా కాలక్షేపం చేస్తారు.

**మిథునం:** సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. కీర్తి ప్రతిష్ఠలు సాగుతాయి.

**కన్య:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి. సామాన్య ధన లాభం.

**తుల:** గృహ సౌఖ్యం. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం మంచిది కాదు.

**వృశ్చికం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సహనం అవసరం.

**ధనుస్సు:** సామాన్య ధన లాభం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం. సంయమనం పాటించండి.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## టిటిడి ఆలయాల్లో ఇక యుపిఐ చెల్లింపులు

**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని అన్ని ఆలయాల్లో ఇకపై భక్తులు నగదుతో పనిలేకుండా యుపిఐ చెల్లింపులు అనుమతించనుంది. టిటిడి స్థానిక ఆలయాలతోబాటు ఉప ఆలయాల్లోనూ యుపిఐ చెల్లింపులకు తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఆలయాల్లో ప్రతిరోజూ నిర్వహించే సేవలకు సంబంధించి సేవాటిక్కెట్లు, ప్రసాదాలు, అగరబత్తీలు, పంచగవ్య ఉత్పత్తులు, డైరీలు, క్యాలెండర్లు కొనుగోలుచేసే భక్తుల సౌకర్యార్థం ఫోన్‌పే, క్యూఆర్‌కోడ్ స్కానర్ ద్వారా యుపిఐ ,డెబిట్‌కార్డు ఆన్‌లైన్‌ద్వారా చెల్లించేందుకు చర్యలు చేపట్టింది. టిటిడి అనుబంధ ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా ఆలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా యుపిఐ చెల్లింపులు జరిగేలా చూస్తారు. టిటిడి ఆలయాల గురించి, సేవల గురించి తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు, అన్ని ఆలయాల్లో కల్యాణోత్సవంతోబాటు ఆర్జితసేవలు నిర్వహించేలా చూస్తారు.



## నేడు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థం ఏడుకొండల వేంకటేశ్వరస్వామినిప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనంవేదికపై (నేడు) ఆదివారం ఉదయం అయోధ్యకాండ తొలివిడత అఖండ పారాయణం చేపడుతున్నారు. ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో అయోధ్యకాండలోని 1,2,3 సర్గలు కలిపి 156 శ్లోకాలను పారాయణం చేస్తారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం పండితులు రామానుజాచార్యులు ప్రతి శ్లోకం ప్రాముఖ్యతను వివరిస్తారు. అనంత వేణుగోపాల్ శ్లోక పారాయణం చేస్తారు.


## ప్రత్యేక రైళ్లు సెప్టెంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జులై 8 ప్రభాతవార్త :**తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబర్ వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి అరిసికెర బయల్దేరే నెంబర్ 07233 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 28 వరకు పొడిగించారు. అలాగే ప్రతి శుక్రవారం అరిసికెర నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07234 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి మంగళవారం హైదరాబాద్ నుంచి అరిసికెరకు బయల్దేరే నెంబర్ 07265 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 26 వరకు, ప్రతి బుధవారం అరిసికెర నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07266 సెప్టెంబర్ 27 వరకు, బెల్గాం నుంచి మణుగూరుకు వెళ్లే నెంబర్ 07335 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30వరకు, మణుగూరు నుంచి బెల్గాంకు వెళ్లే నెంబర్ 07336 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 1 వరకు పొడిగించారు. ప్రతి శనివారం కాచిగూడ నుంచి బికనీర్‌కు బయల్దేరే నెంబర్ 07053 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 26 వరకు, ప్రతి మంగళవారం బికనీర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07054 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 29 వరకు పొడిగించారు.

ప్రతి బుధవారం దాణాపూర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 03245 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 16 వరకు, ప్రతి శుక్రవారం బెంగ ళూరు నుంచి దాణాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03246 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 18 వరకు, ప్రతి బుధవారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07195 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 30 వరకు, ప్రతి గురువారం దాదర్ నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07196 వీక్లీ ఎక్స్‌ను ఆగస్టు 31 వరకు, ప్రతి శనివారం ఖాజీపేట నుంచి దాదర్ వెళ్లే నెంబర్ 07197 ఆగస్టు 26 వరకు, ప్రతి ఆదివారం దాదర్ నుంచి ఖాజీపేట వెళ్లే నెంబర్ 07198 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సాయినగర్ షిర్డికు బయల్దేరే నెంబర్ 07637 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 27 వరకు, ప్రతి సోమవారం సాయి షిర్డి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07638 వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 28 వరకు పొడిగించారు. హైదరాబాద్ నుంచి షోలాపూర్ వెళ్లే నెంబర్ 07003 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 31 వరకు, షోలాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07004 డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 31 వరకు పొడిగించారు. గుంతకల్లు నుంచి మంత్రాలయ రోడ్ వెళ్లే నెంబర్ 07411 రోజు వారి ప్రత్యేక పాసింజర్ రైలును జులై 10 వరకు, మంత్రాలయం రోడ్ నుంచి గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07412 రోజువారి ప్రత్యేక పాసింజర్ రైలును జులై 11 వరకు పొడిగించారు.

### చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లేది

# మన బాహుబలి రాకెట్టే




చంద్రయాన్-3ని మోసుకెళ్లే రాకెట్ నిర్మాణ దృశ్యం

## షార్‌లో చంద్రయాన్ ప్రయోగంపై ఆసక్తి

## గంటల్లోనే 9వేలమంది వీక్షకుల దరఖాస్తులు

**శ్రీహరికోట (తడ), జూలై 8 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 14న జరగనున్న చంద్రయాన్-3 ప్రయోగంపై దేశ ప్రజలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా ఈ ప్రయోగ వీక్షణ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు క్షణాల్లోనే పూర్తయిపోయాయి. శుక్రవారం మధ్యాహ్నం 1.30కు ఇస్రో వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే సాయంత్రం 5.30కే తొమ్మిది వేల మందికి పైగా వీక్షకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులుచేసుకున్నారు. ఇది ఇప్పటికి షార్ వీక్షకుల గ్యాలరీ తెరిచిన తర్వాత ఒక రికార్డు. చంద్రయాన్-3పై ఉన్న ఆసక్తి, మధ్యాహ్నం ప్రయోగం, ఎండలు తగ్గుముఖం పట్టడంతో ఈ సారి దగ్గరగా రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి ఉత్సాహం చూపుతున్నట్లు తెలుస్తోంది.

**మన బాహుబలి రాకెట్‌తోనే..**

భారత బాహుబలి రాకెట్ జిఎస్ఎల్‌వి మార్క్3 ద్వారా మరోసారి చంద్రయాన్ ఉపగ్రహాన్ని జాబిల్లిపై పరిశోధనలకు పంపిస్తున్నారు. ఈ సారి ఈ రాకెట్ పేరు ఎల్‌విఎం3-ఎం4గా ఉంది. శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్న రాకెట్లలో ఇది అత్యంత బరువైనది, శక్తివంతమైనది. అంతరిక్షంలోకి ఎక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అలవోకగా చేర్చగలిగిన శక్తి దీనికి ఉంది. అందుకనే విదేశీ శాస్త్రవేత్తలు సైతం ఈ రాకెట్‌పై ఆధారపడుతున్నారు. ఇటీవల వన్‌వెబ్ సంస్థ వారు ఏకంగా 36 చొప్పున రెండుమార్లు 72 ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించడానికి ముందుకువచ్చారు. ఆ నమ్మకాన్ని భారత శాస్త్రవేత్తలు వమ్ము చేయలేదు. 2019లో చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని కూడా ఇదే రాకెట్ ద్వారా ప్రయోగించారు. అప్పట్లో కొన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ రాకెట్ ప్రయాణం మాత్రం ఫెయిల్ కాలేదు. సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్ల ఆ ప్రయోగం విజయవంతం కాలేకపోయింది. మన మార్క్3 రాకెట్ మరో సారి చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అనుకున్నమేర అంతరిక్షంలోకి తీసుకెళుతుందని శాస్త్రవేత్తలు నమ్మకంగా ఉన్నారు. ప్రస్తుతం శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్‌పై ఉపగ్రహంతో కూడిన ఈ రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉండగా, దీని నిర్మాణంలోని వివిధ దశల వివరాలను ఇస్రో ఇప్పటికే విడుదల చేసింది.

# నిరుపేదల డాక్టర్ వైఎస్సార్



వైయస్ఆర్ జయంతి సందర్భంగా అన్నదానం జరుపుతున్న అంజూరు శ్రీనివాసులు

## జయంతి సందర్భంగా ఘనంగా అన్నదానాలు

**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త:** దివంగత నేత పేదల గుండె చప్పుడు, రైతు బాంధవుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతోత్సవాలను శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ సర్కిల్ వద్ద వైయస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం జరిపారు. విశేష అలంకారాలు నిర్వహించారు. వేలాది మందికి అన్నదానం జరిపారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ నిజాయితీ, నిస్వార్థనికి నిలువెత్తు రూపం డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన పరిపాలన నిరుపేదలకు స్వర్ణయుగంగా అభివర్ణించారు. ముఖ్యంగా పేద ముస్లిం మైనారిటీలకు ఆయన కల్పించిన ప్రత్యేక రిజర్వేషన్ అవకాశంతో వారి పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారన్నారు. ఆయన పంచకట్టు మన సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం, ఆయన నడకలో రాజసం మన తెలుగువారి కీర్తికి చాటి చెబుతుంది ఢిల్లీ దర్బారుకే ఆంధ్ర ప్రదేశ్ తెలుగువాడి రాజసం చూపిన ఏకైక నాయకుడుడాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని వివరించారు. విద్య, వైద్య, వ్యవసాయ, పరిశ్రమల రంగంలో ఆయన సాధించిన ప్రగతి ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు మంజూరు అయినా ఒకే భారీపరిశ్రమ మన్నవరం ప్రాజెక్టును ఎక్కడైనాఏర్పాటుచేసి ఉండవచ్చు కానీ శ్రీకాళహస్తిలో ఏర్పాటుకు అనుమతించారంటే ఈ ప్రాంతంపై ఇక్కడి ప్రజలపై డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి గల గుర్తింపుకు నిదర్శనం అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డికి శ్రీకాళహస్తితో ఎనలేని అనుబంధం ఉందన్నారు. ముఖ్యమంత్రిగా శ్రీకాళహస్తిలోని నిరుపేదలు 7వేల మందికి గూడు సదుపాయం కోసం 300 ఎకరాల్లో రాజీవ్‌నగర్ నిర్మాణం ఆయన చలువే అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి 50వేల ఇళ్లు మంజూరు చేసిన ఘనత ఆయనదే అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఒరైతుల సంక్షేమానికి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్ఎస్ కాలువకు రూ.432కోట్లు బడ్జెట్ మంజూరు ఇచ్చిన రైతు బాంధవుడు అన్నారు. ఇలా ఒకటేమిటి శ్రీకాళహస్తికి విడదీయరాని అనుబంధం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి ఉండేదని అంజూరు శ్రీనివాసులు అన్నారు.

## శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో అగ్ని ప్రమాదం



**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో శనివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిమాపక దళ శాఖ సకాలంలో స్పందించడంతో భారీ ప్రమాదం తృటిలో తప్పింది. అగ్నిప్రమాదం జరిగిన చోటుకు సమీపంలోని గోదాములో శ్రీకాళహస్తి, తొట్టంబేడు రైతులు సుమారు 2వేల బస్తాల వరిధాన్యం నిల్వ చేసుకొని ఉన్నారు. రైతు బంధు పథకం ద్వారా ఇక్కడ రైతులు గిట్టుబాటు ధరలు లభించేవరకు దాచుకునే అవకాశం ఉంది. ఈ నేపధ్యంలో ఇక్కడ నిల్వచేసారు. ఈ వరిధాన్యానికి ఇన్సురెన్సు, మార్కెట్‌కమిటికి బాడుగ చెల్లించి నిల్వ ఉంచుకుంటున్నారు. ఇలా మూడు నెలల పాటు నిల్వ చేసుకునే అవకాశం ఉంది.

**ప్రమాదం ఎలా జరిగింది?**

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ఆవరణ సుమారు 11 ఎకరాల్లో ఉంది. ఇక్కడ నాలుగు గోదాములు ఉన్నాయి. ఇవి రైతు బంధు పథకం, సివిల్ సప్లైస్‌కు సంబంధించిన సరకులు నిల్వలు చేసుకునే అవకాశం ఉంది. అయితే గతంలో ఇక్కడ సంత నిర్వహించే వారు. సుమారు 3 సంవత్సరాలుగా ఇక్కడ సంతను రద్దు చేసారు. అయితే ఇటీవల నాయకులు రాజకీయ లబ్దికోసం మళ్లీ సంతను ప్రారంభించారు. సంత ఏర్పాటు చేయటంతో చెత్తాచెదారాలు ఇక్కడ పడేస్తున్నారు. వేస్ట్ అంతా మార్కెటింగ్ కమిటియార్డువెనుకనే వేసారు. రెండు వారాలుగా ఇక్కడ సంత నిర్వహించటంతో చెత్తా చెదారాలు కూడా ఇక్కడే పడేసినట్లు తెలుస్తుంది. శనివారం ఎవరో గుర్తుతెలియని ఆకతాయిలు పొగతాగి నిప్పును పడేసినట్లు దాంతో ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటికి జిల్లాలో మరే మార్కెట్ కమిటికి రానంత ఆదాయాలు సెస్సుల ద్వారా వస్తున్నాయి. అయితే ఇక్కడ ప్రభుత్వాలు నియమిస్తున్న కమిటిల్లోని పాలకులను గమనిస్తే కేవలం రాజకీయ పలుకుబడికి పదవుల అవకాశం కల్పిస్తున్నారు తప్ప రైతు సంక్షేమానికి పథకాలురచించే వారికి అవకాశంకల్పించటం లేదు. దాంతో ఇక్కడ నామినేట్‌చేసే నాయకులు 'పదవుల అలంకారానికి' పరిమితమౌతున్నారు. ఇక మార్కెట్ కమిటి ఆవరణలో 'సంత' నిర్వహణ అనాలోచితమైనదిగా పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సంత ఏర్పాటుతో మున్సిపల్ ఆదాయాలకు భారీగా గండిపడుతుంది.

**కార్యదర్శి వివరణ:**

శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటిలో శనివారం చోటు చేసుకున్న భారీ అగ్ని ప్రమాదానికి సంబంధించి మార్కెటింగ్ కార్యదర్శి సెల్వకుమారిని వివరణ కోరగా తాము ఇక్కడ పారిశుద్యానికి సంబంధించి మున్సిపల్‌శాఖతో సమన్వయం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నామని ఇంతలో ప్రమాదం .జరిగిందని వివరణ ఇచ్చారు.

# శనీశ్వరునికి విశేషాభిషేకాలు



## కన్నులు మిరుమిట్లుగొల్పే అలంకరణలు, శివనామస్మరణతో పునీతం

**శ్రీకాళహస్తి, జూలై 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 25వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:**

కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనే శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేద పండితులు, అర్చకులు స్వామిసన్నిధిలోవేద మంత్రాలనుపఠిస్తూ షోడషాభిషేకాలుజరిపారు. ఇక రాహు కేతుదోష నివారణ పూజలుకూడా రికార్డు స్థాయిలో జరిగాయి. శనివారం ఓవైపు సామాన్య భక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళకళ లాడింది.

**అనూహ్యంగా పెరిగిన రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి సెలవుల ప్రభావం కనబడుతుంది. శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు.

**శివానందైక నిలయం జనంతో కిట కిట:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు. మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యాలైన్లను పర్యవేక్షించారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.

ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు.



వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తున్న వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ, కుటుంబ సభ్యులు.

## పథకాలు అమలు చేయడం వైఎస్ఆర్‌కే సాధ్యం

## వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త :** పేద ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే సాధ్యమైందని తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్దకు ఉదయం 8.00గంటలకు వైఎస్ షర్మిల, తన తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజా రెడ్డితో కలిసివిచ్చేశారు. అనంతరం దాదాపు గంట పాటు వైఎస్ఆర్ ఘాట్‌వద్ద కూర్చుని చర్చి ఫాదర్లచే ప్రత్యేక ప్రార్థనలుచేశారు.

అనంతరం తల్లి విజయమ్మతో కలిసి తన తండ్రి వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేశారు. అక్కడికి వచ్చిన వైఎస్సార్సీ నాయకులతో ఆమె కాసేపు ముచ్చటించారు. అనంతరం వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ దివంగతనేత వైఎస్ఆర్ గొప్పనాయకుడు అన్నారు. వైఎస్ఆర్‌ను గుర్తుకు తెచ్చుకునే అవకాశం మరోసారి వచ్చిందన్నారు. ఆయన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, ఎందుకంటే రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో ఆయన శాశ్వ తంగా నిలిచిపోయారని షర్మిల అన్నారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో 46 లక్షల పేదలకు ఇళ్లు కట్టించి ఇచ్చిన ఘనత ఆయనకే సాధ్యం అయిందన్నారు. వైఎస్ఆర్‌ను అభిమానించే ప్రతి ఒక్కరికీ మన స్ఫూర్తిగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సిఎం వైఎస్ జగన్ బాబాయ్ వైఎస్ సుధీకర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసి డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, మాజీసర్పంచి ఆర్ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, అయ్యావారి పల్లె సర్పంచి రామగంగిరెడ్డి, ఎంపీటీసీలు భారతి, శ్రీనివాసులు, వైఎస్సార్సీ నేత కృష్ణయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన మీ అడుగు జాడల్లోనే నాన్న!

## తండ్రి జయంతి సందర్భంగా సిఎం జగన్ భావోద్వేగ ట్వీట్

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన కుమారుడు సిఎం జగన్మోహన రెడ్డి తన తండ్రే తనకు మార్గదర్శకుడని వ్యాఖ్యానించారు. నాన్న చూపిన బాటలోనే ప్రజల సంక్షేమం కోసం అంకితమై పని చేస్తానని స్పష్టం చేసారు. రాజశేఖరరెడ్డి 74వ జయంతిని సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భావోద్వేగ ట్వీట్ చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని, ప్రతి ఇంట్లో గొప్ప చదువులు చదవాలని, సుఖ సంతోషాలతో ప్రతి ఒక్కరూ ఉండాలని మీరు నిరంతరం తపించారునాన్న. అదే ప్రజలందరి హృదయాల్లో మీ స్థానాన్ని సుస్థిరం చేసింది. ఆ ఆశయాల సాధనల మీ స్ఫూర్తిని నన్ను ప్రతి క్షణం చేయిపట్టి నడిపిస్తోంది. మీ జయంతి మాకు పండుగ రోజని జగన్" వ్యాఖ్యానించారు. చెదరని చిరునవ్వే నువ్వు పంచిన ఆయుధం... పోరాడే గుణమే నువ్వు ఇచ్చిన బలం. మాట తప్పని నైజం నువ్వు నేర్పిన గుణం. నీ ఆశయాలే నాకు వారసత్వం. ప్రజల ముఖాల్లో విరిసే సంతోషంలో నిను చూస్తున్నా... పాలనలో ప్రతిక్షణం నీ అడుగుజాడను స్మరిస్తూనే ఉన్నా.. జన్మదిన శుభాకాంక్షలు నాన్నా" అంటూ సిఎం జగన్ తన తండ్రిని స్మరించుకున్నారు. సిఎంవో నుంచి విడుదలైన ప్రకటనలో పేద ప్రజలకు విద్యా, వైద్యం ఉపాధిని అందించేందుకు రాజశేఖరరెడ్డి అనితర సాధ్యంగా శ్రమించారన్నారు. ఆయన చూపిన మార్గంలో తమ ప్రభుత్వం పేదరిక నిర్మూలనలో ముందుకు సాగుతుందన్నారు. వైఎస్ జగన్ తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా రాష్ట్ర మంతటా జరుగుతున్న రైతు దినోత్సవం సందర్భంగాను ఆయన రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో తొలుత ఆయన రైతు దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఖరీఫ్-2022 రైతు బీమా మొత్తాలను విడుదల చేసారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డికి రాహుల్ గాంధీ నివాళి

**విజయవాడ,జూలై 8,ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ట్విటర్ వేదికగా ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నివాళిని అర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని శ్లాఘించారు. ఆయన చిరస్మరణీయ నేతని వ్యాఖ్యానించారు. ఆయన నాయకత్వ పటిమ మరువలేనిదన్నారు, రాహుల్ ట్వీట్‌కు వైఎస్సార్ తెలంగాణా పార్టీ అధినేత వైఎస్ షర్మిల రీట్విట్ చేసారు. ప్రజా సేవ కోసం నిబద్ధతతో పనిచేసిన కాంగ్రెస్ నేత వైఎస్సార్ చివరి క్షణం వరకు ఆయన ప్రజా సేవలోనే గడిపారు, రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైఎస్సార్ విశ్వసించారు. నాడు ఆయన అమలు చేసినయ పథకాలే ఈ రోజు దేశవ్యాప్తంగా సంక్షేమ పాలనకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నాని షర్మిల తన రీట్వీట్‌లో పేర్కొన్నారు, ఆయన పట్ల ఎంతో ప్రేమాభిమానాలతో స్పందించిన రాహుల్ గాంధీకి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా వైఎస్సార్‌ను స్మరించుకున్నందకు ధన్యవాదాలు తెలిపారు షర్మిల. ఆయన్ను ఇంకా మీ గుండెల్లో పెట్టుకున్నందుకు ధ్యాంక్యూ సార్ అని రాహుల్ గాంధీకి షర్మిల కృతజ్ఞతలు తెలిపారు.

## కిడ్నీమార్పిడి చికిత్స కోసం జనసేన రూ.10లక్షల సాయం

## కొడుక్కి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకొచ్చిన కన్నతల్లి



శనివారం గుంటూరులో మూత్రపిండాల మార్పిడి చికిత్స నిమిత్తం చందు సాయికుమార్‌కు 'జనసేన' తరపున రూ.10లక్షల ఆర్థిక సాయం అందిస్తున్న నాదెండ్ల మనోహర్

**అమరావతి, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అద్భుత పాలన అందిస్తున్నామని చెబుతున్న వైఎస్సార్సీ ప్రభుత్వం పేదలకు సమస్య వచ్చినా స్పందించే పరిస్థితులు లేవని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. పేదలకు ఆరోగ్యపరమైన ఆపద వచ్చిన వైఎస్సార్సీ పాలకులు పట్టించుకోవటం లేదన్నారు.. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునేందుకే ఎపుడూ ముందుండే పార్టీ జనసేన మాత్రమేనని మనోహర్ పునరుద్ఘాటించారు.. శనివారం ఉదయం గుంటూరులోని వేదాంత ఆసుపత్రిలో మూత్రపిండాల సమస్యతో చికిత్స పొందుతున్న తెనాలి నియోజకవర్గం చక్రాయపాలెంకు చెందిన చందు సాయికుమార్‌ను ఆయన పరామర్శించారు. వైద్యుడు డాక్టర్ చింతా రామకృష్ణతోమాట్లాడి సమస్య తీవ్రత, చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూత్రపిండాల మార్పిడి చికిత్స నిమిత్తం పార్టీ తరపున రూ.10లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు. సాయికుమార్ తల్లిదండ్రులు రామారావు, దుర్గ దంపతులకు ధైర్యం చెప్పారు.. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ, కోవిడ్ తదనంతర చికిత్స సందర్భంగా సాయికుమార్‌కు రెండు మూత్రపిండాలు దెబ్బతిన్నాయని గుర్తించారని, తెనాలి పర్యటన సందర్భంగా చక్రాయపాలెం వెళ్లనపుడు విషయం మా దృష్టికి వచ్చిందన్నారు. ఆ కుటుంబ దయనీయ స్థితి చూపి జనసేన తరపున అండగా నిలబడాలని నిర్ణయించామన్నారు. సమస్యను అధినేత పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా ఆదుకుందామని భరోసా ఇచ్చారని, సాయికుమార్ తల్లి కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. ఆసుపత్రి వైద్యులు సానుకూలంగా స్పందించారని, శనివారం మూత్రపిండాల మార్పిడినిమిత్తం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసినట్టు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణ శ్రీనివాస్, గుంటూరు నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు రవికాంత్, పార్టీ నేతలు ఆళ్లహరి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు. బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కొవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సిన పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కొవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపోవడంతోపాటుడిపా జిట్లు గల్లంతుఅయ్యే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపుకుపోవడంతో ప్రచారాలను ముమ్మకరంగా ఎదుర్కొవాల్సి ఉంటుంది. పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుంది.



కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవుతున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారిం చారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి.

# బిఆర్ఎస్‌తో పోటీలో కాంగ్రెస్, బిజెపి నువ్వానేనా!

**తిరుమలరావు**

రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికల వేడి మొదల వ్వడంతో కిందిస్థాయి కార్యకర్తల మొదలు పోటీ చేసే అభ్యర్థులు, పోటీచేసిన అభ్యర్థులు, గతంలో ఓడిపోయిన వారు పరిస్థితులను తమవైపుకు మార్చుకోవడానికి తమతమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అందులో భాగంగానే ఈ సారి పోటీ చేసేందుకు సై అంటున్నారు. కార్యకర్తలను తమవైపు తిప్పుకునేందుకు కసరత్తు మొదలు పెట్టారు. ఈక్రమంలో పార్టీలలో కదలికలు మొదలయ్యాయి. పలు పార్టీలలో ఇతర పార్టీ నుంచి వచ్చిన వారు చేరడంతో పాత వారికి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోనవ్రధాన పార్టీలలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఏనేత ఎప్పుడు పార్టీ మారుతాడో, ఎలాంటి వ్యాఖ్యలు చేస్తాడేమోనన్న టెన్షన్ మొదలైంది. అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలు ఎప్పుడు ఎక్కడ ఉంటారో, ఎక్కడికి పోతారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో పార్టీ బలంగా ఉందని భావించిన స్థానాల్లో బలహీనపడటం, దీంతో అక్కడ గెలుస్తామని అనుకునే క్రమంలో ఓడిపోయే పరిస్థితులు కనిపిస్తున్నారు. అధికార పార్టీని మినహాయిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలలో పోటాపోటీగా చేరికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పార్టీలో కీలక పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో కాంగ్రెస్‌లో, బిజెపిలో నేతలు చేరుతున్నారు. అధికార పార్టీ నుంచి బయటకు వచ్చిన వారితో పాటు గతంలో వివిధ పార్టీలు మారినవారు చేరుతున్నారు. పార్టీలలో కొత్తగా చేరుతున్న నేతల కారణంగా ఇప్పటికే పార్టీలో ఉన్నవారికి తలనొప్పిగా మారుతున్నాయి. కానీ పార్టీల అధిష్టానాలు మాత్రం ఇవేది పట్టించుకోకుండా కొత్త చేరికలను ప్రోత్సహిస్తున్నారన్న వాదన వినిపిస్తున్నాయి. అంతేకాకుండా స్థానిక పరిస్థితుల నేపథ్యంలో చేరికలను ప్రోత్సాహిస్తున్నామని అంటున్నారు. తాజాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో పొంగులేటి చేరడం స్థానికంగా ఉండే నేతలకు ఏ మాత్రం ఇష్టం లేదు. కానీ ఏమి అనలేకపోయారు. ఖమ్మం ఇప్పటికే పార్టీ పటిష్టంగా ఉందని, కొత్తగా వచ్చినంత మాత్రాన ఏ మాత్రం ప్రభావం ఉంటుందన్నదానిపై పలు సార్లు రహస్య సమావేశాలు నిర్వహించుకుని చర్చించినా, చివరకు పొంగులేటి చేరడం అయిష్టంగానే ఒప్పుకున్నారు. స్థానిక జిల్లాకు సంబంధించి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి రేణుకా చౌదరితో పాటుచాలా మంది నేతలు కొత్తవారి కంటే ఇప్పటికే ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పార్టీ మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అంటున్నారు. పార్టీ జెండాలు



మోసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు సైతం పలు రకాల వ్యాఖ్యలు చేశారు. కొత్తగా వచ్చిన వారికి తక్షణమే ప్రాధాన్యత ఇవ్వోద్దని కనీసం ఐదు సంవత్సరాల తరువాత పదవులు ఇస్తే బాగుంటుందన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వండి, తమకు న్యాయం చేయాలన్న డిమాండ్ రోజురోజుకు పెరుగుతుంది. గత కొంత కాలంగా కాంగ్రెస్‌ను వీడిని వారే ఎక్కువ మంది ఉన్నారు. ఎమ్మెలతో పాటు మంత్రులుగా చేసిన వారు కూడాపార్టీని వీడారు. వీరందరు అధికార పార్టీలో ఉన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందని చెప్పినప్పటికీ పార్టీని ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు. పార్టీని వీడే వారు ఎక్కువయ్యారు. తాజాగా ఎన్నికల నామసంవత్సరం కావడంతో పార్టీలోకి టికెట్‌లు ఆశించిచేరే వారి సంఖ్యపెరుగుతుంది. ఇప్పుడిప్పుడే చేరికలు మొదలవుతుండడంతో నేతల మధ్య విభేదాలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో సయోధ్య లేకపోతే ఎన్నికల సమయంలో బోల్తా పడటం ఖాయం అన్న వాదన వినిపిస్తుంది. అంతేకాకుండా పార్టీలో ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేతల మధ్య విభేదాలు వస్తే పార్టీ పరిస్థితి మొదటికొచ్చే పరిస్థి తులు నెలకొన్నాయి. అంతేకాకుండా పార్టీకి సంబంధించి మేనిఫెస్టోలను ఒక్కోక్కటికి ప్రకటిస్తున్నారు. పార్టీ అధికారంలో వస్తే ఎలాంటి తాము ఏం చేస్తామో పేర్కొంటున్నారు. రైతు డిక్లరే షన్, యూత్ డిక్లరేష న్ ఇలా డిక్లరేషన్‌ను ప్రకటిస్తూ ముందుకు వెళ్తున్నారు. అంతేకాకుండా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల పర్యటనలు, నేతలు యాత్రలు చేస్తూ ముందుకు పోతున్నారు. మరోవైపు రాష్ట్రంలో బిజెపిసైతం తన స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో జిహెచ్ఎంసి ఎన్నికల తరువాత బిజెపి ఓటు బ్యాంకు పెరిగింది. ఒకటి, రెండు స్థానాలకు పరిమితమైన స్థానాలు రెండు అంకెలకు చేరుకున్నారు. అధికార పార్టీతో నువ్వంటే, నువ్వు అన్న రీతిలో గతంలో ఉన్న అధ్యక్షులు బండి సంజయ్ పార్టీని తీసుకుని రావడంలో విజయవంతం సాధించారని చెప్పొచ్చు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలు పార్టీ ఒక స్థాయికి తీసుకుని వెళ్లాయన్నారు. జిహెచ్ఎంసి, ప్రజసంగ్రామ యాత్ర కీలకంగా మారాయి. దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికలతో పార్టీ విజయం సాధించడంతో బిజెపి నువ్వానేనా అంటూ పోటీ జరిగింది. అంతేకాకుండా పార్టీలోకి ఈటల రాజేందర్, కొమటిరెడ్డి రాజగోపాల్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు సైతం చేరడంతో పార్టీకి కొత్తనీరు చేరింది. అంతేకాకుండా కాంగ్రెస్ అగ్రనేతలు సైతం తరుచుగా పర్యటనలు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులు తరుచుగా పర్యటనలు చేస్తూ కార్యకర్తలల్లో ఉత్సాహం నింపుతున్నారు. గత రెండు రోజులక్రితం అనుకోని పరిణామం ఒక్కసారి షాక్‌నిచ్చింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా విధులు నిర్వహించిన బండి సంజయ్‌స్థానంలో కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత ముందుకు తీసుకుని వెళ్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చేది బిజెపి ప్రభుత్వం అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్‌ను దించి బిజెపి అధికారంలోకి తీసుకుని వస్తామన్నారు. మరోసారి మోడి, తెలంగాణలో బిజెపి అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నామని అంటున్నారు. బిజెపి అధికారంలోకి మాటలు కాదు, పోటీ చేసేందుకు అభ్యర్థుల లేరంటూ ఇతర పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలోఉంచుందుకు కమలనేతలుముందుకు వెళ్తున్నారు. బిజెపి అధికారంలోకి రావాలంటే అధికార పార్టీతో పాటు, ఇతర పార్టీలను సైతం ధీటుగా ఎదుర్కొవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు అధికారంలోకి రావాలంటేచాలా శ్రమించాల్సిన పరిస్థితులు. అధికారపార్టీ బిఆర్ఎస్‌తో నువ్వానేనా అన్న రీతిలో ఎదుర్కొవాల్సి ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చిన వచ్చే ఎన్నికలలో నేతలు ఓడిపోవడంతోపాటుడిపా జిట్లు గల్లంతు అయ్యే అవకాశాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో నేతలను కలుపుకుపోవడంతో ప్రచారాలను ముమ్మకరంగా ఎదుర్కొవాల్సి ఉంటుంది. పార్టీలో కొత్తవారిని చేర్చుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో అతిగా విశ్వసిస్తే, పార్టీని నమ్ముకున్న వారి నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుంది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు కదనానికి కాలుదూవుతున్నాయి, ఈక్రమంలో పార్టీ గెలిపించేందుకు కింది స్థాయి కార్యకర్తకు సైతం ప్రాధాన్యత ఇస్తే తప్ప మనుగడ సాధించే పరిస్థితి లేదు. ఎన్నికలు సమయం సమీపిస్తుండడంతో కాంగ్రెస్, బిజెపి పార్టీలో నేతలు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయగా, అధిష్టానాలసై తమ వంతు రాష్ట్రాలపై దృష్టిసారిం చారు. ఇలాంటి పరిస్థితులలో బిజెపి, కాంగ్రెస్‌లలో వచ్చిన మార్పులను ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అధికార బిఆర్ఎస్‌పై నువ్వు ఒక్కటి వేస్తే, నేను పదివేస్తా అన్న రీతిలో బిజెపి, కాంగ్రెస్‌లు పోటాపోటీ పడుతున్నాయి. ●

# ఎత్తులు..పైఎత్తులు

**మహారాష్ట్ర**

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయాలలో అంతా ప్రశాంతంగానే ఉందని ఎవరైనా అంటే, కాదు ఏదో జరుగుతోందనే అంతరార్థం. మహారాష్ట్రలో సంభవిస్తున్న పరిణామాలను గమనిస్తే అదే అనిపిస్తుంది. కొద్ది నెలల క్రితం ఎన్సీపి అధినేత శరద్‌పవార్ తాను పదవికిరాజీనామా చేస్తానన్నప్పుడు అదో పెద్ద సంచలన వార్త అయింది. ఆ నిర్ణయానికి పార్టీ కార్యకర్తల నుండి భారీగానే వ్యతిరేకత రావడంతో దానికి ఆయన కట్టుబడి ఆలోచన నుండి తప్పుకున్నారు. అప్పట్లో అజిత్‌పవార్ కూడా 'మీరే మా దేవుడు, మీరు కొనసాగాలి' అంటే శరద్ కూడా సరేనన్నారు. అంతటితో అది సర్దుమణిగింది. కానీ చాపకింద నీరులా కథ అజిత్ చుట్టూ తిరుగుతూనే ఉంది. అజిత్ వల్లే శరద్ ఆ నిర్ణయం తీసుకున్నారని కూడా అంతా అనుకున్నారు. 'మేం ఎప్పటికి మీ విధేయులమే. మీ వెంటే ఉంటాం' అన్న అజిత్ ఆ తర్వాత సందర్భం వచ్చినప్పుడల్లా కథను మలుపు తిప్పుదామనే అనుకొన్నారు కానీ పండు పక్వానికి రాలేదనుకున్నారోఏమో! కాలయాపన చేశారు. అంతలో ఎన్సీపీలోనే మరో పరిణామం సంభవించింది. పవార్ కుమార్తె ఎంపీ అయిన సుప్రియాసూలెను పార్టీలో 'నంబర్-2' చేస్తూ, కార్యనిర్వాహక అధ్యక్ష పదవి అప్పగించిన పరిణామం కూడా సంచలనమే సృష్టించింది. ఆ పదవి అజిత్‌కు లభించవచ్చనే ప్రచారం జరగడంతో అది హఠాత్పరిణామమే అయింది. అప్పుడు కూడా అజిత్ తన ఇష్టంతోనే పవార్ ఆ నియామకం జరిపారనీ, పవార్ ఏ నిర్ణయం తీసుకొన్నా దానికి తానుకట్టుబడి ఉంటాననీ అన్నారు. కానీ అంతర్లీనంగా చాపకింద నీరుచాలావేగంగా కదులుతున్నదని ఎవరూ ఊహించ లేకపోయారు. కొందరికి తెలిసిఉండవచ్చు. కాదనలేం. ప్రఫుల్‌పటేల్, దిలీప్‌వాల్సే-పాటిల్, ఛగన్ భుజబల్ వంటి సీనియర్ నేతలు, పవార్ అనుయాయులు అజిత్‌కు మద్దతు పలికారంటే అదిఏదో ఒక నిముషంలో జరిగిందికాదనే అనిపిస్తుంది. చాలా రోజులుగా లేదా నెలలుగా ఏదో జరుగుతోంది కానీ ఏమీఎరుగనట్లే అంతా కనిపించారు. కానీ మూడు నెలల క్రితంసుప్రియ ఓ మాట అన్నారు. అతిత్వరలో మూడు షాకింగ్ విషయాలు అంతా వినబోతున్నారని, అది ఇప్పుడు మరోసారి గుర్తుచేసుకోవాలి. మొదటిది పవార్ రాజీనామా నిర్ణయం అనుకుంటే, రెండోది ఆమెకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తూ పవార్ తీసుకున్న మరోనిర్ణయం. అక్కడితో రెండు అయిపోయాయి. మూడోది ఏంకావచ్చని అంతా ఆలోచిస్తుండ గానే అజిత్ తన తిరుగుబాటు ప్రకటించారు. ఒట్టి ప్రకటనకాదు. అదేరోజుఅంటే గత ఆదివారం(2, జులై) ప్రభుత్వంలోకి ప్రవే శించి డిప్యూటీసి ఎంగా ప్రమాణం చేసేశారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మందిఎమ్మెల్యేలుమంత్రులుగా ప్రమాణం చేయడం కూడా జరిగిపోయింది. 'అంతా ప్రశాంతంగానే ఉంది' అంటూనే వారంతా ఇంత వ్యవహారం నడిపారు. అజిత్‌పవార్



అజిత్‌కుమార్

జితుడుకాదు, అజితుడే అనిపించుకొన్నా రు. ఆయన శరద్‌పవార్‌కుఅన్నకొడుకు. అజిత్‌కు కూడా బాబాయే అంటే చాలా అభిమానమే. పవార్ అడుగుజాడల్లో నడిచి అంతవాడు కావాలనుకొన్నారు. పవార్ కుమార్తె చాలాకాలం సింగపూర్‌లోనే ఉండడంతో ఆమె భారత్ రాజకీయాల్లోకి రాకపోవచ్చనీ, ఎన్సీపిలోశరద్‌తర్వాత తానేకింగ్ అనీ అజిత్ భావించారు. అది సహజమే కూడా. కానీ ఆమె దేశంలోకివచ్చి, రాజకీయ ప్రవేశం కూడా చేసినతర్వాత 'సుప్రియ రాష్ట్ర రాజకీయాల్లోకి రాదు, ఎంపిగానే ఉంటుం'దని పవార్ చెప్పడంతో తనకుదక్కగల రాజ మకుటానికి ఇబ్బంది ఏమీ ఉండదని అజిత్ భావిం చారు. కానీ దాదాపు రెండేళ్ల నుంచి సుప్రియ శరద్ పవార్ కుమార్తె హోదాలో, ఎంపిహోదాలో రాష్ట్రంలో కూడా నెమ్మదిగా కీలక పాత్ర పోషిస్తుండడంతో తన భవిష్యత్తు గురించి అజిత్ ఆలోచించడం ప్రారంభించారు. పవార్ ఎప్పటికప్పుడు భరోసా ఇస్తున్నా అజిత్‌కు అనుమానంగానే ఉంది. తాను పార్టీ అధ్యక్షు డైతే కుమారుడు పార్థుకు కూడా పార్టీలో సముచిత స్థానం ఇచ్చి తనస్థానం పదిలం చేసుకోవాలని అజిత్ భావించారుగానీ, కిందటి నెల సుప్రియకు వర్కింగ్‌ప్రెసిడెంట్ పదవి ఇచ్చేయడంతో అజిత్ నీరుగారిపోయారు. పైకి గంభీరంగా మాట్లాడుతున్నా, ఇక తిరుగుబాటు చేయకతప్పదనేనిర్ణయానికి వచ్చేశారు. సరిగ్గా ఆ సమయానికి ప్రభుత్వంలో కూడా 'అవసరం' కనిపించింది. అజిత్ గ్రూపుపై వలవిసిరిన బిజెపికి తేలిక గానే ఫలితం లభించింది. అజిత్‌కుకూడా గట్టిఆసరా దొరికినట్లయింది. అందుకే హఠాత్తుగా తన వర్గం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను వెంటబెట్టుకొని ఆలస్యం చేయకుండా శివసేన-షిండే, బిజెపి కూటమిలోకి దూకేశారు. అక్కడ షిండే గ్రూపు ప్రస్తుతంప్రమాదానికి దగ్గరలోఉంది. ఆ గ్రూపు ఎమ్మెల్యేలపై ఏక్షణంలోనైనా అనర్హత వేటుపడవచ్చు. అది జరిగితే ప్రభుత్వం పడిపోకుండా కాపుకాయడానికి వారికి అజిత్ గ్రూపు అవసరం ఏర్పడింది. ఆ గ్రూపు గాలానికి చిక్కగానే మంత్రి పదవులిచ్చేసి రాచమర్యాదలు చేశారు. ఇక శరద్‌పవార్ వైపు ఉన్నది ఓ డజనుమంది ఎమ్మెల్యేలే అని వినిపి స్తోంది. అయినా తన గాంభీర్యంతగ్గకుండా 'నేనేఎన్సీపి అధ్యక్షుడిని. అజిత్ గ్రూపు బహిష్కరిస్తా' అంటున్నారు. అసలు శరద్‌కు ఇదంతా తెలియకుండానే జరుగుతున్నదా? అని ప్రశ్నిస్తున్నవారు కూడాఉన్నారు. ఇడి వలలో చిక్కకుండా ఉండేందుకు ఆయన రెండేళ్లుగా బిజెపివైపు మొగ్గుచూపుతున్నారనీ, అంతటి 'పెద్ద మనిషి' బిజెపిలో చేరడంభావ్యం కాదుగనుక, అజిత్‌కు ఓ మూడు డజన్ల మంది ఎమ్మెల్యేలను కూడా ఇచ్చి ఎన్డీయెలోకి పంపారనిభావిస్తున్నవారు కూడాఉన్నారు. నిజం ఏమిటో మరికొద్దిరోజులలోతెలుస్తుంది. అజిత్ సిఎం కూడా అవుతారనీ, ఆయన కల కూడా అదే గనుక కొద్దిరోజులలోనే ఆ ముచ్చటా తీరుతుం దనీ అంటున్నారు. అదికూడా జరిగితే ఈ మొత్తం వ్యూహంలో పవార్‌పాత్రలేదని కూడా చెప్పలేం. చూడాలి. ●

# ఎన్నికల బరిలోకి కంప్యూటర్ ఇంజినీర్

**మెక్సికో**

**గన్ని మోహన్**

లాటిన్ అమెరికా దేశం, ఉత్తరఅమెరికా దేశాల్లో భాగంగా ఉన్న మెక్సికో ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు సమాయత్తం అవుతోంది. ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెజ్ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రెడార్ పదవీ కాలం పూర్తి కావస్తుండటంతో ఇపుడు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఒక పారిశ్రామిక వేత్త, కంప్యూటర్ ఇంజనీర్ అధ్యక్షపదవి రేసులోకి వచ్చింది. మెక్సికో చరిత్రలోనే మొదటిసారిగా ఇపుడు దేశ ప్రథమ మహిళగా ఎన్నికయ్యేందుకు తానుసైతం పోటీలో ఉన్నట్లు గ్జోచిట్లె గాల్వెజ్ ప్రకటించింది. ప్రస్తుతం ప్రతిపక్ష సెనేటర్‌గా ఉన్న గాల్వెజ్ మెక్సికో మూలాలున్న మహిళగా వివిధ కార్యక్రమాల్లో పేరు గాంచింది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికలకుగాను ఈ 60యేళ్ల కంప్యూటర్ ఇంజినీర్, టెక్నాలజీ కంపెనీ యజమాని ఇపుడు వార్తల్లోకి వచ్చింది. మెక్సికో మొత్తంగా ఇపుడు ఈమె పేరు మారుమోగుతోంది. అధికారపార్టీని ఓడించేందుకు ఆమెకు అన్ని అర్హతలు సామర్థ్యం ఉందని ప్రతిపక్షం భావిస్తోంది. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల్లో గాల్వెజ్‌కనుక గెలిస్తే లాటిన్ అమెరికా దేశంలో మొదటిసారి మహిళ దేశ అధ్యక్షపదవిని చేపట్టిన రికార్డును గాల్వెజ్ సాధిస్తుంది. ఆమెకున్న తెరవెనుక నేపథ్యమే ఆమెపేరును ప్రతిపక్షం వెలుగులోకి తెచ్చిందని మెక్సికో అధికారపక్ష నేతలు పేర్కొంటున్నారు. సాధారణ మెక్సికన్లపై సామాన్య, మధ్యతరగతిపై ప్రస్తుత అధ్యక్షుడు ఎంత మాత్రం ఫోకస్ పెట్టలేదన్నది ప్రతిపక్ష సభ్యులవాదన. సంపన్నులు, వర్ణవివక్ష, శ్వేతజాతి టైకూన్లు వంటి వారికి మాత్రమే ఎక్కువప్రాధాన్యత లభించిందని అందువల్లనే ఈసారి లోపెజ్ ఒబ్రెడార్‌కు ఎన్నికల్లో వ్యతిరేకత పెరుగుతుందన్న అంచనాలు కూడా లేకపోలేదు. ప్రస్తుతం ఆమె కన్సర్వేటివ్ ప్రతిపక్షం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఆమె అబార్షన్ హక్కులకు మద్దతిచ్చారు. ఎల్జీబిటిక్యూ హక్కులు, అధ్యక్షుడి సాంఘిక సంక్షేమ పథకాలు సైతం అమలు చేయాల్సిన అవసరం ఉందంటూ ఆమె గళమెత్తి పార్లమెంటులో తన వాణిని సమర్థవంతంగా వినిపించారు. ప్రస్తుతం ప్రజల్లో ఉన్న ఆదరణను చూస్తే అధ్యక్షుడు లోపెజ్ఒబ్రెడార్‌కు 68శాతంరేటింగ్ లభిస్తోంది. ఎలాంటి ప్రయోజనాలు పొందలేని మెక్సికన్లను దగ్గరుకు తీసుకునేందుకు ఇపుడు లోపెజ్ చేస్తున్న ప్రణాళికలే రేటింగ్‌పెరగడానికి దోహదంచేసాయి. ఆరేళ్ల కాలపరిమితి తర్వాత వామపక్ష కూటమి ఏకస్వామ్య విధానాలున్న అధ్యక్షుడి స్థానంలో మరొకరికి ప్రాధాన్యతనిస్తేనే మెక్సికో అన్నిరంగాల అభివృద్ధికి దోహదంచేసినట్లవుతుందని అక్కడిప్రజలు కూడా భావిస్తున్నారు. అందువల్లనే కంప్యూటర్ ఇంజనీర్ మహిళ గాల్వెజ్ ఈ అధ్యక్షపదవికి రేసులోకి వచ్చారు. అంతేకాకుండా ఎన్నికలకుముందు తన అభ్యర్థిత్వం రిజిస్ట్రేషన్‌కు ఆమె ఎంతోనిరాడంబరంగా ఒక సైకిల్‌పై వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటే ప్రజల్లోకి వెళ్లేందుకు అవసరమైన ఆకర్షణీయ మార్గాలన్నింటిపైనా ఆమెకు అవగాహన ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ప్రస్తుత మూడుపార్టీల సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో ఆమెప్రధాన ప్రత్యర్థి వృద్ధ చట్టసభ ప్రతినిధి శాంటియాగో క్రీల్. ఇపుడున్న మెక్సికో రాజకీయ వాతావరణంలో ప్రస్తుత అధ్యక్షుడు ఇప్పటికే ప్రత్యర్థులపై విమర్శల బాణాలు సంధించడం ప్రారంభించారు. గాల్వెజ్‌ను ఒక మాఫియాగా అభివర్ణించడం ప్రారంభించి ఆదిలోనే విమర్శల పాలయ్యారు. ఒక మహిళ, వాణిజ్యవేత్తపై ఇలాంటి విమర్శలు చేయడం చూస్తుంటే లోపెజ్ఒబ్రెడార్‌కు ఓటమి భయం మొదలయిందని తెలుస్తోందని విపక్షాలు ధనుమాడుతున్నాయి. లాటిన్ అమెరికా దేశాల్లోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా ఉన్న మెక్సికో అమెరికాతో సరిహద్దులు పంచుకుంటున్నది. డ్రగ్స్ మాఫియా మూలాలు కూడా ఇక్కడే ఎక్కువ. తరచూ తుపాకుల



గ్జోచిట్లె గాల్వెజ్

మోతలతో దద్దరిల్లే సరిహద్దుప్రాంతంలో అమెరికా నిత్యం మెక్సికోనుంచి వస్తున్న అక్రమ వలసలపై పటిష్టమైన నిఘా వ్యవస్థను అమలు చేస్తోంది. మెక్సికోకు చుట్టూ కూడా అమెరికాలోని కాలిఫోర్నియా, ఆరిజోనా, న్యూమెక్సికో, టెక్సాస్‌లు సరిహద్దును కలిగి ఉన్నాయి. మొత్తం మూడుదేశాలతో సరిహద్దు ఉన్నప్పటికీ అత్యధికంగా అమెరికాతోనే 3141 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉండటంతో మెక్సికో ఎన్నికల్లో అమెరికా ప్రభావం కూడా భారీగా ఉంటుందనడంలో సందేహంలేదు. ప్రపంచ ఆర్థిక వేదిక అధ్యయనంలోనే గాల్వెజ్‌ను భవిష్యత్తు వంద మంది వాణిజ్య, పారిశ్రామిక వేత్తల్లో ఒకరిగా గుర్తించింది. ఎలాంటి సమస్యపైన అయినా సరే నిష్కర్షగా మాట్లాడే గాల్వెజ్‌కు ప్రజల్లో కూడా ఇప్పటినుంచే ఆదరణ పెరుగుతోందని అక్కడ పత్రికలే ఘోషిస్తున్నాయి. 2000 సంవత్సరం నుంచి రాజకీయంగా కెరీర్‌ప్రారంభించిన గాల్వెజ్ వెనుదిరిగి చూడలేదు. మెక్సికో సిటీకి మూడేళ్లపాటు మేయర్‌గా పనిచేసిన ఆమెకు క్రియాశీల రాజకీయాల్లో ఆరితేరిన అనుభవం ఉన్నదృష్ట్యా ఇపుడు మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునేందుకు మెక్సికోప్రజలు ఆసక్తి చూపిస్తున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రెడార్‌పై ఇప్పటికే విమర్శలు సంధించారు. తనపై అనుకోని విధంగా అప్రజాస్వామిక విమర్శలు సంధిస్తున్నాడని అయినా తనను గౌరవిస్తే చాలని, ముందు మహిళలను గౌరవించడం నేర్చుకోవాలంటూ గాల్వెజ్ తన రాజకీయ ప్రచారం షురూ చేసింది. ఇపుడు అధ్యక్ష ఎన్నికలకు రిజిస్ట్రేషన్‌ప్రక్రియ మాత్రమే ముగిసింది. తదనంతరం ఇక ప్రచారంలో ఇరువురునేతలు పోటాపోటీగా కత్తులు దూసేందుకు తమతమ అస్త్రశస్త్రాలను సిద్ధంచేసుకుంటున్నారు. ఎన్నికల్లో కనుక గాల్వెజ్ గెలుపు ఖాయం అయితే మెక్సికో చరిత్రలోనే మొదటిసారి ఒక మహిళ లాటిన్ అమెరికా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టినట్లవుతుంది. ●

# ఆధునిక నాగరికత నేర్పిన అవలక్షణమే మద్యపానం!



సుంకవల్లి సత్తిరాజు

మంచి కంటే చెడుకు ఆకర్షణ ఎక్కువ. వ్యసనాలకు దూరంగా ఉంటూ సక్రమమైన పద్ధతిలో జీవించమని ఉద్బోధిస్తే అది ఎవరికీ నచ్చదు. చెడును ఆస్వాదిస్తూ, జీవితాలను ఆర్థికంగానూ, ఆరోగ్య పరంగానూ నాశనం చేసుకుంటూ రేపటి సంగతి మనకెందుకులే ఈ రోజు ఆనందంగా బతికేద్దాం అనే తాత్కాలిక మానసికానందం కోసం వ్యసనాల్లో మునిగి తేలుతూ ఆ వ్యసనాలలోనే సుఖాలను అన్వేషించే నూతన తరం రూపొందింది. వ్యసనాలతో యువత నాశనమైపోతున్నది. జూద క్రీడతోపాటు మద్యం కూడా అతిపెద్ద వ్యసనంగా జనబాహుళ్యంలోకి చొచ్చుకువచ్చింది. మాదకద్రవ్యాలు కూడా అందుబాటులోకి రావడం అత్యంత ఆందోళనకరం. తాగుడు అనే ఒక అలవాటు పలురకాలుగా రూపాంతరం చెంది, పాశ్చాత్య నాగరిక భాషలో 'ఆల్కహాలిజం'గా స్థిరపడింది. దీనినే స్థూలంగా మద్యంపానం అంటారు. మన ప్రాచీన గ్రంథాల్లోను, చరిత్రలోను మద్యం గురించిన ప్రస్తావన గమనించవచ్చు. ప్రాచీన సంస్కృతికి, సమాజానికి మద్యానికి మధ్య అవినాభావ సంబంధమున్న మాట వాస్తవం. సురాపానం దానవ సంస్కృతిలో ఒక భాగంగా మారి, అదొక వ్యసనంలా తయారై, దేవదానవ సంగ్రామంలో అసురుల పతనానికి దారితీసింది. మద్యంమత్తులో పడి, పరాక్రమవంతులైన దానవులు పరాజితులుగా మారిన సంఘటనలు మత్తుకు దూరంగా ఉండవలసిన బాధ్యతను, నీతిని మనకు చాటిచెబుతున్నాయి. మానవ మస్తిష్కాన్ని చల్లబరిచి, శారీరక అలసటనుదూరం చేసి, మరుసటి రోజు పనులకు బలాన్ని చేకూర్చే సహజ సిద్ధమైన ప్రక్రియ నిద్ర. శారీరక శ్రమ చేసిన వారికి ఎలాంటి ఔషధాల సహాయం లేకుండా హాయిగా నిద్రపడుతుంది. మానసికంగా నలిగిపోయి, జీవితంలో అలసిపోయి, ప్రశాంతత కోల్పోయి, నిద్ర కూడా కరవైన వారు గతంలో అరుదుగా మద్యాన్ని ఆశ్రయించే వారు. 'కల్లు' మత్తును కలిగించే సహజసిద్ధమైన హానిరహిత పానీయంగా మన పూర్వీకుల కాలం నుండి ప్రతీతి. కల్లుగీత ఒక వృత్తిగా ఈనాటికీ కొనసాగుతున్నది. సారా కూడా ఒకప్పుడు హానిరహితంగా ఉండేది. దురదృష్టవశాత్తూ 'సారా' కూడా నేడొక పెద్ద వ్యాపార సామ్రాజ్యంగా మారింది. విపరీతమైన కల్తీ కారకాలతో నింపబడి, ప్రాణాలకు ప్రమాదంగా తయారైనది. నీరు, యూరియా, అమ్మోనియా, బ్యాటరీపొడి, కుళ్లిన పళ్లు, నల్లబెల్లం, ఇతర పదార్థాలతో సారా తయారు చేసి, చౌక ధరతో ప్రజలకు అందుబాటులో ఉంచడంవలన ఎక్కువమంది ప్రజలు సారా లేదా గుడుంబాకు అలవాటుపడుతున్నారు. హానికారకమైన రసాయనాలు సారాలో చేరడంవలన అనేక మంది మృత్యువాతపడుతున్నారు. ఆల్కహాల్ మత్తును కలిగించే ఒక గమ్మత్తయిన పానీయం. ఆల్కహాలిజం ఒక అనారోగ్యకరమైన వ్యసనం. ప్రపంచంలో కొన్ని దేశాల ప్రజలకు అక్కడి వాతావరణ పరిస్థితులను బట్టి మద్యాన్ని సేవించడం అలవాటుగా మారింది. అలాంటి దేశాలను చూసి మనం కూడా మద్యపానాన్ని ఒక ట్రెండ్‌గా మార్చుకోవడం దురదృష్టకరం. కాలప్రవాహంలో ఎన్నెన్నో కొత్త మార్పులు వచ్చాయి. మున్ముందు మరిన్ని మార్పులతో కొత్తప్రపంచం మన ముంగిటకు రానున్నమాట వాస్తవం. కాలానికి అనుగుణంగా మనం కూడా మారడం సహజం. అయితే ఈ మార్పు సక్రమంగా సజావుగా ఉండాలి. కాలప్రవహంలో ఎన్నో సంస్కృతులు, అలవాట్లు, వ్యసనాలు కొట్టుకువస్తుంటాయి. చెడును వదిలేసి మంచిని స్వీకరించి, విజ్ఞతతో ప్రవర్తించి, దేశ భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని, నిర్మాణాత్మక ఆలోచనలతో సహేతుకమైన మార్పును స్వీకరించి ముందుకు సాగడం మనకర్తవ్యం. భారతీయ సంస్కృతిలో పాశ్చాత్యనాగరికత విస్తృతంగా పెనవేసుకుపోయింది. ఇదే సందర్భంలో పాశ్చాత్య నాగరికతా ప్రవాహంలో భారతీయ విలువలు కూడా కొట్టుకుపోతున్నాయి. మంచి జీవన శైలిని, ఆహారపుఅలవాట్లను మనం కూడా వదిలేసాం. ఆధునికత్వం పెరుగుతున్నది. ఇదే సందర్భంలో విదేశీవ్యసనాలు కూడా స్వదేశంలో ఒక నాగరికతలా, ఆధునికతలా వచ్చి చేరాయి. ఈ నేపథ్యంలో మనదేశంలో మద్యం సేవించడం ఒక ఫ్యాషన్‌గా మారి, చివరికి మానుకోలేని వ్యసనంగా రూపాంతరం చెందింది. మద్యం వలన దేశ నిర్మాణంలో కీలకభూమిక పోషించవలసిన యువతరం శక్తి సన్నగిల్లుతున్నది. మద్యాన్ని ఏరూపంలో సేవించినా అది వ్యక్తిగత నష్టంతో



పాటు, కుటుంబాలకు, సమాజానికి ప్రమాదకరంగా మారుతున్నది. సరదాకోసమో, స్నేహితుల బలవంతం వల్లనో చిన్న మోతాదులో చిన్నఅలవాటుగా మొదలై అదొక పెద్ద వ్యసనమై మానసిక, బలహీనతగా మారి, మెదడును విధ్వంసం చేసి, శరీరాన్ని ఛిద్రం చేసి, చావును తుది బహుమతిగా అందిస్తున్నది. 'ఆల్కహాల్ సేవించడం సమాజాన్నితిరోగామి పథంలో నడిపించడమే. ఎన్నో కుటుంబాలు మద్యం మహమ్మారికి సర్వనాశనమైపోతున్నాయి. పగలంతా కాయకష్టం చేసి చిందించిన చెమట చుక్కల ప్రతిఫలమంతా పొద్దుపోయే సరికి మద్యం దుకాణాల్లో నోట్ల కట్టల రూపంలో నింపబడుతున్నది. తాగిన మత్తులో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. తప్పతాగి మద్యంమత్తులో అసభ్యంగా ప్రవర్తిస్తూ, రోడ్లపైపడి దొర్లడం, తోటివారికి ఇబ్బంది కలిగించడం వంటి ఒక మానసిక రుగ్మతలకు మద్యం ఒక కారణంగా మారింది. మద్యం తాగి కుటుంబంలోని భార్యాబిడ్డలను శారీరకంగా, మానసికంగా వేధించి చిత్రహింసలు పెట్టడం, నరకాన్ని చవిచూపించడం మద్యపాన ప్రియుల దానవత్వ లక్షణాలకు నిదర్శనం. స్త్రీలను హింసించి కుటుంబాల ఆర్థిక స్థితిని చిన్నాభిన్నం చేయడం తాచెడిన కోతి వనమంతా చెరిపిన చందంగా తాము చెడిపోవడమే కాకుండా ఇతరులను చెడగొట్టిమద్యం మత్తులోకి దింపి తాము ప్రశాంతతను కోల్పోయి ఇతరులకు మానసిక ప్రశాంతత లేకుండాచేయడం క్షంతవ్యమా? మద్యం మత్తులో పడి ఇల్లూ, ఒళ్లూ గుల్ల చేసుకొని కుటుంబ సభ్యులనుకూడా రోడ్డుకీడ్చడం మానవత్వమా? కుటుంబ బాధ్యతలు భుజాన వేసుకొని పెద్ద దిక్కుగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమపౌరులను అందించవలసిన పెద్దలు మద్యానికి దాసోహమై, తమ బాధ్యతను విస్మరించి, వారిముందే మద్యాన్ని సేవిస్తూ, అసభ్యంగా ప్రవర్తించడం వలన పిల్లలు కూడా చిన్న వయసులోనే మద్యపానానికి అలవాటుపడి భ్రష్టులుగా మారిపోతున్నారు. మద్యం దొరక్కపోతే నాటుసారావైపు దృష్టి మరల్చి భయంకరమైన విషపదార్థాలతో నిండిన సారాతాగి మరణించడం, మానసిక రుగ్మతలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకోవడం సమాజవికాసమా? వినాశనమా? ఆల్కహాల్ వినియోగం నేటి ప్రపంచంలో విస్తృతంగా ఉంది. భారతదేశంలో మద్యాన్ని నిషేధించాలన్న డిమాండ్ స్వాతంత్ర్య పోరాట కాలంలోనే మొదలైంది. 1977లో అప్పటి ప్రధాని మొరార్జీదేశాయ్ నాయకత్వంలోని జనతాప్రభుత్వం మద్యనిషేధానికి ప్రయత్నం చేసింది. జాతీయ మద్యపాన నిషేధానికై విధివిధానాలు రూపొందించింది. ఆ సమయంలో జనతాపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మద్యనిషేధం కొంతమేరకు అమలైంది. లక్షద్వీప్, గుజరాత్, బీహార్, నాగాలాండ్, మిజోరాం లాంటి రాష్ట్రాలుసంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాలు పాక్షిక నిషేధ చట్టాలను తీసుకువచ్చాయి. కొన్ని సందర్భాల్లో చట్టాలను సడలించాయి. హర్యానా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మద్యనిషేధ చట్టాన్ని తీసుకువచ్చి అమలుచేయలేక ఉపసంహరించుకున్నాయి. 1991సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలో దూబగుంటకు చెందిన రోశమ్మ మద్యపాన నిషేధ ఉద్యమాన్ని ప్రారంభించింది. ఒకేఒక మహిళ పట్టుదలతో ఆ గ్రామంలో మొదలైన మద్యపాన నిషేధ ఉద్యమం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా ఉవ్వెత్తున లేచి 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ మద్యపాన నిషేధానికి దారితీసింది. అయితే కల్తీసారా విచ్చలవిడిగా తయారు కావడం, ఇతరరాష్ట్రాల నుండి మద్యం అక్రమంగా రాష్ట్రానికి రావడంతోపాటు పలు ఆకస్మిక రాజకీయ పరిణామాల నేపథ్యంలో మద్యనిషేధం చివరకు ఎత్తివేయబడింది. గాంధీ పుట్టినరాష్ట్రం కాబట్టి గుజరాత్‌లో మద్యనిషేధం తప్పనిసరిగా అమలు చేస్తున్నారు. ఇక బీహార్‌లో 2016 ఏప్రిల్ 5నుంచి నిషేధం అమలవుతోంది. నాగాలాండ్, మిజోరం, లక్షద్వీప్‌లో కూడా మద్యనిషేధం ఉన్నాఅమలుతీరు ఆశాజనకంగా లేదు. మద్యనిషేధం వల్లప్రభుత్వాల ఆదాయం తగ్గినా కుటుంబాల ఆదాయం పెరుగుతుంది. జీవనప్రమాణాల స్థాయి పెరుగుతుంది. ఎక్కడైతే మానవమేధస్సును మత్తుఆవహిస్తుందో అక్కడఅభివృద్ధికి ఆస్కారముండదు. భవిష్యత్తుకు చోటుండదు. పొరపాటో, గ్రహపాటో తెలియని సందిగ్ధంలో ఆవహించి అలవాటు వ్యసనంగా మారితే మానవ మస్తిష్కాన్ని వశపరుచుకుని మన ఆలోచనా విధానాన్ని తప్పుదారి వైపుమళ్లిస్తే సమాజం వినాశనంవైపు పయనిస్తుంది. మద్యం సమాజానికి పెనుశాపం. మద్యం మత్తును వదిలించుకుంటేనే సమాజం సుఖశాంతులతో వర్ధిల్లగలదు. ●




# దండయాత్రకు 500 రోజులు

## ఉక్రెయిన్‌పై రష్యా మారణహోమం

## లక్షలకోట్ల డాలర్ల ఆస్తి నష్టం, లక్షల్లో నిరాశ్రయులు

**కీవ్,జులై 8:** ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి 500 రోజులు పూర్తికావచ్చింది. గత ఏడాది ఫిబ్రవరి 24 వతేదీ ప్రత్యేక సైనిక చర్య పేరిట మాస్కో ఉక్రెయిన్‌పై దాడులుప్రారంభించింది. ఇప్పటికీ యుద్ధం జరుగుతూనే ఉంది. ముగింపుదిశగా ఎటువంటి సంకేతాలు లేవు. మరోవైపు రష్యా సేనలు భీకర దాడులతో ఉక్రెయిన్‌లో ఆస్తి, ప్రాణనష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. మొదట్లో మాస్కో దూకుడుకనబరిచినా తర్వాత కీవ్‌సైతం పశ్చిమదేశాల ఆయుధ సాయంతో ఎదురుదాడులకు దిగుతోంది. ఈ క్రమంలోనే ఈ యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో ఇప్పటివరకూ తొమ్మిదివేలమందికిపైగా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్య సమితి తాజాగా నివేదిక ప్రకటించింది. మృతుల్లో 500 మంది చిన్నారులు కూడా ఉన్నారని, ఉక్రెయిన్‌లో సమితి మానవహక్కుల పర్యవేక్షణ మిషన్ తెలిపింది. వాస్తవానికి ఈసంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుందని వెల్లడించింది. యుద్ధంలో పౌరమరణాలను తీవ్రంగా ఖండించింది. 2022తో పోలిస్తే ఈ ఏడాది మృతులసంఖ్య సగటు తక్కువగా ఉన్నప్పటికీ మే,జూన్‌నెలల్లో మళ్లీపెరిగాని సమితి వెల్లడించింది. ఈ యుద్ధంలో ఇరువైపులా వేలాదిమంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్యపై అటు రష్యాగాని, ఇటు ఉక్రెయిన్‌కానీ నిర్దిష్టమైన ప్రకటన చేయలేదు. అయితే జులై ఏడునాటికి 2.32 లక్షలమంది రష్యన్‌సైనికులు చనిపోయినట్లు ఉక్రెయిన్ రక్షణశాఖ ప్రకటించింది. మరోవైపు 63 లక్షలమంది ఉక్రెనియన్లు శరణార్థులుగా మారినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. 60 లక్షలమంది నిరాశ్రయులయ్యారని వివరించింది. ప్రస్తుతం ఉక్రెయిన్‌భూభాగంలో దాదాపు 17శాతం వరకూ రష్యా ఆక్రమణలో ఉన్నట్లు అంచనావేసింది. అమెరికా నాయకత్వంలోని నాటోకూటమి తూర్పువైపుగా విస్తరణను వ్యతిరేకిస్తున్న రష్యా అధినేత పుతిన్ ఉక్రెయిన్‌ను అందులోచేర్చుకునే ప్రయత్నాన్ని నిలువరించే క్రమంలో ఆదేశంపై సైనికచర్య ప్రారంభించారు. పేరు రష్యా ఉక్రెయిన్ యుద్ధమే అయినా ప్రస్తుతం నాటో రష్యాలమధ్య ప్రఛన్న యుద్ధంలా తయారైంది. రష్యాపై ఎదురుదాడులకు వీలుగా పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌కు భారీ ఎత్తున ఆయుధ సాయం అందిస్తున్నాయి. తాజాగా అమెరికా క్లస్టర్ బాంబులను అందచేస్తామని ప్రకటించింది.

# మా నిర్ణయం సరైనదే..సమర్థించుకున్న బైడెన్



**వాషింగ్టన్, జులై 8:** ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలుపెట్టి 500 రోజులవుతోంది. మొదట్లో తీవ్రంగా నష్టపోయిన ఉక్రెయిన్, పశ్చిమ దేశాల ఆయుధ సాయంతో క్రమంగా మాస్కోపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా కీలక ప్రకటన చేసింది. అత్యంత ప్రమాదకర 'క్లస్టర్ బాంబు'లను అందచేయాలని నిర్ణయించింది. భారీ పౌరనష్టం కలిగించే ఈ ఆయుధాల సరఫరాపై మానవ హక్కుల సంఘాల నుంచి ఆందోళన వ్యక్తమవుతున్నప్పటికీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఉక్రెయిన్ వద్ద ఆయుధ నిల్వలు నిండుకుంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బైడెన్ వెల్లడించారు. ఈ కఠిన నిర్ణయాన్ని తీసుకునేందుకు తనకు సమయం పట్టిందని పేర్కొంటూ, దీనిపై మిత్రదేశాలతోనూ సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. మరోవైపు అమెరికా జాతీయ భద్రత సలహాదారు జేక్ సలీవాన్ ఈ వ్యవహారంపై మాట్లాడుతూ, క్లస్టర్ బాంబుల తీవ్రత గురించి తమకు తెలుసని, అందుకే వీలైనంత కాలం ఈ నిర్ణయాన్ని వాయిదా వేశామన్నారు. అయితే ఉక్రెయిన్ వద్ద ఆయుధ సామగ్రి అయిపోతోందని, యుద్ధ సమయంలో ఆ దేశాన్ని ఆయుధాలు లేని నిస్సహాయ స్థితిలో వదిలేయలేమని చెప్పారు. అమెరికా నిర్ణయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమయోచిత చర్యగా పేర్కొనగా, రష్యా మాత్రం ఖండించింది. అమెరికా తీసుకున్న తప్పుడు నిర్ణయం కారణంగా, ఇప్పుడు అమాయక పౌరుల ప్రాణాలకు యేళ్ల తరబడి ముప్పు పొంది ఉంటుందని రష్యా విమర్శించింది. ఇదిలా ఉండగా, ఈ యుద్ధంలో రష్యా ఇప్పటికే క్లస్టర్ బాంబులను ఉపయోగిస్తోన్నట్లు ఆరోపణలు వచ్చిన విషయం విదితమే.

# వలసల ఎఫెక్ట్..కుప్పకూలిన డచ్ ప్రభుత్వం



**అమెస్టర్‌డామ్, జులై 8:** వలసల సమస్య నెదర్లాండ్స్ ప్రధాని పీఠానికి ఎసరుతెచ్చింది. దానిపై సంకీర్ణ కూటమిలో సరిదిద్దుకోలేని స్థాయిలో విభేదాలు రావడంతో మార్ రుట్టే ప్రధానిగా రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను రాజు విల్లెమ్ అలెగ్జాండర్‌కు అందచేశారు. కూటమిలోని పార్టీలతో కలిసి ఒక ఒప్పందాన్ని రూపొందించడంలో విఫలమైనట్లు రుట్టే వెల్లడించారు. నెదర్లాండ్‌ను సుదీర్ఘంగా పాలించిన ఆయన, రాజకీయంగా అత్యంత అనుభవజ్ఞుడు. 2010లో రుట్టే తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది జనవరిలో ఆయన నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం అధికారం చేపట్టింది. అయితే వలసలను నియంత్రించే విధానంపై అంగీకారం కుదరకపోవడంతో 18 నెలల్లోనే సంకీర్ణ ప్రభుత్వం గద్దె దిగింది. దీంతో ఈ యేడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. విదేశీ శరణార్థులతో వలసల శిబిరాలు కిక్కిరిసిపో యాయి. ఆ సమస్యకు నిర్మాణాత్మక పరిష్కారం చూపుతానని మార్క్ రుట్టే హామీ ఇచ్చారు. ఈ క్రమంలో యుద్ధ ప్రాంతాల నుంచి వచ్చే శరణా ర్థుల బంధువుల సంఖ్యనెలకు 200కు పరిమితం చేస్తానంటూ ఆయన ప్రతిపాదించడంతో అధికార కూటమిలో సంక్షోభం తలెత్తింది. దీనిని కూటమిలోని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది చివరకు ప్రధాని రాజీనామాకు దారితీసింది.


# కష్టకాలంలో భారత్ ఆపన్న హస్తం

## మరే ఇతర దేశం కూడా భారత్‌వలే ఆదుకోలేదు: శ్రీలంక స్పీకర్ అభయవర్ధనే



**కొలంబో,జులై 8:** తీవ్ర ఆర్థిక సంక్షోభంతో గత ఏడాది శ్రీలంక అతలాకుతలంఅయింది. నిత్యావసర వస్తువులతోపాటు గ్యాస్, డీజిల్, పెట్రోల్, ఔషధాల ధరలు విపరీతంగాపెరిగిపోయి ప్రజలచ జీవనం అత్యంత కష్టంగా మారింది. విసుగెత్తి పోయిన జనాలు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో శ్రీలంకకు భారత్ ఆపన్న హస్తం అందించింది. సుమారు 4 బిలియన్‌డాలర్లమేర ఆర్థిక తోడ్పాటుతోపాటు ఔషధసామగ్రి తదితరరూపాల్లో సాయం అందించింది. ఇదే విషయాన్ని శ్రీలంక పార్లమెంటు స్పీకర్ మహింద యాప అబేయవర్ధన తాజాగా గుర్తుచేసారు. కష్టకాలంలో భారత్ తమకు అండగా నిలిచిందని, లేనిపక్షంలో దేశంలో మరో రక్తపాతం జరిగి ఉండేదన్నారు. భారత్‌ను విశ్వసనీయ మిత్రదేశంగా అభివర్ణించారు. భారతీయ ట్రావెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలంబలోలో నిర్వహించిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ ఆర్థిక కష్టాల్లో ఉన్నపుడు భారత్ దన్నుగా నిలిచింది. సంక్షోభం మధ్యలో ఆరునెలలపాటు మనుగడ సాగించడానికి ఇది తోడ్పడింది. ఇపుడు కూడా రుణాల పునర్‌వ్యవస్థీకరణకు 12 ఏళ్లపాటు పొడిగించేందుకు సిద్ధంగా ఉందని విన్నాను. ఇది ఊహించలేదు. భారత్‌చేసిన విధంగా శ్రీలంకకు మరే ఇతర దేశంకూడా సాయం చేయలేదు. ఈ రెండుదేశాలమధ్య నాగరికత, సంస్కృతులమధ్య అనేక సారూప్యతలు ఉన్నాయి. మేం ఇబ్బందుల్లో ఉన్న ప్రతిసారి ఆదుకుంది. ఈ విషయంలో భారత్‌కు ప్రధానిమోడీకి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. శ్రీలంకకు భారత హైకమిషనర్ గోపాల్ బాగ్లే, శ్రీలంక పర్యాటక మంత్రి హారీన్‌ఫెర్నాండో తదితరులు ఈకార్యక్రమంలోపాల్గొన్నారు. ఇదిలా ఉంటే విదేశీ మారకనిల్వల కొరత కారణంగా 2022లో శ్రీలంక తీవ్ర ఆర్థిసంక్షోభంలో కూరుకుపోయింది. దేశవ్యాప్తంగా ప్రజలు ఆందోళనలకు దిగారు. ఈ పరిస్థితులకు అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్ష కారణమని నిరసనలు చేపట్టారు. ఈ పరిణామాల నడుమ గత మేనెలలో మహీంద రాజపక్స ప్రధాని పదవికి బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. మరోవైపు అధ్యక్షుడిగా ఉన్న ఆయన సోదరుడు గోటబయ దేశం విడిచి పారిపోయారు. గడచిన రెండు దశాబ్దాలుగా శ్రీలంక రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించిన రాజపక్ష కుటుంబాన్ని అధికారం నుంచి తొలగించడానికి ఈసంక్షోభం కారణమైంది.

# బెంగాల్ ఎన్నికల్లో హింస



**12 మంది మృతి, పలువురికి గాయాలు**

**కోల్‌కత్తా, జులై 8:** బెంగాల్‌ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఇప్పటివరకూ జరిగిన హింసలో 12 మంది చనిపోయినట్లు తేలింది. లెక్కకు మించిన సంఖ్యలో బలగాలను మొహరించారు. కేంద్ర పారామిలిటరీ, స్థానిక పోలీసులతోపాటు మరింత అదనపు బలగాలు మొహరించినా అల్లర్లు, హింస ఎక్కడా తగ్గలేదు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ముగ్గురు మృతిచెందారు. ఇతర పార్టీలకు చెందిన వారు,స్వతంత్ర అభ్యర్థి కూడా ఒకరు మృతిచెందారు.

శనివారం ఉదయం పశ్చిమబెంగాల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు పోలింగ్‌ప్రారంభం అయింది. కూచ్‌బెహార్ లోని ఒక పోలింగ్ కేంద్రాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. బ్యాలెట్‌పత్రాలను కాల్చి వేసారు. రాణి నగర్‌లో టిఎంసి, సిపిఎం కార్యకర్తలమధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. పలువురికి గాయాలయ్యాయి. డైమండ్ హార్బర్‌లోని ఒక పోలింగ్‌కేంద్రంలో పోలింగ్ మొదలుకాకముందే బ్యాలెట్ బాక్సుల్లో కొంతమంది ఓట్లువేసారని బిజెపి నేతలు ఆరోపించారు. 600 కంపెనీల కేంద్ర బలగాలు, 70వేలమంది రాష్ట్రపోలీసులు బందోబస్తు పర్యవేక్షించినా ఎన్నికల్లో హింస ఎక్కడా తగ్గలేదు. రాష్ట్రంలోని మొత్తం 73,887 పంచాయితీ స్థానాలకు శనివారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్‌ప్రారంభం అయింది. పంచాయితీ ఎన్నికల్లో మొత్తం 2.06 లక్షలమంది అభ్యర్థులు తమ భవిష్యత్తును తేల్చుకోనున్నారు. ఉదయం ఏడు గంటలనుంచే పోలింగ్‌కేంద్రాలవద్ద ఓటర్లు భారీగా లైన్లలో నిలిచారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈఎన్నికలను రాష్ట్రంలోని అన్ని పార్టీలు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2018లో జరిగిన బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 34శాతం సీట్లలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. మిగిలిన స్థానాల్లో 90శాతం విజయం సాధించింది. పోలింగ్‌రోజు రేజినగర్, తుపాన్ గంజ్, ఖర్‌గ్రామ్ ప్రాంతాల్లో ఆశ్చర్యకరమైన సంఘటనలు జరిగాయి. ఆయా ప్రాంతాల్లో తమ పార్టీకి చెందినముగ్గురు కార్యకర్తలుప్రాణాలు కోల్పోయారని టిఎంసి మండిపడింది. దోమ్ కోల్‌లో మరో ఇద్దరికి బుల్లెట్ గాయాల య్యాయి. శాంతిభద్రతలకోసం కేంద్ర బలగాలను మొహరించాలని బిజెపి, సిపిఎం కాంగ్రెస్‌పార్టీలు పెద్ద ఎత్తున డిమాండ్‌చేసాయని, ఇపుడు ఆ కేంద్ర బలగాలు ఏమయ్యాయనిటిఎంసి మండిపడింది. అదేవిధంగా జల్‌పాయ్‌గురిలో ఓ టిఎంసి అభ్యర్థిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేయగా ఆయన తీవ్రంగా గాయపడ్డారు. బిజెపి కార్యకర్తలే ఈ దాడిచేసారని టిఎంసి ఆరోపించింది. ఘర్షణల నేపథ్యంలో బెంగాల్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టంచేసినా హింసాత్మక సంఘటనలు భారీ ఎత్తున చోటుచేసుకున్నాయి. వచ్చే ఏడాదిజరిగే పార్లమెంటు ఎన్నికలకోసం అన్ని రాజకీయ పార్టీలు వేటికవే తమ పట్టునునిరూపించు కునేందుకు ఈ ఎన్నికల్లో తాపత్రపడటంవల్లనే హింసాత్మక సంఘటనలు భారీగా చోటుచేసు కున్నట్లు తెలుస్తోంది. రెండు పోలింగ్‌కేంద్రాల్లో బ్యాలెట్ బాక్సులు ధ్వంసం అయ్యాయి. స్వతంత్ర అభ్యర్థి పింటుసింగ్ కుమార్తెపై తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడిచేసారని ఆరోపణలు వచ్చాయి. ఆమె తలపై కాల్చినట్లు తేలింది. తారకేశ్వర్‌ప్రాంతంలో భయానక వాతావరణం ఏర్పడింది. టిఎంసినుంచి టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పింటూ పోటీచేసింది. ప్రస్తుతం ఆయన కుమార్తెకు కోల్‌కత్తా మెడికల్ కాలేజిలో చికిత్స అందిస్తున్నారు.

# అలిసిపోను..వెనకడుగు వేయను!



## మొరార్జీ ప్రధాని అయ్యేనాటికి వయసెంతో తెలుసా?

## అజిత్ వ్యాఖ్యలపై శరద్‌పవార్ ఘాటైన కౌంటర్

**ముంబయి, జులై 8:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఇపుడు ఎన్సీపీ కేంద్ర బిందువుగా మారింది. బాబాయిపై తిరుగుబాటుచేసిన అబ్బాయి అజిత్‌పవార్ డిప్యూటి సిఎం కావడంతోపాటు మరో ఎనిమిది మందికి కేబినెట్ మంత్రిపదవులు సాధించుకని ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంతో కలిసి నడిచారు. ఒకవిధంగా చెప్పాలంటే బిజెపికి అనుకూలంగా మారి పనిచేసినట్లయింది. దీనితో శరద్‌పవార్‌స్థాపించిన ఎన్సీపీకి నిలువునా చీలికలు వచ్చాయి. 83 ఏళ్లు వచ్చాయి. ఇక మీరు విశ్రాంతి తీసుకోండి.నాకు ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష, లక్ష్యం ఉన్నాయి. బిజెపిలో లాల్‌కృష్ణ అద్వాని వంటి వారిని ఆదర్శంగా తీసుకోండి అంటూ బాబాయ్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించిన అజిత్‌పవార్‌కు శనివారం శరద్ పవార్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తల ప్రేమాభిమానాలు ఉన్నంతవరకూ తాను క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతానని స్పష్టంచేసారు. మొరార్జీదేశాయి ఏవయసులో ప్రధాని అయ్యా రో తెలుసా,నేను ప్రధాని లేక మంత్రిని కావాలను కోవడం లేదు. కానీ దేశ ప్రజలకు నాసేవలు అందించాలనే భావిస్తున్నాను. నేను ఇంకా వృద్ధుడిని కాలేదు. అని అజిత్‌కు కౌంటర్ ఇచ్చారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గతం లో పలికిన వ్యాఖ్యలు గుర్తు చేసారు. నేను అలి సిపోను. పదవీ విరమణ చేయను. నిత్యం జ్వలి స్తూనే ఉంటాను అని అన్నారు. నేను రాజకీ యాలనుంచి విశ్రాంతి తీసుకోవాలని చెప్పడానికి వాళ్లెవరు? నాకు ఇప్పటికీ పనిచేసే శక్తి ఉంది అని అన్నారు. అలిసిపోలేదు, వెను కడుగు వేయను అంటూ పవార్ తన అన్న కొడుక్కి తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు.ఎన్సీపీ పార్టీ పగ్గాలు శరద్‌పవార్ తర్వాత అజిత్‌కే దక్కుతాయని అంతా భావించారు. కానీ సీనియర్‌పవార్ మాత్రం తనకుమార్తె సుప్రియా సూలేకు వర్కింగ్‌ప్రెసిడెంట్ పదవిని కల్పించారు. దీని తర్వాతనే అజిత్ తనవర్గంతోకలిసి బిజెపి పంచన చేరారు. తాను శరద్‌పవార్ కుమారుడిని కాకపోవడం వల్లే తనను పక్కనపెట్టారంటూ అజిత్ వ్యాఖ్యలుచేసారు. దీనిపై ఎక్కువగా మాట్లాడదలుచుకోలేదని నాకు కుటుంబ విషయాలు కుటుంబబయట మాట్లాడటం ఇష్టం ఉండదని ఎన్సీపి అధినేత ఆమాటలపై స్పందించారు. అజిత్ పవార్‌కు ఉపముఖ్యమంత్రిగా, మంత్రిగా వివిధ పదవులు దక్కాయని,తన కుమార్తె సుప్రియా సూలేకు ఆ పదవులను ఎప్పుడూ కట్టబెట్టలేదన్నారు. ఆమెకు వాటిని పొందే అవకాశం ఉన్నా సరేదూరంగానే ఉన్నారని గుర్తుచేసారు. కేంద్రంలో మంత్రిపదవికి అవకాశం వచ్చినపుడు కూడా అదివేరేవారికే ఇచ్చామని తెలిపారు. ఇక తిరుగుబాటుచేసిననేతలందరిపైనా అనర్హత వేటు వేయాలనిడిమాండ్ చేస్తామని శరద్‌పవార్ చెప్పారు.

# కేదార్‌నాథ్‌లో ఇకపై మొబైల్స్ బంద్!



**డెహ్రాడూన్, జులై 8:** శివుని ద్వాదశజ్యోతిర్లింగాల్లో ఒక్కటైన కేదార్‌నాథ్ ఆలయ ప్రాంగణంలో ఇటీవల ఒక ప్రేమజంట ప్రపోజ్‌చేసుకున్న విడియోనెట్టింట వైరల్ అయింద.ఇ దీనిపై పలువురు తీవ్ర అభ్యంతరాలు తెలపడంతో కేదార్‌నాథ్ మందిర్ నిర్వాహకులు ఇకనుంచి ఆలయంలోనికి మొబైల్‌ఫోన్లను బంద్‌చేస్తున్నట్లుప్రకటించారు. ఇప్పటికే చాలా ఆలయాల్లో మొబైల్స్‌పై నిషేధం ఉంది. కేదార్‌నాథ్‌లోకూడా నిషేధించాలని కోరారు. ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. దీనిపై స్పందించిన ఆలయకమిటీ త్వరలో మొబైల్‌ఫోన్లను నిషేధిస్తామని ప్రకటించింది. సీనియర్‌పోలీస్ అధికారులకు లేఖరాసింది. భక్తులఫోన్లు భద్రపరిచేందుకు లాకర్‌రూమ్‌లు ఏర్పాటుచేస్తున్నామని, ఇకపై ఆలయ ప్రాం గణంలో ఎవరైనా రీల్స్‌చేసినట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఇలాంటి విడియోలుచేయడంద్వారా భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆలయకమిటీ కార్యనిర్వహణ అధికారి రమేష్‌చంద్ర తివారి పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలోకి ఫోన్‌లు తీసుకురాకుండా గతంలో పలు చర్యలుచేపట్టినా అవి ఫలించలేదని ఆలయ అధికారి అజేంద్ర అజయ్ తెలిపారు.

సోషల్‌మీడియా ప్రభంజనంలో యువత అనేక రకాల విడియోలను చేస్తున్నారు. ఎక్కడ ఉన్నామన్న విష యాన్ని కూడా మరిచి రీల్స్‌చేస్తూ నెట్టింట వైరల్ చేస్తున్నారు. అందులోభాగంగానే కేదార్‌నాథ్‌మందిరంలో కూడా ఈ సంఘటన జరగడంతో అత్యంతపవిత్రమైన మందిరంలో ఇకపై ఇలాంటివి జరక్కూడదని చెక్‌పెడుతూ నిర్వాహకులు పోలీసులకు లేఖలురాసారు.

# నిలిచిపోయిన అమర్‌నాథ్ యాత్ర..

## పంచతర్ణిలో చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు!



**జమ్మూకశ్మీర్, జులై 8:** భారీ వర్షాల కారణంగా వరుసగా రెండో రోజు అమర్‌నాథ్ యాత్ర నిలిచిపోయింది. జమ్మూ-శ్రీనగర్ హైవేపై కొండచరియలు విరిగి పోవడంతో పహల్గాం, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. దీంతో ఈ యాత్రకు వెళ్లిన వేలాది మంది భక్తులు బల్తార్, నున్వాన్ బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంచతర్ణి ప్రాంతంలో దాదాపు 1500 మంది యాత్రికులు చిక్కుకుపోయారు. వీరిలో 200 మంది వరకు తెలుగు యాత్రికులు ఉన్నట్లు తెలిసింది. శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షాలకు రాంబన్ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. ఈ నేపథ్యంలోనే అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. యాత్రికులు జమ్ము నుంచి బయల్దేరకుండా నిలిపివేసినట్లు చెప్పారు. ఇప్పటికే యాత్ర మధ్యలో ఉన్నవారిని బేస్ క్యాంప్‌ల్లోనే ఉంచినట్లు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం కూడా యాత్రను నిలిపివేశారు. దీంతో యాత్రికులను సమీపంలోని బేస్‌క్యాంప్‌లకు తరలించారు. శనివారం వారిని యాత్ర కొనసాగించొద్దని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం యాత్రికులంతా షెల్టర్ స్టేషన్లలో సురక్షితంగానే ఉన్నారని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. 62 రోజుల పాటు జరిగే వార్షిక అమర్‌నాథ్ యాత్రలో దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3,888 మీటర్ల ఎత్తులో ఉండే మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు యాత్రికులు పోటెత్తుతారు. ఈ యేడాది కూడా జులై 1న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమవ్వగా, ఇప్పటివరకు 82వేల మందికి పైగా దర్శించుకున్నారు.

# వలపు వలలోపడి రహస్యాలు లీక్

## డిఆర్‌డిఒ సైంటిస్ట్ ప్రదీప్‌పై ఏటిఎస్ ఛార్జిషీట్



**న్యూఢిల్లీ, జులై 8:** పాకిస్తాన్ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ విసిరిన వలపు వలలోనికి డిఆర్‌డిఒ సైంటిస్ట్ వ్యూహాత్మకంగా ఇరుక్కున్నాడు. దేశ రక్షణకు సంబంధించిన అత్యంత రహస్య సమాచారాన్ని చేరవేసాడు. మహిళ మాటలకు ఆకర్షితుడై క్షిపణి వివరాలను అందించేసాడు. రక్షణ రంగానికి చెందిన అత్యంత రహస్యమైన క్షిపణి సమాచారం పాకిస్థాన్‌కు చేరవేస్తున్నట్లు ఆరోపనలపై డిఆర్‌డిఒ శాస్త్రవేత్త ప్రదీప్‌కురుల్కర్ అరెస్టు అయ్యారు. ఈ కేసులో తాజాగా మహారాష్ట్ర ఎటిఎస్ అభియోగపత్రం దాఖలుచేసింది ఇందులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాక్ నిఘా ఏజెంట్ వలపు వలలో పడిన ఆయన ఆమెకు అత్యంత రహస్య విషయాలు పంపించినట్లు పోలీసులు తెలిపారు. ప్రదీప్ కురుల్కర్ మహారాష్ట్రలోని పూణెలోని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ డిఆర్‌డిఒ ల్యాబ్‌డైరెక్టర్‌గాపనిచేస్తున్నారు. ఆయనకు గత ఏడాది జారాదాస్‌గుప్తా పేరుతో ఒక మహిళ పరిచయం అయింది. తానొక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అని యుకెలో పనిచేస్తున్నట్లు చెప్పిన మహిళ తర్వాత ఆయనకు అశ్లీల విడియోలు మెసేజ్‌లు పంపించి ప్రదీప్‌ను స్నేహం ముగ్గులోకిదించింది. వీరిద్దరూ వాట్సాప్‌లో వాయిస్ వీడియో కాల్స్ చేసుకున్నారు. ఈక్రమంలోనే ఆమెకు ఆకర్షితుడయిన ప్రదీప్ భారత క్షిపణి వ్యవస్థకు చెందిన అత్యంత రహస్య సమాచారం రక్షణరంగ ప్రాజెక్టులగురించి సమాచారం ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. డ్రోన్లు, క్షిపణులు, బ్రహ్మోస్, అగ్ని మిసైల్ లాంచర్లు, యుసివి, మిలిటరీ బ్రిగేడింగ్ సిస్టమ్ వంటి పలు రక్షణరంగ ప్రాజెక్టుల గురించి వీరిద్దరూ చాటింగ్‌చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి తన వ్యక్తిగత ఫోన్లో ఉన్న సమాచారాన్ని ప్రదీప్ అమెకు పంపినట్లు తెలిసింది. 2022 జూన్‌నుంచి డిసెంబరుమధ్య ఇద్దరూ చాటింగ్‌చేసినట్లు చార్జిషీట్‌లో వెల్లడించారు. ఆయన కార్యకలాపాలపై అనుమానం రావడంతో డిఆర్‌డిఒ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. నిర్ధారణకాగానే ఫిబ్రవరిలోప్రదీప్ జారా నంబరును బ్లాక్‌చేసినట్లు తేలింది. రహస్య సమాచారం ఎవ్వరికీ పంపించవద్దని ఆదేశాలున్నా ప్రదీప్ ఆవిషయాలను జారాతో చెప్పినట్లు ఎటిఎస్ అధికారులు గుర్తించారు. ఐపి అడ్రసుద్వారా ఆమె నంబరునుట్రేస్‌చేయగా పాకిస్థాన్‌నుంచి చాట్‌చేసినట్లు తేలింది. ఆమె పాక్‌నిఘా సంస్థకు చెందిన ఏజెంట్‌గా గుర్తించిన అధికారులు ఈ ఏడాది మే 3వ తేదీ ప్రనదీప్‌ను అరెస్టు చేసారు. ప్రస్తుతం ఆయన జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు.

# కిడ్నాప్‌చేసి,చితకబాది, కాళ్లునాకించారు

## మధ్యప్రదేశ్‌లో మరో అమానవీయ ఘటన




**గ్వాలియర్,జులై 8:** ఆదివాసీ యువకుడిపై ఒక వ్యక్తి మూత్రవిసర్జనకు పాల్ప డిన దారుణఘటన మరవకముందే మధ్యప్రదేశ్‌లో మరో అమానవీయ ఘటన వెలుగు చూసింది. ఓ యువకుడిని కిడ్నాప్ చేసిన కొందరు వ్యక్తులు కదిలేకారులు ఆతడిని చితకబాదారు. అంతటితో ఆగకుండా ఆతడితో బలవంతంగా తమ పాదా లు నాకించి వికృతంగా వ్యవహరించారు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవడంతో పోలీసులు రంగప్రవేశంచేసారు. ఒక యువకుడిని బలవంతంగా కారులోకి ఎక్కించుకున్న కొందరు మార్గమ ధ్యంలో ఆతడిపైకి దాడికి పాల్పడినట్లు ఆ విడియోలో ఉంది. చెప్పులతో ఆతడి ముఖంపై తీవ్రంగా కొడుతూ అభ్యంతరకరంగా తిట్టారు. తర్వాత ఇద్దరు యువకులు ఆతడితో బలవంతంగా తమ పాదాలను నాకించారు. ఈ తతంగమంతా కారులో ఉన్న మరో వ్యక్తి విడియో తీసాడు. ఈ విడియోకాస్తా వివాదాస్పదంగా మారడంతోపోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మూడురోజుల క్రితం ఈఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు నిందితులందరూ గ్వాలియర్‌జిల్లాలోని దబ్రా ప్రాంతానికి చెందినవారని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదుమేరకు ఇద్దరు నిందితులను అరెస్టుచేశామని, మిగిలినవారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. అయితే నిందితులు ఆ యువకుడిపై ఎందుకు దాడిచేసారనేది మాత్రం పోలీసులు వెల్లడించలేదు. మధ్యప్రదేశ్‌లోని సిధిజిల్లాలో ఆదివాసీ యువకుడిపై ఒక వ్యక్తి మూత్రవిసర్జనచేసిన ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారంరేపింది. ఈ ఘటనను తీవ్రంగాపరి గణించిన సిఎం శివ రాజ్‌సింగ్‌చౌహాన్ బాధిత ఆదివాసి యువకుడిని తన ఇంటికి ఆహ్వానించి ఆతడి కాళ్లుకడిగి క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే.

## జగన్ దళిత ఉసురు తీస్తున్నాడు

**ముమ్మిడివరం, జులై 7, (ప్రభాతవార్త):** రాష్ట్రంలో 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేసి దళిత యువత ఉసురు తీసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్తగా దళిత ఉద్యోగుల పదోన్న తులను అడ్డుకోవాలని చూస్తున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పొద్దోకు నారాయణరావు (బాలు) విమర్శించారు. 2003వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసి అనేక మంది దళిత ఉద్యోగులు పదోన్నతులు కల్పించగా దానిని సహించలేని ప్రస్తుతం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గత సంవత్సరం మిడిల్ లెవెల్ ఆఫీసర్ అడ్వైజరీ కమిటీని వేయగా సదరు కమిటీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల పదోన్నతులలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రిపోర్ట్ ఇచ్చిందన్నా రు. దళిత ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు లేకుండా చేయాలనదే ముఖ్యమంత్రి ఆలోచనగా కనిపిస్తుందని అదే జరిగితే రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మిడిల్ లెవెల్ ఆఫీసర్ అడ్వైజరీ కమిటీ రిపోర్టును ప్రభుత్వం ఉపసంహరించుకునేంతవరకు ఎస్సీ ఎస్టీ ఉద్యోగులతో కలిసి పోరాటం చేస్తామన్నారు.

## అక్కడ పట్టాలు... ఇక్కడ ఎల్పీసిలు

**- రెవెన్యూ వింతలు - కోర్టు ఆదేశాలు బేఖాతరు**



**రౌతులపూడి, జులై 7, (ప్రభాతవార్త):** వడ్డించేవాడు మనవాడైతే పంచ పరమాన్నం వడ్డిస్తారనే సామెత మాదిరిగా రౌతులపూడి మండల రెవెన్యూ అధికారులు ఉన్నారు. మండలంలోని ములగపూడికి చెందిన ముగ్గురు వ్యక్తులకు జగనన్న లేఅవుట్ 2020లో పట్టాలిచ్చారు. వారికి ఎన్ డబ్ల్యూఎల్ఏ ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మాణం లేకపోయినా 2021లో ఎల్‌పిసి ఇచ్చిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎన్ డబ్ల్యూ ఎల్ ఏ సర్వే నెంబర్ 172/3లో ప్రభుత్వ భవన నిర్మాణాలకు 2021 లో గ్రామపంచాయతీ తీర్మానించింది. ఎన్ డబ్ల్యూఎల్ఏ ప్రభుత్వ భూమిలో గ్రామసభ లేకుండా డిప్యూటీ తాసిల్దార్ గుట్టు చప్పుడుగా ఎల్పిసిలిచ్చారు. అక్కడ ఇళ్ళ నిర్మాణం లేకపోయినా ఎల్పిసిలు ఇవ్వడంపై సర్పంచ్ తమరాల సత్యనారాయణ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా హైకోర్టును ఆశ్రయించారు. గ్రామపంచాయతీ తీర్మానం ద్వారా ప్రభుత్వ భవన నిర్మాణాలకు కేటాయించిన 172 /3లో 0.30 సెంట్లు భూమిలో ఎటువంటి ఎల్ పి సి ఇవ్వొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఉత్తర్వులను బేఖాతరు చేసి ఎల్పీసీలు రద్దు చేయకపోవడంతో వాటిని అడ్డుపెట్టుకొని ప్రస్తుతం భవన నిర్మాణం చేపడుతున్నారు. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులే మరల లబ్ధిదారులు ఎలా అవుతారని రెవెన్యూ తీరుకు పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. అయినప్పటికీ భవన నిర్మాణం చేపడుతున్నారని రెవెన్యూ అధికారికి సర్పంచ్ ఫిర్యాదు చేయడం, వీఆర్వో వచ్చి పనులు ఆపడని చెప్పడం జరుగుతుంది. హైకోర్ట్ ఆదేశాలపై రెవిన్యూ అధికారులు పూర్తిస్థాయి చర్యలు ఎందుకు చేపట్టడం లేదని సర్పంచ్ సత్యనారాయణ అన్నారు. భవన నిర్మాణం లేకుండా ఎల్పిసి ఇచ్చిన అధికారిపై మరోసారి హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు.

## జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు



**అమలాపురం రూరల్, జులై 7, (ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ స్పష్టం చేశారు. అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి గ్రామంలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి చెదరని చిరునవ్వుతో ప్రజలను పలకరిస్తూ ప్రభుత్వ పథకాల గురించి చెప్పడమే కాకుండా అక్కడికక్కడే వారి సమస్యలపై కూడా శ్రీకాంత్ స్పందించడంతో ఆయన మాటపై ప్రజలకు మరింత నమ్మకం కలిగింది. దాంతో ఇంటి రుణాలు, ఇళ్ల స్థలాలు తదితర పథకాల కోసం శ్రీకాంత్‌కు విన్నవించుకున్నారు. శ్రీకాంత్ స్పీడ్‌తో ఇటు ప్రజాప్రతినిధుల్లోనూ అటు అధికారుల్లోనూ, ఇంకోవైపు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లలోను జోష్ కనిపించింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా బోర్డ్ చైర్మన్ కుడిపూడి వెంకటేశ్వర, ఎంపీటీసీలు పరమట నాగమణి విష్ణు ప్రసాద్ ,రేవు శ్రీనుబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు మొసలి స్పర్జన్ రాజు, పరమట గోపాలరావు, పరమట మోహన్ కుమార్, అయినాపురపు రాంబాబు, మెర్ల రంగారావు, జంపన రఘు, సత్తి చిన్న, సత్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ధనలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ సంస్థ అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

**అల్లవరం, జులై 7, (ప్రభాతవార్త):** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామం గృహ నిర్మాణ సంస్థ గోడౌన్‌లో ఉన్న స్టీల్‌ను అక్రమంగా, మోసపూరితంగా నమ్మక ద్రోహం చేసి బయట వ్యక్తులకు అమ్మివేసినటువంటి కేసులో అందులో పని చేస్తున్నటువంటి అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ అరెస్టు చేయడం జరిగింది. నిందితుడు గృహ నిర్మాణ సంస్థ గోడౌన్ వద్ద గత 3 నెలలుగా సుమారు 36 టన్నుల స్టీల్‌ను అధికారుల కన్నుగప్పి వేరే వారికి అమ్మి వేసినట్లుగా గృహ నిర్మాణ సంస్థ మండల ఇన్ చార్జి కె.శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదుపై అల్లవరం పోలీస్ స్టేషన్లో 28-06-2023 వ తేదీ నాడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. నిందితుడు చెప్పిన దాని ప్రకారం అక్రమంగా అమ్మివేసినటువంటి స్టీల్‌లో సుమారుగా 25 టన్నుల స్టీల్ ను స్వాధీన పరచుకోవడం జరిగింది. దీని విలువ సుమారు 18 లక్షల రూపాయలు ఉంటుంది. నిందితుడిని అమలాపురం కోర్టులో రిమాండ్ రిపోర్ట్‌తో హాజరు పరచడం జరిగింది.అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వీరబాబు నేతృత్వంలో అల్లవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్.శ్రీనునాయక్ మరియు బృందం ఈ కేసు దర్యాప్తు చేయడం జరిగింది. కోర్టు రిమాండ్ విధించింది.

## బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ధర్నా

**అమలాపురం, జులై 7, (ప్రభాతవార్త):** దేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా, నిరంకుశంగా వ్యవహరించి దాడులు చేస్తుందని ఆరోపిస్తూ అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. బిజెపికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముఖ్యంగా సోనియా గాంధీ కుటుంబంపై కక్షగట్టి దుర్మార్గంగా తప్పుడు కేసులు బనాయించి ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఈ ధర్నాలో విమర్శించారు. దేశంలో సెక్యూలరిజం నాశనం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, ఇంచార్జ్ అయితా బత్తుల సుభాషిని, ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పిసిసి డెలిగేట్స్ ముషిణి రామకృష్ణ రావు,మావచవరపు శ్రీమన్నారాయణ, ములపర్తి మోహన్రావు, కుడిపూడి శ్రీను,వడ్డీ నాగేశ్వరరావు, దేవరపల్లి రాజేంద్ర బాబు, దామిశెట్టి జయ, నిమ్మకాయల ప్రసాదు, ఆకుల నాయుడు, అప్పన శ్రీమన్నారాయణ, గెద్దం సురేష్ బాబు, తోపెల్ల సుబ్రమణ్యం, రెడ్డి బాబు, మొల్లేటి వెంకటేశ్వరరావు, అడపా మాచరయ్య, రాయుడు రమణ, కట్టా రవి, కట్టోజు శ్రీను, అయితాబత్తుల కుమార్ సింగ్, ధోనిపాటి సత్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## పైసా ఖర్చు లేదు పైగా అన్నీ ఫ్రీ : ఎమ్మెల్యే చిట్టిబాబు



**అయినవిల్లి, జులై 7, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు, వివిధ ప్రభుత్వ పథకాలతో పాటు ప్రభుత్వ సేవలకు సంబంధించి ఏవైనా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ప్రజలకు రక్షగా.. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు.మండలంలోని క్రాప,శంకరాయగూడెం గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ బొబ్బిలి సీతాదేవి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టిబాబు ముఖ్యాతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించడానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రజల ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమం కింద, వాలంటీర్స్ ఒక వారం పాటు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారన్నారు. తెలుసుకున్న వాటిని ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి సర్టిఫికెట్లు, స్కీమ్స్ అర్హతతో పాటు ప్రభుత్వ సేవలకు సంబంధించి ఏవైనా పెండింగ్ సమస్యలు ఉంటే వాటిని లేవనెత్తడానికి ప్రజలకు తెలియజేస్తూ సంక్షేమ క్యాలెండర్‌ను అందజేస్తామని చెప్పారు. మండల స్థాయి అధికారులు ఎంఆర్‌ఓ, ఈఓ పీఆర్డీ, ఎంపీడీఓ, డిప్యూటీ తహశీల్దార్, సచివాలయ సిబ్బంది తదితర అధికారులు పాల్గొని గత వారం రోజులుగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకున్న సర్టిఫికేట్లను, ప్రభుత్వం అందించే పథకాలకు కావలసిన సర్టిఫికెట్లను అందించి వారి పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.జగనన్న సురక్ష ద్వారా అందించే సేవలను ప్రజలకు ఉచితంగా అందించటానికి అన్ని రకాల ఛార్జీలను ప్రభుత్వమే భరించనుందని తెలిపారు. దీనిలో భాగంగా క్యాంపులు నిర్వహించే తేదీని ప్రజలకు వాళ్ళ ఫోన్స్‌కు మెసేజ్ పంపనున్నారని తెలిపారు. అంతేకాకుండా పబ్లిక్ అనౌన్స్‌మెంట్స్, వాలంటీర్ల ద్వారా ముందుగా తెలియజేయబడుతుందని చెప్పారు. దీనివల్ల ప్రజలు సచివాలయంలో ఉండే క్యాంపు వేదిక వద్ద వివిధ సేవలు, ధృవపత్రాలు మొదలైనవాటిని పొందడం ద్వారా ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు, సర్పంచ్ బొక్క కామేశ్వరరావు ఎంపిటిసి గుత్తుల శ్రీరామ్మూర్తి, గంజి బుజ్జి, మట్టపర్తి స్వామి, మాజీ ఎంపిటిసి బొక్క కొండయ్య, జగనన్న సురక్ష టీం అధికారి తాహసీల్దార్ నాగలక్ష్మమ్మ, ఈఓపిఆర్డీ కృష్ణమోహన్, ఏఓ యడా శోభ, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ కళ్యాణ్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, కమిడి వెంకటేశ్వరరావు, నవరపు కొండబాబు, నక్కా శ్రీను, దామిశెట్టి అంజి, బొబ్బిలి అయ్యప్ప, పాటి రవి, పాటి శంకర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో ఆధునికీకరణకు చర్యలు: మంత్రి విశ్వరూప్



**అమలాపురం రూరల్, జులై 7, (ప్రభాతవార్త):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు కేంద్ర బిందువైన అమలాపురంలో గల ఏపీఎస్ ఆర్టీసీ డిపో ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ స్పష్టం చేశారు. రాజమండ్రి, కాకినాడ డిపోల తరహాలో అమలాపురం ఆర్టీసీ డిపోను కూడా నూతన హంగులతో తీర్చిదిద్దేందుకు పక్క ప్రణాళికతో అంచనాలు రూపొందించడం జరుగుతుందన్నారు. విజయవాడ నుండి వచ్చిన ఆర్టీసీ ఇంజనీరింగ్ బృందంతో కలిసి మంత్రి విశ్వరూప్ శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోను సందర్శించారు. డిపో పరిస్థితి, రిజర్వేషన్ కౌంటర్లు, డిపో ప్రాంగణం ప్రాంతాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ అమలాపురం ఆర్టీసీ డిపోను నిర్మించి సుమారు 40 సంవత్సరాలు పైబడుతుందన్నారు. అయితే జిల్లాల పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పడ్డ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం కేంద్ర బిందువుగా మారిందన్నారు. అందువల్ల అమలాపురంలో గల ఆర్టీసీ డిపోను అన్ని హంగులతో ఆధునికరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. ప్రయాణికులు వేచి ఉండే డిపోలో సీలింగ్, కాకినాడ, రాజమండ్రి తరహాలో ప్రత్యేక రిజర్వేషన్ కౌంటర్లు, డిపో బయటకు కనిపించేలా సుందరీకరణ, బస్టాండ్‌కు ఇన్ గేట్, అవుట్ గేట్ వంటి అద్భుతమైన పనులు చేపట్టి డిపోను అందంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ నెల 12న కేబినెట్ సమావేశం అనంతరం ఆర్టీసీ ఎండీని కలుసుకుని ఈ అంశాలపై చర్చిస్తామన్నారు. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన ఆర్టీసీ డిపోను అన్ని విధాలా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయాణికులకు అన్ని రకాల సేవలు అందించే విధంగా ఆర్టీసీ డిపోను ఆధునీకీకరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వీరిని ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల 53 వేల కుటుంబాలకు మేలు జరిగిందని మంత్రి చెప్పారు. ఈ నాలుగు వేలు ఉండే పెన్షన్ 40 వేలుకు పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఎస్ వై శ్రీనివాస్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, ఈఈ రాజశేఖర్, జిల్లా ప్రజా రవాణా అధికారి ఆర్ వివిఎస్ నాగేశ్వరరావు, వక్ఫ్ బోర్డ్ జిల్లా చైర్మన్ ఎస్ కె ఖాదర్, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, చెల్లుబోయిన శ్రీనివాసరావు, సంసాని బులినాని, డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి, డీఈ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్వోలు జూలై 21 నుంచి ఇంటింటి సర్వే చేపట్టనున్నారు : కలెక్టర్ మాధవీలత

(5వ పేజీ తరువాయి)

బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు, ఓటర్ల నమోదు, తొలగింపు చేపట్టనున్నారు. తదితర ప్రక్రియ ఆగస్ట్ 22 నుంచి సెప్టెంబర్ 29 వరకు జాబితా హేతుబద్ధీకరణ ఉండేలా ఓటర్ జాబితా డ్రాఫ్ట్ రోల్ పబ్లికేషన్ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 16 వరకు రూపొందించి, సమగ్ర డ్రాఫ్ట్ రోల్ జాబితా ప్రకటన, పునర్వ్యవస్థ, ప్రత్యేక ప్రచార ప్రక్రియ, ఇతర కార్యకలాపాల ప్రక్రియ అక్టోబర్ 17 నుంచి డిసెంబర్ 26 వరకు తదుపరి 2024 జనవరి ఒకటిన సప్లిమెంట్ జాబితా ప్రచురణ చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు నెల మొదటి వారంలో విశాఖపట్నం లో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జిల్లా ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించే క్రమంలో ఎటువంటి పెండింగ్ దరఖాస్తులు, డుప్లికేట్ ఓటర్లు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, డిఆర్వో జీ. నరసింహులు, హౌ నియోజక వర్గ ఎన్నికల అధికారులు అనపర్తికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (గెయిల్ (ఐ) లిమిటెడ్) ఏటీవీఎస్ శ్రీనివాస్, కొవ్వూరు (ఎస్‌సి) కి కొవ్వూరు ఆర్డీవో ఎస్.మల్లి బాబు, రాజమండ్రి రూరల్ ఏ. చైత్ర వర్షిణి, హౌరాజానగరం స్పెషల్ కలెక్టర్ ఎస్. సరళ వందనం, నిడదవోలుకి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పి ఐ పి ఆర్ ఎమ్ సి యూనిట్-1 కొవ్వూరు కే. గీతాంజలి, గోపాలపురం (ఎస్ సి)స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ ఏ) ఓ ఎన్ జి సి, రాజమహేంద్రవరం టిఎపం రాజు, డిప్యూటీ కలెక్టర్ ఏ.కుమార్, సహాయ ఎన్నికల అధికారులు, తహశీల్దార్లు, తదితరులు హాజరయ్యారు.


## బోనమెత్తిన ఆడపడుచులు ఎంపీపీ, జడ్పిటిసి

### భక్తి శ్రద్ధలతో ప్రారంభమైన గుమ్మళ్ళదొడ్డి వేగుళ్ళమ్మ జాతర మహోత్సవాలు



**గోకవరం, జులై 7, (ప్రభాతవార్త):** గోకవరం మండలం, గుమ్మళ్లదొడ్డిలో గ్రామ దేవత వేగుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం జాతరలో భాగంగా గ్రామంలోని మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామంలోని మహిళలంతా బోనాలను అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం వాటితో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించి, అనంతరం అమ్మవారికి సమర్పించారు. ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు గోకవరం జడ్పీటీసీ దాసరి శ్రీరంగ, ఎంపీపీ సుంకర శ్రీవల్లీలు అమ్మవారి బోనాల ఊరేగింపులో పాల్గొని బోనమెత్తారు. సీనియర్ నాయకులు దాసరి తమ్మన్న దొర, సుంకర వీరబాబు, ఎంపీటీసీ కోట సత్యవతి, స్థానిక నాయకులు అబ్బిరెడ్డి రాంభద్రం, కోట పెద సూరిబాబు, డాక్టర్ చిన్ని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం గ్రామోత్సవం ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భారీ ఊరేగింపు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం నుండి గ్రామంలో ప్రధాన వీధుల్లో భారీ ఊరేగింపుగా గ్రామోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కరెంటు పోతే డబ్బులు కట్టే



**కోరుకొండ, జులై 7, (ప్రభాతవార్త):** కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో ప్రజా సౌకర్యార్థంగా ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ఎటిఎంఆరకొర సేవలందిస్తున్న కారణంగా ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఏటీఎంలో డబ్బులు తీసుకునేందుకు వెళ్లిన నేపథ్యంలో ఇన్ కొట్టి డబ్బులు ట్రాన్సాక్షన్ అయ్యేలోపు కరెంటు పోతే డబ్బులు కట్ అయిపోతున్నాయని, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వందలాదిమంది స్టేట్ బ్యాంక్ ఖాతాదారులు ఈ బ్యాంకుని ఆధారంగా చేసుకుని చాలా దూరం నుండి వచ్చి బ్యాంకు లావాదేవీలు జరుపుకుంటారు. అలాంటిది మండల ప్రధాన కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ ఏటీఎంలో కరెంటు పోతే పనిచేయకపోవడం పట్ల ప్రజలు నిరాశ నిస్పృహ వ్యక్తం చేస్తున్నారు. కనీసం ప్రైవేట్ ఏటీఎంలలో కూడా కరెంటుపై ఆధారపడకుండా ఇన్వర్టర్లు, జనరేటర్లు ఉపయోగించి ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలుతీసుకుంటున్నారు. ప్రభుత్వపరంగా పనిచేసే ఏటీఎంలో ఇన్వర్టర్ గాని జనరేటర్ గాని లేకపోవడం ఖాతాదారుల శ్రేయస్సుకు ఎంత సర్వీస్ నందిస్తుందో దీనిని బట్టి అర్థం అవుతుంది. నిత్యం డబ్బుతోకళకళలాడుతున్న ఏటీఎంని పరిశీలిస్తే చెత్తాచెదారంతో దర్శనమిస్తుంది. దీనిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్య పరిష్కరిస్తారని పలువురు కోరుతున్నారు.

## ఋణాలను సద్వినియోగం చేసుకోవాలి



**యానాం, జులై 7, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాం బ్యాంకుల ద్వారా అందుతున్న ఋణాలను సద్వినియోగం చేసుకుని తద్వారా తమ వ్యాపారాలను, కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని పరిపాలనాధికారి మునిస్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఇండియన్ బ్యాంకు ఆధ్వర్యంలో క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్లో భాగంగా స్థానిక గాజుల వీధిలోని పార్వతీశ్వరమ్మ మినీగార్డెన్స్ ఏర్పాటుచేసిన ఋణవితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానకార్యక్రమం పుదుచ్చేరి నుంచి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్, సిఎం రంగసామి, ఎల్జీ తమిళిసై సౌందరాజన్ తదితరులు వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. అనంతరం యానాంలోని 11 బ్యాంకుల ఖాతాదారులకు 54 మందికి రూ.7 కోట్ల 5 లక్షల ఋణాల చెక్కులను అందజేశారు. ఇందులో ఇండియన్ బ్యాంకు రూ. 5 కోట్ల 10లక్షలు అందించారు.

## 14న గోపాలుని నిత్యమాస కళ్యాణం

**అనపర్తి, జులై 7, (ప్రభాతవార్త):** మండల పరిధిలో గల పొలమూరులో వేంచేసియున్న మదనగోపాలస్వామి నిత్యమాస కళ్యాణం ఈనెల 14న జరుగనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. రోహిణి నక్షత్రం సందర్భంగా ఉదయం 9 గంటలకు ఉభయ దేవేరులతో కూడి మదనగోపాలస్వామి కళ్యాణం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రైతులు సాగునీటికోసం రోడ్డెక్కే పరిస్థితి

## స్పందించే గుణంలేని ప్రభుత్వం స్పందన నిర్వహించటం హాస్యాస్పదం

## జనసేన ప్రభుత్వంలో గుంటూరు ఛానల్ పర్చూరు దాకా పొడిగిస్తాం

## వైఎస్సార్సీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం రైతులు కలసి రావాలి

## గుంటూరులో నల్లమడ రైతుసంఘం దీక్షలో జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహార్

అమరావతి, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి: రైతులు నీటి కోసం పోరాటం చేసే పరిస్థితులు రావటం దారుణమని, రైతుని నిర్వీర్యం చేసేందుకు ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలన తిప్పికొట్టాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయం, నీటిపారుదల రంగాల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నా ఈ ప్రభుత్వానికి స్పందన లేదని , స్పందించే గుణంలేని ఈ ప్రభుత్వం 'స్పందన' కార్యక్రమం నిర్వహించటం హాస్యాస్పదంగా ఉందన్నారు.. రాష్ట్ర భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని వైకాపా విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం రైతాంగం కలసి రావాలని కోరారు. జనసేన పార్టీ ప్రభుత్వంలో గుంటూరు ఛానల్‌ను పర్చురు దాకా తీసుకొస్తామని హామీ నిచ్చారు. గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని డిమాండ్ చేస్తూ నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ ఎదుట గత 11 రోజులుగా నిర్వహిస్తున్న నిరసన దీక్షను సందర్శించి జనసేన పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. గుంటూరు ఛానల్ పొడిగింపు ఆవశ్యకతను రైతులు, మహిళా రైతులు మాటల్లో విన్నారు. ఈసందర్భంగా మనోహర్ మాట్లాడుతూ, ప్రతి అడుగులో పొరపాట్లు చేస్తూ, ప్రజల్ని మభ్యపెట్టేందుకు వైకాపా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం రైతుని



గుంటూరు కలెక్టరేట్ వద్ద నల్లమడ రైతు సంఘం దీక్షా శిబిరాన్ని శనివారం సందర్శించి సంఘీభావం తెలిపిన నాదెండ్ల మనోహార్ తదితరులు

నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు.

**రైతులకు అండగా..** రైతును కాపాడాలని, కష్టాల్లో ఉన్నవారిని నిలబెట్టాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నిర్ణయించుకున్నారని అన్నారు. అందులో భాగంగానే ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు.. ఆర్టీఐ ద్వారా లెక్కలు తెప్పించుకుంటూ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయ్యాక 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని లెక్కలు చూసి విస్తుపోయామన్నారు. పవన్‌కల్యాణ్ అందరికంటే ముందుగా స్పందించి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో తనవంతు రూ.5 కోట్ల విరాళం అందించారని అన్నారు. ప్రకాశంజిల్లా పర్చూరులో 74 మంది రైతు కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంటూరు ఛానల్ పొడిగింపు అంశంపై వినతిపత్రం అందజేశారు. మనకు సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్ రూపంలో వనరులు ఉన్నా నీరు లేదని, జనసేన పార్టీ మీ వెంట ఉంటుందన్నారు.. జనసేన ప్రభుత్వం రైతులకు అండగా నిలబడుతుందన్నారు.. నల్లమల రైతు సంఘం నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయండని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఏస్థాయిలో నష్టం జరుగుతోంది, నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులు ఎందుకు ఖర్చు చేయటం లేదు,, తెలియజేయాల్సిన బాధ్యత వైకాపా ప్రభుత్వానికి ఉందన్నారు. గుంటూరు ఛానల్ సమస్య పరిష్కారానికి అధినేత పవన్‌కల్యాణ్ నాయకత్వంలో అండగా నిలుస్తామని అన్నారు. అనంతరం సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరుతూప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న పోరాట శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. సిపిఎస్ రద్దు హామీకి జనసేన పార్టీ కట్టుబడి ఉందని హామీ నిచ్చారు..

కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి గుంటూరుజిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణవిభాగం కన్వీనర్ కల్యాణన శివశ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ జిలానీ, నయూబ్ కమాల్, గుంటూరునగర పార్టీ అధనక్షుడు నేరెళ్ల సురేష్, గుంటూరుజిల్లా కార్యవర్గం, మండల కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలన్నది వైఎస్సార్ చివరి కోరిక

## ఘనంగా నివాళులర్పించిన సిఎల్‌పి నేత భట్టి

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయలన్నది వైఎస్సార్ చివరి కోరికను నెరవేర్చడమే మనం వైఎస్సార్‌కు అర్పించే నివాళి అని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చూపించిన మార్గంలో ఆయన వేసిన బాటలో కాంగ్రెస్ నాయకులు పని చేయాలన్నారు. శనివారం వైఎస్సార్ జయంతిని సందర్భంగా పంజగుట్ట సర్కిల్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు వేయడంతో పాటు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పూర్తిచేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్థితిగతులు అనుగుణంగా, భవిష్యత్తు తరాలకు బాటలు వేసిన గొప్పనాయకుడు వైఎస్ అన్నారు. ప్రజల గురించి ఆలోచించి రాజకీయాలకు అతీతంగా పనిచేసిన నాయకుడు అన్నారు. కెసిఆర్ కొత్తగా తీసుకుని వచ్చిన నాలుగు ప్రాజెక్టుల వల్ల ఇప్పటి వరకు ఎంత లబ్ధి జరిగిందన్నారు. ప్రజల కోసం పరిపాలన అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు.



శనివారం వైఎస్సార్ జయంతిని సందర్భంగా పంజగుట్ట సర్కిల్ వద్ద నివాళులర్పిస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

**గాంధీభవన్.. సిఎల్‌పి కార్యాలయంలో**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలను గాంధీభవన్, సిఎల్‌పి కార్యాలయాల్లో నిర్వహించారు. సిఎల్‌పి కార్యాలయంలో జరిగిన కార్యాక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, మాజీఎంపి కెవిపి రాం చంద్రరావుతోపాటు పలువురు నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గాంధీభవన్‌లో కూడా వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పంజగుట్ట వద్ద జరిగిన కార్యక్రమంలో పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, పొన్నాల లక్ష్మయ్య, మల్లురవితో పాటు పలువురు నేతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా బిజెపి, బిఆర్‌ఎస్ కుట్రలు

## మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా చేయాలనే ఉద్దేశ్యంతోనే బిజెపి, బిఆర్‌ఎస్‌లు ఒక్కటై కుట్రలు చేస్తున్నారని మాజీ ఎంపి మధుయాష్కిగౌడ్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడి వరంగల్‌లో నిర్వహించిన సభలో పాతచింతకాయ పచ్చడిలాగా మాట్లాడారన్నారు. కెసిఆర్ జూటా, మోడీ జూటా దోన మిల్కే దేశ్ కో లూటా అంటూ సెటైర్ విసిరారు. బిజెపి తెచ్చిన ప్రతి బిల్లుకు బిఆర్‌ఎస్ మద్దతు ఇచ్చిందన్నారు. కెసిఆర్ ఏనాడైనా ప్రశ్నించారా అంటూ నిలదీశారు. దోచుకోవడంలో బిజెపి, బిఆర్‌ఎస్ రెండు ఒక్కటే అన్నారు. బిఆర్‌ఎస్‌ను ఓడిస్తామని కిషన్‌రెడ్డి కూడా చెప్పడం లేదన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఒక్కటని ప్రచారం చేయడంపై మండిపడ్డారు.

# విధి నిర్వహణలోప్రాణాలు విడిచిన ఇద్దరు ఉద్యోగులు

## ఆలంఖాన్‌పల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం మృతుల్లో ఒకరు వాహన తనిఖీ అధికారి

## మరొకరు అతని కింది స్థాయి ఉద్యోగి లారీ దూసుకురావడంతో ఇరువురు అక్కడికక్కడే మృతి

**కడప క్రైం, జులై 8, ప్రభాతవార్త:** కడప నగర శివార్లలోని ఆలంఖాన్‌పల్లె కూడలి వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో విధులు నిర్వహిస్తున్న కడప రవాణాశాఖలో పని చేస్తున్న వాహన తనిఖీ అధికారి శివప్రసాద్‌తో పాటు ఆయన సహాయకుడు కేశవులు అక్కడికక్కడే మృతి చెందారు. విధి నిర్వహనలో అంకిత భావంతో పనిచేసే వీరిపై మృత్యువు రూపంలో లారీ దూసుకొచ్చింది. రెప్పపాటులో రోడ్డు పక్కగా నిల్చున్న వారి కారు మీదికి లారీ దూసుకు రావడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వారు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కడప రవాణా శాఖలో పనిచేస్తున్న బ్రేక్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ డ్యూటీలో భాగంగా వాహనాల తనిఖీలో భాగంగా శనివారం 2 గంటల సమయంలో కడప నగర శివార్లలోని కడప-కర్నూలు జారీయ రహదారి ఇర్కాన్ సర్కిల్ వద్దకు వెళ్లారు. అతనితో పాటు అతని సహాయకుడు కేశవులు ఇరువురు కారులో అక్కడికి వెళ్లి కారు ఓ వైపు ఆపి విధి నిర్వహణలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో చెన్నూరు వైపు నుంచి వచ్చి ఓ లారీ డివైడర్‌ను ఢీకొంది. దాన్ని తప్పించే క్రమంలో ఓ టిప్పర్ రోడ్డు పక్కన విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్, కేశవులను ఢీకొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఇన్‌ఛార్జి డీటీసీ నిరంజన్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో రిమ్స్ మార్చురీలోని మృతదేహాలను ఉపరవాణా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బసిరెడ్డి పరిశీలించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి అన్ని విధాలా ఆదుకుంటామని మృతుల కుటుంబాలకు హామీ ఇచ్చారు.





రోదిస్తున్న మృతుల కుటుంబీకులు

సమాచారం తెలుసుకున్న ఇరువురు కుటుంబ సభ్యులు శివప్రసాద్, కేశవుల సతీమణులతో పాటు కేశవ్ పిల్లలు అక్కడకు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. శివప్రసాద్‌తో పాటు కేశవులతో పరిచయం ఉన్న రవాణాశాఖ ఏజెంట్లు, స్నేహితులు బంధువుల పెద్దఎత్తున రిమ్స్‌కు చేరుకొని తమ బాధను వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై చెన్నూరు ఎస్సై శ్రీనివాసులురెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా వాహానాల తనిఖీ చేస్తున్న అధికారిపైనే అతివేగంగా వచ్చిన వాహనం అదుపు తప్పి ఈ ప్రమాదానికి గురి కావడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహానాలు మితిమీరిన వేగంతో ప్రయాణించడం, అర్ధరాత్రి మద్యం సేవించి వాహానాలు నడపడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు.

# మోడీ ఫాసిస్టు విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలి

## ● సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా పిలుపు

**హైదరాబాద్ (హిమాయత్‌నగర్‌/ఫాబాద్), జులై 8, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోదీ ఫాసిస్టు నిరంకుశ విధానాలపై యువత ఐక్యంగా ఉద్యమించాలని, ఉపాధి కల్పించని పాలకులను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా పిలుపునిచ్చారు. సమాజంలో అన్ని వర్గాలు, ముఖ్యంగా బలహీన వర్గాలు, శ్రామిక వర్గాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే యువత ఎదుర్కొంటున్న సమస్యలపైన యువత ఉద్యమించాలని ఆయన కోరారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో శనివారం తొలిరోజు సత్యనారాయణరెడ్డి భవన్‌లో ప్రారంభమైన జాతీయ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. త్వరలో




శనివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు

సార్వత్రిక ఎన్నికలతోపాటు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఇటీవల కాలంలో కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ముందుకు సాగుతున్నా యన్నారు. దక్షిణ భారతదేశంలో బిజెపికి గేట్‌వే మూసుకుపోయిందని చెప్పారు. మోదీ వ్యక్తిత్వ వికాసానికి లక్షలాది రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నారని, మతపరమైన విధానాలు చేస్తూ, విభజన రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని అజీజ్‌పాషా ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో మోదీ జై బజరంగబలి అంటూ నినాదాలు చేసినా ప్రజలు స్పందించడం లేదని, రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికలపైన బిజెపి ప్రస్తుతం దృష్టి సారించిందని, విపక్షాల ఐక్యతతోనే బిజెపిని ఓడించాలని సూచించారు. దేశం నలుమూలల నుంచి ఈ వర్క్‌షాపుకు యువత రావడం సంతోషంగా ఉందన్నారు. ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుఖేందర్‌మహేసరి, తిరుమలైరామన్, జాతీయ ఆఫీస్ బేరర్స్ టిటి.జిస్మాన్, లెనిన్‌బాబు, అరుణ్, విక్కి, హరీష్‌బాల, భారతి, రాష్ట్ర నాయకులు వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర, నిర్లకంట శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.

# సిఐ స్వర్ణలత కేసులో సినిమా ట్విస్టులు

## డాన్సులతో సోషల్ మీడియాలో హల్‌చల్-సినిమాలపై ఆసక్తి కారణంతోనే మోసాలు, నిందితులకు 14 రోజుల రిమాండ్, సిఐ స్వర్ణలతతో పాటుగా ఏఆర్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన విశాఖ పోలీస్ శాఖ

**విశాఖ క్రైమ్- ప్రభాతవార్త:** విశాఖకు చెందిన మహిళా రిజర్వు ఎన్స్పెక్టర్ స్వర్ణలత కేసులో సినిమా ట్విస్టులు వెలుగులోకి వస్తున్నాయి. నోట్ల మార్పిడి కేసులో ఆమె అరెస్టు కావడం పోలీసు శాఖలో సంచలనంగా మారింది. రూ.2 వేల మార్పిడి వ్యవహారంలో దొరికిపోయిన సీఐ స్వర్ణలతకు సంబంధించి కీలక విషయాలు బయటపడ్డాయి. వృత్తిలో అనేక రకాల ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ప్రవృత్తి పరంగా వెండితెరపై మక్కువ ఏర్పర్చుకున్నారు. తాను నటిస్తున్న ఏపీ 31 చిత్ర నిర్మాణ వ్యవహారాల పర్యవేక్షణలోనూ స్వర్ణలత భాగస్వామి అయినట్లు సమాచారం. అందుకు అవసరమైన డబ్బుల కోసమే నోట్ల మార్పిడిలో కీలకంగా వ్యవహరించారా అనే విమర్శలు వస్తున్నాయి. కొందరు రియల్టర్లతోనూ ఆమెకు పరిచయాలు ఉన్నాయి. వారి నుంచి కమీషన్ నోట్ల మార్పిడిలో కీలకంగా వ్యవహరించారా అనే విమర్శలు వస్తున్నాయి. కొందరు రియల్టర్లతోనూ ఆమెకు పరిచయాలు ఉన్నాయి. వారి నుంచి కమీషన్ తీసుకున్న సీఐ స్వర్ణలత నోట్ల మార్పిడి చేసుకోవాలని చూసేవారికి కొన్ని ప్లాట్లు కూడా బుక్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.సినిమాలపై ఆసక్తి... నోట్ల మార్పిడి వ్యవహారంలో బెదిరించి డబ్బులు గుంజిన కేసులో ఏఆర్ సీఐ స్వర్ణలత అరెస్టు కావడం సంచలనం సృష్టిస్తోంది. ఇది పక్కన పెడితే మేడం గారికి సినిమాలపై ఎంతో ఆసక్తి... దాంతోనే కొంత కాలంగా ఓ పాటకు డ్యాన్స్ చేశారు... ఆ సాంగ్ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తుంది. సినిమాల్లో నటించాలనే మోజుతోనే తప్పులు చేసి చివరకు అరెస్ట్ అయ్యి జైలు పాలైనట్లు సంభందిత శాఖలోనే చర్చించుకొంటున్నారు. సిఐ స్వర్ణలతకు రిమాండ్ : విశాఖ పోలీస్ శాఖనగర ఆర్మ్‌డ్ రిజర్వు మహిళా ఆర్.ఐ (హోంగార్డ్స్) బి.స్వర్ణలతతో పాటుగా ఆర్మ్‌డ్ రిజర్వు కానిస్టేబుల్ ఎం.హేమ సుందర్ శుక్రవారం అరెస్టు అయిన విషయం విధితమే. క్రైమ్ కేసులో ఆరెస్టు చేసిన సదరు మహిళా ఆర్.ఐ, ఆర్మ్‌డ్ రిజర్వు కానిస్టేబుల్‌ను రిమాండ్‌కు తరలించడం జరిగిందని విశాఖ పోలీస్ శాఖ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం పోలీసు శాఖా క్రమ శిక్షణా చర్యలలో భాగంగా ఇరువురిని సస్పెండ్ చేసినట్టు పేర్కొన్నారు.. నగర పోలీసు శాఖ చట్టప్రకారం తన విధులు నిర్వర్తిస్తుందనీ, కేసులు పరిష్కరించే క్రమంలో అందరితోనూ పారదర్శకంగా వ్యవహరిస్తూ, చట్ట వ్యతిరేక చర్యలు ఎవరు చేపట్టినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా ప్రజలకు నగర పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.



# వైఎస్సార్ ఓ విజనరీ లీడర్.. రాహుల్‌గాంధీ ట్వీట్

**హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నివాళులు అర్పించారు. వైఎస్సాఆర్ దార్శనికత ఉన్న నాయకుడని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైఎస్సార్ చిరస్మరణీయ నేత అని రాహుల్‌గాంధీ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

## థాంక్యూ రాహుల్ సర్: వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

రాహుల్‌గాంధీ చేసిన ట్వీట్‌పై వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రజా సేవ కోసం నిబద్ధతో పనిచేసిన కాంగ్రెస్ నేత వైఎస్సాఆర్ అన్నారు. చివరి క్షణం వరకు ఆయన ప్రజాసేవలోనే గడిపారని, రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. నాడు వైఎస్సాఆర్ అమలు చేసిన పథకాలే, ఈ రోజుకు దేశ వ్యాప్తంగా సంక్షేమ పాలనకు మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయన్నారు. వైఎస్సాఆర్ పట్ల ఎంతో ప్రేమాభిమానాలతో స్పం దించిన రాహుల్ గాంధీకి నా కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సాఆర్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నందుకు దన్యవాదాలు, ఆయనను ఇంకా మీ గుండెల్లో పెట్టుకున్నందుకు థాంక్యూ సర్ అంటూ రాహుల్‌గాంధీకి రీ ట్విట్ చేశారు.

# నాలుగేళ్లలో రూ.1,70,769 కోట్లు ఇస్తే

## రైతుల ఆత్మహత్యలు ఎందుకు పెరిగాయి?

## అప్పుల్లో ఆంధ్రప్రదేశ్: అబద్దాల రేస్ నడుస్తోంది

## టిడిపి సీనియర్ నేత యనమల'

అమరావతి, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి: తండ్రి జయంతిని రైతు దినోత్సవం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటం అకృత్యమని, ఆ ముసుగులో ప్రచారం ఇవ్వటం మరో అరాచకమని శాసనసభ ప్రధాన ప్రతిపక్షనేత, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్‌రెడ్డి ఆడే అబద్ధాలకు అంతేలేదని అన్నారు. దాంతో సరిపెట్టుకోకుండా,మంత్రులతో చెప్పించటం , చివరికి ఉన్నతాధికారులతోనూ అబద్దాలే చెప్పించటం గర్హనీయని అన్నారు.. ఎపిలో అబద్ధాల రేసు నడుస్తోందని, ఈ రేసులో సిఎం జగన్, మంత్రులు, అధికారుల మధ్య పోటీ నడుస్తోందని వ్యాఖ్యానించారు.. రాష్ట్రంలో ఎన్నడూ లేనంత కష్టాల్లో రైతాంగం ఉందని అన్నారు.. పండిన పంటకు ధరలేదని, అమ్మితే ఖతాల్లో డబ్బులు పడని పరిస్థితి అన్నారు.. సకాలంలో మార్కెట్ బీమా రాదని అన్నారు. డ్రిప్ సబ్సిడీ ఎగొట్టారని విమర్శించారు.. ప్రభుత్వ పరంగా రైతులను ఆదుకుంది శూన్యం అని అన్నారు.. గత 4 ఏళ్లలో అప్పుల్లో రైతాంగం కూరుకుపోయిందన్నారు. దేశంలోనే రైతు ఆత్మహత్యల్లో 3వస్థానం , కౌలు **రైతుల ఆత్మహత్యల్లో 2వస్థానం:** ఒక్కో రైతు నెత్తిన రూ.2.75 లక్షల అప్పుమోపారన్నారు. రైతులకేదో ఈ నాలుగేళ్లలో ప్రకటించుకోవటం ఏంటని విమర్శించారు.. నాలుగేళ్లలో రూ,1,70,769 కోట్లు అందిస్తే రైతుల ఆత్మ హత్యలు ఎందుకు పెరిగాయని ప్రశ్నించారు.. అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ రైతులెందుకు కూరుకు పోయారని యలమల ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల్లో అసత్యాలే అని, అధికారులతో చెప్పించేది అసత్యాలే అన్నారు. అది ఫ్యాక్ట్స్ చెక్ కాదన, అబద్దాల కలబోత అని అన్నారు. రైతుల కింత ఊడబోడిస్తే,, ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎందుకింత పతనమైందని ప్రశ్నించారు. పంట ఉత్పాదకత ఎందుకింత దిగజారిందని అన్నారు.. 2017-18లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 167 టన్నులుంటే 2022-23 నాటికి 163.32 లక్షల టన్నులకు పడిపోయిందన్నారు.. 4ఏళ్ల తర్వాత కూడ 4 లక్షల టన్నులు తగ్గిందంటే వైకాపా ప్రభుత్వ వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి వృద్ధిరేటు మైనస్ 2.53 శాతానికి పడిపోయిందన్నారు.. ఎపి సేద్యాన్ని తిరోగమనంలోకి నెట్టిన పాపం వైకాపాదే అన్నారు. వాస్తవాలిలా ఉంటే,. ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగాయని ఎలా చెబుతారనని అన్నారు.కేంద్రం అమలు చేసే రైతాంగ పథకాల అమల్లోకూడ ఘోరంగా ప్రభుత్వం విఫలమైందన్నారు.. ఆర్బీకే, రైతుభరోసా అన్నా వైఫల్యాలే అన్నారు.. ఇంత విఫల సిఎం ఎపి చరిత్రలో చూడనలేదన్నారు. ఫెయిల్యూర్ సిఎంగా దేశంలోనే 17వ స్థానానికి జగన్ పతనం అయ్యారన్నారు.



ఇటీవల సర్వేలే వెల్లడించాయని అన్నారు. హోల్‌సేల ప్రైస్ ఇండెక్స్ కూడ 10 శాతం నుంచి 4 శాతానికి పతనమైందన్నారు. అందుకే రైతులకు గిట్టుబాటు ధరలు అందని దుస్థితి నెలకొందన్నారు. రూ.4వేల కోట్ల స్థిరీకరణ నిధి, రూ.4వేల కోట్ల విపత్తు సహాయ నిధిని ఎగొట్టారని 'ప్రత్తిపాటి' ఆరోపించారు. వాస్తవాలు ఇలా ఉంటే రైతులకేదో ఊడపొడిచామని చెప్పటం జగన్ నయవంచన, నమ్మకద్రోహమే అని అన్నారు. మంత్రులతో తప్పుడు మాటలను సిఎం చెప్పిస్తున్నారని, అది చాలదు అన్నట్టు చివరికి అధికారులతోనూ అసత్యాలను ప్రభుత్వం ఆడిస్తోందని అన్నారు. ఇంతకన్నా దిగజారుడుతనం ఉంటుంధా? అని ప్రశ్నించారు.

# మహిళా సమస్యలపై 40 యేళ్లుగా పోరాటాలు

## ● వచ్చే యేడాది పిఒడబ్ల్యు అర్థ శతాబ్ది వార్షిక ఉత్సవాలు

**హైదరాబాద్ (హిమాయత్‌నగర్‌/ఫాబాద్), జులై 8, ప్రభాతవార్త:** 1974లో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థినుల చొరవతో ఏర్పాటై రూపొందించబడిన అభ్యుదయ మహిళా సంఘం ప్రణాళిక స్ఫూర్తితో ఏర్పడిన ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) 4 సంస్థలుగా విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాల్లో మహిళా సమస్యలపై 4 దశాబ్దాలకుపైగా పోరాటాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల మహిళా మేధావులు, పివోడబ్ల్యు అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటైంది. ఈ సమావేశంలో భావస్వారూప్యత కలిగిన మహిళా సంస్థలన్నీ ఒక తాటిపైకి రావాలని అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేశాయి. ఆ స్ఫూర్తితో వచ్చే యేడాది జూన్ 22న 'పిఒడబ్ల్యు అర్ధ శతాబ్ది వార్షికోత్సవ సభ'ను నిర్వహించాలని నిర్ణయించాయి. అంతేకాకుండా ఈ అర్ధశతాబ్ది ఉత్సవాలను యేడాదిపాటు నిర్వహించాలని నిర్ణయించాయి. ఈ మేరకు శనివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పివోడబ్ల్యూ ప్రతినిధులు వి.సంధ్య, కె.సంధ్య, అంబిక, ఝాన్సీ, కాత్యాయని, స్వరూప, లక్ష్మి, దీప, శిరోమణి తదితరులు మాట్లాడుతూ పివోడబ్ల్యు అర్ధ శతాబ్దం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలలో సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తాయని తెలిపారు. కామన్ సివిల్ కోడ్, ఫాసిజం-మహిళల హక్కుల అణిచివేత, జాతులు తెగల పోరాటాలు-మహిళలపై ప్రభావం, ఆదివాసీ, దళిత, ముస్లిం మహిళల ఉద్యమాలు-సాహిత్యం, లెస్బియన్, గే వివాహాలు- ట్రాన్స్ జెండర్స్ సమస్యలు-మహిళా ఉద్యమాల వైఖరి, నూతన సాంకేతిక అభివృద్ధి-స్త్రీలపై హింస స్వరూప స్వభావాలు, న్యాయ స్థానం తీర్పులు-మహిళా చట్టాల అన్వయింపు, విద్య-కాషాయీకరణ తదితర అంశాలపై సదస్సులు చేపడతామన్నారు. అలాగే అన్ని పివోడబ్ల్యు సంస్థలు కలిసి మహిళల సమస్యలపై కళాకారులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చే యేడాది మార్చి 8న హైదరాబాద్ నగరంలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తాయని వారు తెలిపారు. ఈ ఉత్సవాలు విజయవంతం కోసం ఒక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.




శనివారం ఎన్ఎస్ఎస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పిఒడబ్ల్యు ప్రతినిధులు వి.సంధ్య తదితరులు


## సంక్షేమ పథకాలు అన్నీ మీ ఇంటికే

### ప్రజల వద్దకే పాలన ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్



**అల్లవరం, జులై 7, (ప్రభాతవార్త):** యెంట్రుకోన గ్రామ పంచాయితీ దగ్గర గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధి దారులకు సంభందిత ధృవపత్రాలను అందించడం జరిగింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవానికి ప్రభుత్వం నుండి వస్తున్న అన్ని పథకాలు గడప గడపకి అందించాలని అలాగే ధ్రువపత్రాలు కూడా మీ ఇంటికే వచ్చేలా పరిపాలన సాగిస్తున్న మన అందరి ఆరాధ్య దేవుడు జగన్మోహనరెడ్డిని మనం అందరం గుర్తుపెట్టుకోవాలని ఇలాంటి సంక్షేమ పథకాలు అన్నీ సంక్రమంగా ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం ఇజ్రాయలను సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రజలు ఘనసత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రసాద్, ఎంపీపీ ఇళ్ళ శేషారావు, స్థానిక ఎంపిటిసి లు, గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కన్నీపాముల శ్రీలతరాం బాబు, మాజీ సర్పంచ్‌లు, సచివాలయం కన్వీనర్లు, గృహసార దులు, సచివాలయం సిబ్బంది, వాలెంటీర్స్, వైఎస్ఆర్సీపీ నా యకులు, కార్యకర్తలుఅభిమానులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మహిళ శరీరం నుండి 15 కేజీల కణితి తొలగింపు



**అనపర్తి, జులై 7, (ప్రభాతవార్త):** అనపర్తి సీడీఆర్ ఆసుపత్రిలో వైద్యులు ఒక మహిళ కడుపు పై భాగంలో ఉన్న కణితిని శస్త్ర చికిత్స ద్వారా తొలగించి ఆమెకు స్వాంతన చేకూర్చారు. మండల పరిధిలో గల కొప్పవరం గ్రామానికి చెందిన యం.గంగాదేవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పలు ఆసు పత్రులు తిరిగిన ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో స్థానిక సీడీఆర్ ఆసుపత్రికి వెళ్ళిన ఆమెకు వైద్యులు కర్రి సునీల్ రెడ్డి పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యులు కర్రి సునీల్ రెడ్డి, కర్రి బాంధవి, ఆశా నిర్మల, మత్తు వైద్యురాలు తేజస్వని సహకారంతో శస్త్ర చికిత్స చేసి 15 కేజీల కణితి తొలగించారు. ఈ విధంగా పెరుగుతున్న కణితిని వైద్య పరిభా షలో లిపో డెర్మటో స్కెర్లోసిస్ అంటారని డాక్టర్ కర్రి సునీల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స చేసిన వైద్య బృందానికి రోగి బంధువులు, కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ ఐ అజయ్ బాబుకు ఎస్పీ రివార్డు



**శంఖవరం, జులై 7, (ప్రభాతవార్త):** అన్నవరం ఎస్సై అజయ్ బాబుకు కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు. జిల్లా కేంద్రమైన కాకినాడలో గల ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం రివార్డు అందించారు. జూన్ నెలలో అన్నవరం సత్యదేవ జూనియర్ కళాశాల వెనకగల గృహాల్లో జరిగిన బంగారం చోరీ కేసును 24 గంటల్లో ఛేదించి నందుకు, ఈ రివార్డ్ అందించినట్లు పోలీసు అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ మరక ద్రవ్యాలను అరికట్టేందుకు, ప్రజలను యువ తలోనూ నిత్యం అవగాహన సదస్సు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ చేతులు మీదుగా రివార్డ్ అందుకున్న అజయ్ బాబును పెద్దాపురం డిఎస్పి లతా కుమారి ప్రత్తిపాడు సిఐతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు అభినందించారు.

GOVERNMENT OP PUDUCHERRY
YANAM DIVISION
PUBLIC WORKS DEPARTMENT

No. 268/PW/EE/DB/YNM/2023-24. Yanam, date 07-07-2023

PRESS NOTICE FOR E-TENDER

On behalf of the President of India, tenders are invited through e-tendering by the Executive Engineer, Public Works Department, Yanam for 02 Nos. of Civil works for Tender No.60, 61/EEY/2023-24 from the contractors/firms, who are having valid ikey and Digital Signature Certificate and registered in Puducherry State, PWD by verifying the tender is assigned for each work fromn website https://pudutenders.gov.in

1) Tenders can be downloaded from 10-07-2023 at 10.00 A.M. onwards.
2) The date and time of receipt of tenders on or before 19-07-2023 upto 4.00 P.M.

Further details can be seen at e-Procurement website https://pudutenders.gov.in from 10-07-2023 at 10.00 A.M. onwards and may contact Public works Department, Yanam during office hours.

Sd/- EXECUTIVE ENGINEER
YANAM DIVISION
P.W.D. YANAM

## జగనన్న సురక్షతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



**ఆలమూరు, జులై 7, (ప్రభాతవార్త):** గత ప్రభుత్వాల్లో చేయునటువంటి సేవలను వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి వద్దకే చేరే విధంగా ప్రజారంజకంగా పరిపాలన చేస్తున్నారని, మండల జగనన్న సురక్ష పర్యవేక్షకులు తమ్మన శ్రీనివాసు, నామాల శ్రీనివాసు తెలిపారు. ఆలమూరు మండలం గుమ్మిలేరు, మోదు కూరు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంపై వాలంటీర్లు, సచి వాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం అనుసంధానంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే నానా అవస్థలు పడే వారిని ఈ లోటును గమనించిన ముఖ్యమంత్రి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. వీటి వలన స్థానిక ప్రజానీకానికి సంతృప్తికరమైన సేవలు అందుతున్నాయని, జగనన్న సురక్షతో మరిన్ని సేవలు ఇంటి వద్దకే అందుతున్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తమకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందడానికి వీలుగా జగనన్న సురక్ష కార్యక్రమం దోహత పడుతుందని తెలిపారు. సుస్థిర పాలన అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిలో ప్రతిష్టాత్మ కమైనది జగనన్నకు చెబుదాం అనుసంధానంగా జగనన్న సురక్ష కార్యక్రమం ఒకటన్నారు. జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయా త్రలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా తనదైన శైలిలో మేనిఫెస్టోను తీసుకుని వచ్చి ప్రణాళిక బద్ధంగా అమలుపరచుతున్నారన్నారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న ఈ విధానం దేశం మొత్తం గ్రహి స్తుంది అన్నారు. గతంలో ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసేవారిని, అవి ఆశించిన స్థాయిలో అమలు జరగలేద న్నారు. సచివాలయ వ్యవస్థకు తోడుగా వాలంటరీ వ్యవస్థను తీసు కుని వచ్చి లబ్ధిదారులతో మమేకమై సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరే విధంగా గ్రామ కమిటీలు నేరుగా ఇంటింటికి వెళ్లి వారికి కావలసిన అవసరమైన ధ్రువపత్రాలు అందే విధంగా మీరందరూ కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లి రాజు, పంచాయతీ కార్యదర్శి ఎం మోక్షంజలి, మోదుకూరు సర్పంచ్ పెంటపాటి శ్యామల, ఎంపీటీసీ సునీత, ఆయా గ్రామాల వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ల తప్పులు ఇతర సమస్యల పట్ల క్షుణ్ణంగా పరిశీలించండి

### ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు కాకినాడ జిల్లా బి.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**ప్రత్తిపాడు, జులై 7, (ప్రభాతవార్త):** ప్రత్తిపాడు నియోజకవర్గం లో ఓటర్లు తప్పులు ఇతర సమస్యల పట్ల క్షుణ్ణంగా పరిశీలించండి అని ఎలక్టో రల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు కాకినాడ జిల్లా బి.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి బిఎల్వోలు పంచాయతీ కార్యదర్శులకు రెవెన్యూ సిబ్బందికి పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఓటర్ల ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.సి. కార్పొరేషన్, కాకినాడ. ఓటర్ల జాబితా పర్యవేక్షకులు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి శుక్రవారం ఓటర్ల జాబితా పర్యవేక్షణలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని, ప్రత్తిపాడు మండలంలో గల ప్రత్తిపాడు గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో మరియు పంచాయతీ సెక్రెటరీలతో మీటింగ్ పెట్టడం జరిగింది. బూత్ లెవెల్ అధికారులకు పలు సూచనలు చేసినారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి తప్పనిసరిగా తన పోలింగ్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఇంటిని తప్పనిసరిగా సంద ర్శించి ఓటర్ల జాబితాలోని పేర్లు ఏ విధంగా ఉన్నాయి, కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ కిందకి వస్తున్నారా లేదా వలస వెళ్లిన ఓటర్లు ఎవరైనా ఉన్నారా, అదేవిధంగా చనిపోయిన ఓటర్లు ఉన్నారా అని పరిశీలించి ఎటువంటి తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలని సూచనలు చేసినారు. ప్రతి బూత్ లెవల్ అధికారి ప్రతి ఇంటిని రెండుసార్లు సందర్శించి కొత్త ఓటర్లను మరియు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించినారు. ప్రతి బూత్ లెవెల్



అధికారి దగ్గర తప్పనిసరిగా అన్ని రకాలైన ఎలక్షన్కు సంబంధించిన ఫారములు 6,7,8, తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆదేశించినారు. ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహించినప్పుడు బూత్ లెవెల్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని చెప్పారు. ఓటర్ల నమోదు కోసం కాలేజీలు మరియు ఉన్నత విద్యాసంస్థల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాల నిర్వహణ ద్వారా 100% ఓటర్లను నమోదు చేయవచ్చని అవగాహన కల్పించినారు. వలస వెళ్లిపోయిన మరియు చనిపోయిన ఓటర్ల తొలగింపు విషయంలో ఎన్నికల సంఘం నిబంధన పాటించాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు తహసిల్దార్ పిండి వీర వెంకట గోపాలకృష్ణ, ప్రత్తిపాడు మండల అభివృద్ధి అధికారి ఎం వి ఆర్ కుమార్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ పుణ్యవతి, గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కే.వెంకటేశ్వరరావు, ఇన్చార్జి ఇఒపిఆర్డి ద్విభాష్యం శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు విలేజ్ రెవెన్యూ అధికారులు మండలం లో బూత్ లెవెల్ అధికారులు (బిఎల్వోలు) తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల కోసం జల్లెడ పడుతున్నాం : ఎమ్మెల్యే తలారి



**గోపాలపురం, జులై 7, (ప్రభాతవార్త):** ప్రజా సమస్యల కోసం గ్రామాల్లో జల్లెడ పడుతున్నామని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని గంగోలు, జగన్నాధపురం గ్రామాలలో శుక్రవారం జగనన్న సురక్షా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. వర్గాలకు, పార్టీలకు, కులమతాలకు అతీతంగా అందరి సమస్యలు పరిష్కరించడం కోసం సీఎం జగన్ కంకణం కట్టుకున్నారని, అందులో భాగంగానే ఎవరికి ఏ సమస్యలున్న పరిష్కరించడానికి వాలంటీర్లు, సచివాలయ ఉ ద్యోగులు విస్తృతంగా తిరుగుతున్నారని తెలిపారు. ఏవైనా సమస్య లుంటే ఈ జగనన్న సురక్షలో పూర్తి స్థాయిలో సత్వరమే పరిష్కరిం చడం జరుగుతుందన్నారు. సీఎం జగన్ ప్రవేశ పెట్టిన నవరత్నాలే కాకుండా అదనంగా మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ఎంతో సమర్థవంతంగా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహాన్ రెడ్డి అని అన్నారు. 99 శాతం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చారని ప్రస్తుతం అర్హులైన వారందరికి గృహాలు కూడా మంజూరు చేసి నూరు శాతం హామీలను నెరవేర్చారని ఎమ్మెల్యే తలారన్నారు. గతంలో తాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం ద్వారా ఇంటింటికి వెళ్ళినప్పుడు పలు సమస్యలు తన దృష్టికి తీసుకొచ్చారని వాటన్నిటితో పాటు మిగిలిన సమస్యలు ఏమైనా ఉంటే ఈ సురక్ష పథకంలో పరిష్కరించడం జక్రుగుతుందని చెప్పారు. ఎవరికి ఏ సమస్య ఉండకూడదనే లక్ష్యంతో సమస్యల కోసం ప్రజల్లోకి, ప్రజాప్రతినిధులను, ఉద్యోగులను పంపుతున్న దమ్ముగల సీఎం జగన్ అని ఆయన ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు, కౌలు రైతుల కార్డులు, సర్టిఫికెట్లు లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా జగన్నాధపు రంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ ఉం డవల్లి సత్యనారాయణ, జడ్పిటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, స్పెషల్ ఆఫీసర్ సత్యగోవింద్, వైస్ ఎంపీపీ నారాయణమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, మాజీ అధ్యక్షుడు ఏస్కె ఖాదర్ వలి, వంగా మురళి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సంక్షేమం

**యు.కొత్తపల్లి, జూలై 7 (ప్రభాతవార్త) :** అన్ని వర్గాలకు సంక్షేమం పారదర్శకంగా అందుతుందని జెడ్పిటిసి గుబ్బల తులసి కుమార్, మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్ అన్నారు. మండ లంలోని గోర్స, ఉప్పాడ సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి వారి అర్హతను బట్టి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అందించే ప్రతి సంక్షేమ పథకము లబ్ధిదారులకు నేరుగా అందుతుందన్నారు. అర్హత ఉండి ఎప్పటి వరకు సంక్షేమ పథకాలు వర్తించని వారిని నేరుగా గుర్తించడానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిం చింది అన్నారు. వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమాల్లో గోర్స సర్పంచ్ రొంగల వీరబాబు, మండల ప్రత్యేక అధికారి పుష్పామణి, ఎంపీడీవో




అబ్రహం లింకన్, తహసిల్దార్ జి వి ఎస్ ప్రసాద్, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటియాజమాన్యంపై రైతులకు అవగాహన




**గోపాలపురం, జులై 7, (ప్రభాతవార్త):** గోపాలపురం మండలంలోని భీమోలు గ్రామంలో శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచ్ అన్నెపు వెంకటలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భూగర్భ జలశాఖ ఉపసంచాలకులు వై.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. రైతులకు నీటి యాజ మాన్యంపై పలు సూచనలు, సలహాలు తెలియజేసారు. సాగునీటి నిర్వాహణపై రైతులకు అవగాహనా కల్పించారు. నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవడం ద్వారా అధిక దిగుబ డులు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు అభివృద్ధి అధికారి సుబ్బరాయ శాస్త్రి, ఆ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఎంపీ నూతన అధ్యక్షుడిగా వినోద్



**కోరుకొండ, జులై 7, (ప్రభాతవార్త):** కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్) కోరుకొండ మండల నూతన పి.ఎం.పి అధ్య క్షుడిగా కుంచే రామకృష్ణ (వినోద్) ఎన్నికయ్యారు. శుక్రవారం రాజమండ్రి సత్య కిడ్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కన్వీనర్ గంగుమళ్ళ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నూతన కమిటీ అధ్యక్షులుగా కుంచే రామకృష్ణ(వినోద్), నూతన కార్యదర్శిగా సూరిశెట్టి భాస్కర్, నూతన కోశాధికారిగా భాగవతుల శివ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గంగుమళ్ళ మాట్లాడుతూ ప్రతి పీఎంపీ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలలో విరివిగా పాల్గొని సేవలందించి సంఘానికి మంచి పేరు తేవాలని కోరారు. తొలుతగా ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ ఎన్ సత్య ప్రసాద్ కిడ్నీలో వచ్చే రాళ్ళను ఎలా గుర్తించాలో, ఏ విధమైన ప్రథమ చికత్సలందించాలో తెలిపారు, డాక్టర్ నక్కా సుధాకర్ నూతన వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవాలని, సరైన సమయంలో వ్యాధిని నిర్ధారణ చేయడం త్వరతిగతిన వైద్య సేవలందేలా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ బళ్ళా శ్రీని వాసరావు, కణుపూర్ శ్రీనివాస్, పీవీవీ ప్రసాద్, టి వెంకటే శ్వరరావులతో పాటు సభ్యులు హాజరయ్యారు. అనంతరం వైద్యులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

## శాకంబరీగా దర్శనమిచ్చిన దుర్గా మీనాక్షి




**శంఖవరం, జులై 7, (ప్రభాతవార్త):** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దుర్గా మీనాక్షి అమ్మవారు శాకంబరీగా భక్తులకు దర్శనం ఇచ్చారు ఆషాడ మాసం పురస్కరించుకొని అమ్మవారిని వివిధ రకాల కూరగా యలు పండ్లు తో సుందరంగా అలంకరించడంతో అమ్మవారు దేదీప్యమానింగా వెలుగొంది భక్తులకు దర్శనమిచ్చారు. అదేవి ధంగా శుక్రవారం కలిసి రావడంతో భారీ ఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు కత్తిపూడి సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ సీతంపేట సర్పంచ్ తోట నాగజ్యోతి ఆలయ కమిటీ సభ్యులు తులసి దుర్గరాజు దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి శివ ఓరుగంటి వీర వెంకట సత్యనారాయణ (పూసలు) రావురీ వెంకటేశ్వరరావు రామిశెట్టి వీరబాబు కోదండ రాము సత్యంతో పాటు పలువురు అమ్మవారినీ దర్శించుకు న్నారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుండి మహిళలు భక్తులు భారీ సంఖ్యలు తరలివచ్చి అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు, పూసలు ప్రసాద వితరణ గావించారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం జులై 8 2023


# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**కాకినాడ రూరల్, జూలై 7,(ప్రభాతవార్త):** రమణయ్యపేట ఎమ్మెల్యే కన్నబాబు క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన 21 లక్ష రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కన్నబాబు చేతుల మీదుగా అందజేశారు. కాకినాడ రూరల్ నియోజకవర్గానికి చెందిన కరప,కాకినాడ రూరల్ మండలాల్లోని వివిధ ప్రమాదాల వలన చికిత్స పొందిన వారికి, మరణించిన వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ప్రతి పేదవానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటూ వారి కుటుంబాలను ఆర్థికంగా భరోసా ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యాళ్ళ సుబ్బారావు, ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, వైసిపి నాయకులు పుల్ల చందు, కోటేశ్వరరావు, నాని తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా టిడిపి పాలనలోనే సాధ్యం

## -నగర టిడిపిలో ఉత్సాహం నింపిన భవిష్యత్తుకు గ్యారంటీ సభ
## - అక్రమ కేసులన్నీ ఎత్తివేస్తాం - ఇడుపులపాయ బంకర్లోనే జగన్ అక్రమ సొమ్ము






**కాకినాడ సిటీ, జులై 7, (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం సమాంతరంగా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం టిడిపి నాయకులపై అక్రమ కేసులను బనాయిస్తుందని టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం కాకినాడ నగర టిడిపి ఆధ్వర్యంలో మీ భవిష్యత్ మా గ్యారంటీ సభను సాంబమూర్తి నగర్లో క ఫంక్షన్ హాల్లో కాకినాడ సిటీ టిడిపి ఇన్చార్జ్ వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వ పాలన తీరును అక్కడికి హాజరైన నాయకులు తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. అధిక ధరలు, అవినీతి, అక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని మాఫియా హబ్‌గా వైసిపి ప్రభుత్వం చేసిందన్నారు. జగన్ సలహాలు దారులను పెట్టుకొని ప్రభుత్వ సొమ్మును వృధా చేస్తున్నారని వారు ఏనాడైనా సమావేశంను నిర్వహించి ప్రజల గురించి, సమస్యల గురించి చర్చించిన సందర్భాలు లేవన్నారు. సలహాదారుల వల్ల 21 వేలు కోట్లు దుబారా ఖర్చు అవుతుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆ దుబారా ఖర్చు తగ్గిస్తామన్నారు. నిత్యవసర వస్తువుల పెంపు వల్ల 13 వేల కోట్ల రూపాయలు ప్రజలపై అధిక ధరల భారం పడిందన్నారు. వైకాపా పాలనలో సీఎం జగన్ అనునుయాల దగ్గర అక్రమ సొమ్ము ఉందన్నారు. ఒకనాడు ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న కాకినాడ రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించిందని ఇవాళ గంజాయి, డ్రగ్స్, బియ్యం, భూకబ్జాలు వంటి వాటిలో కాకినాడకు పేరు దక్కిందన్నారు. సభా కార్యక్రమానికి ముందు ఇంద్ర పాలెం జంక్షన్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సభా ప్రాంగణం వరకు ర్యాలీగా వెళ్లారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యనమల రామకృష్ణుడు, చిక్కాల రామచంద్రరావు, నిమ్మకా యల రాజప్ప, జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్, పిల్లి అనం తలక్ష్మి, గొల్లపల్లి సూర్రావు, అయితాబత్తుల ఆనందరావు, దాట్ల బుచ్చిబాబు, సరిపెల్ల రాజేష్, వివై దాసు, మోకా ఆనంద్ సాగర్, ఎండి తాజుద్దీన్, ఎవిడి మెంటారావు, మల్లిపూడి వీరు, కటకంశెట్టి బాబి, కొల్లాబత్తుల అప్పారావు, నల్లమిల్లి వీర్రెడ్డి, మందాల గంగ సూర్యనారాయణ, అంబటి చిన్నా, ఒమ్మి బాలాజీ, బోళ్ల కృష్ణమోహన్, పేరాబత్తుల రాజశేఖర్, నరసిం హదేవర విశ్వనాథం, తుమ్మల రమేష్, తుమ్మల సునీత, మీసాల సునీత, కలగ శివరాణి, మల్లిపూడి దీపిక, ఉండవల్లి వీర్రాజు, నాగిడి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో శాకాంబరిగా కనకదుర్గ అమ్మవారు



**కొత్తపేట, జులై 7, (ప్రభాతవార్త):** కొత్తపేట మారుతీ సెంటర్‌లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారు శుక్రవారం శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు పుల్లేటికుర్తి కృష్ణ శర్మ, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వివిధ రకాల కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్‌తో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# యానాంలో చాపకింద నీరులా గంజాయి విక్రయాలు

**యానాం, జులై 7, (ప్రభాతవార్త):** యానాంలో చాపకింద నీరులా గంజాయి విక్రయాలు సాగుతున్నాయి. కొంతమంది ఇతర ప్రాంతాల నుంచి గంజాయి తీసుకొచ్చి గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో యానాం ప్రాంతంలో కొంతమంది యువకులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. పోలీస్ శాఖ గంజాయి విక్రయాల కట్టడికి ఒక ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతు న్నారు. పోలీసులు కొంతమందిని పట్టుకుంటున్నా గంజాయిని విక్రయాలను పూర్తిస్థాయిలో నిరోధించే పరిస్థితి కనిపించడం లేదు. యువకులు గంజాయికి అలవాటు పడుతుండటంతో ఇంట్లో తల్లిదండ్రులు కూడా ఆందోళన చెంది పిల్లలను గంజాయి అలవాటు మంచిది కాదని వారిస్తున్నారు. పరిస్థితిని ఎవరికి చెప్పుకోలేక మానసిక వేదన అనుభవిస్తున్నారు. ఇటీవల యానాంలోని ఒక గ్రామంలో ఒక యువకుడు తల్లిదండ్రులని కొట్టడంతో ఇంట్లో గొడవలు చూసి మరో యువకుడు చీమల ముందు తాగిన ఘటనలు కూడా ఉన్నాయి. గంజాయి విక్రయాలు జరగకుండా పోలీసులు వీరిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్యాస్ పైపులైన్ లోపాలను ఎప్పటికప్పుడు సరిచేయాలి : కలెక్టర్ హిమాన్షు శుక్లా



**అమలాపురం కలెక్టరేట్, జులై 7, (ప్రభాతవార్త):** ఆయిల్, గ్యాస్ నిక్షేపాలు రోడ్డు రవాణా, పైప్ లైన్ సరఫరా వలన స్థానిక ప్రజానీకానికి ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా పైపులైన్ ఆడిట్‌లో గమనించిన లోపాలను ఎప్పటికప్పుడు సరిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చమురు సహజ వాయువుల తరలింపు సంస్థలను ఆదేశించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం చమురు సహజ వాయువుల సంస్థ ప్రతినిధులతో అత్యవసర ప్రణాళిక సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శుక్లా మాట్లాడుతూ చమురు సహజవాయువుల సంస్థల ప్రతినిధులు ఎప్పటికప్పుడు పైపులైన్‌లను మూడో పార్టీ ఆడిట్ నిర్వహించి గుర్తించిన లోపాలను ఎప్పటికప్పుడు సరిదిద్ది స్థానిక ప్రజలలో ఉన్న అపనమ్మకాన్ని తొలగించాలని సూచించారు. గత 40 సంవత్సరాలుగా వేసిన పైపులైన్లలను తరచుగా లీకులకు గురికావడంతో స్థానిక ప్రజానీకం భయాందోళన చెందడం జరుగుతుందని, వీటిపై రిలయన్స్ ఓఎన్జిసి గెయిల్ కంపెనీ చమురు సంస్థల నిర్లక్ష్యం మూలంగా ప్రజలకు ప్రాణాపాయం జరిగితే క్రిమినల్ కేసులు బనాయించడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. కంపెనీల ప్రతినిధులు ఎప్పటికప్పుడు పైపులైను రవాణా వ్యవస్థల స్థితిగతులపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించి భవిష్యత్తులో ప్రమాదాలకు తావు లేకుండా శాశ్వత ప్రాతిపదికన నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 17 చమురు సహజవాయువు సంబంధిత ప్రాంతాలు ఉన్నాయని, అదేవిధంగా రావులపాలెం మండలం ఈతకోటలో నాగార్జున కెమికల్స్ ఫ్యాక్టరీ వల్ల కూడా వెలువడే హానికారక రసాయనాలు వల్ల పర్యావరణం మానవ మనుగడకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. కోనసీమ జిల్లాకు సంబంధించి ఒక ఆఫ్ సైట్ ప్లాన్ ఉండాలని కలెక్టర్ శుక్లా చమురు సంస్థలకు సూచించారు. అవాంఛనీయ సంఘటన చోటు చేసుకున్నప్పుడు త్వరగా స్పందించే అత్యవసర స్పందన వ్యవస్థలు ఉండాలని ప్రతినిధులను కోరారు. అన్ని చమురు సంస్థలకు ఎమర్జెన్సీ ప్లానింగ్ అనేది తప్పనిసరిగా ఉండాలన్నారు. జిల్లాలో గెయిల్ సంస్థ 430 కిలోమీటర్ల మేర పైప్లైన్ ద్వారా గ్యాస్ ను సరఫరా చేస్తుందని, అదేవిధంగా ఓఎన్జిసి కూడా 120 కిలోమీటర్లు, రిలయన్స్ 36 కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిర్వహిస్తుందని కలెక్టర్ శుక్లా తెలిపారు. జిల్లా సంక్షేమ సమితి(జిల్లా క్రైసిస్ గ్రూపు) ఫంక్షనింగు కెమికల్ ఎమర్జెన్సీ పరిస్థితులపై డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాధాకృష్ణ స్పందన కార్యక్రమాలు అమలు విధి విధానాలపై గ్రూప్ సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారి మురళీకృష్ణ, చమురు సహజ వాయువుల ప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# జేపలల్వోలు జూలై 21 నుంచి ఇంటింటి సర్వే చేపట్టనున్నారు : కలెక్టర్ మాధవీలత




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 7, (ప్రభాతవార్త):** జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా మార్పులు చేర్పులు లకు సంబంధించి బూత్ స్థాయి అధికారులు జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు వివరాలు సేకరణకు ఇంటింటికి వెళ్లి సేకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో చేర్పికలు, తొలగింపులు, ఎలక్టరోల్ శుద్దీకరణ, కొత్తగా యువ ఓటర్లు నమోదు, ఫిర్యాదులు, తదితర అంశాలపై నియోజక వర్గ ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల చేర్పిక ఫామ్ 6 ద్వారా, మరణించిన వారి వివరాలు ఫార్మ్ 7 ద్వారా తొలగించడం కోసం ఇంటింటి సర్వే కోసం బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ వో) క్షేత్ర స్థాయి లో పర్యటించడం జరుగుతుందని అన్నారు. ఆ క్రమంలో సేకరించి డేటా ఎంట్రీ విషయంలో ఎన్నికల నమోదు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు వ్యక్తిగత పర్యవేక్షణ బాధ్యతలను చేపట్టాలని స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు కోసం వస్తున్న దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరించడం, పరిష్కరించడం చేయాలన్నారు. కొత్తగా యువ ఓటర్లు నమోదు కోసం 18-19 మధ్య వయస్సు ఉన్న వారిని, 17 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి ప్రతి మూడు నెలల కు ముందస్తుగా ఫారం 6 ను తీసుకోవడం జరగాలని కలెక్టర్ మాధవీలత తెలిపారు. ప్రత్యేక సారాంశ సవరణ 2024 ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి బూత్ స్థాయి అధికారుల వరకు దశల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

(మిగతా 6వ పేజీలో)

# బాలికలతో పాద పూజ చేయించుకున్న ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోండి

## జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కి పిర్యాదు చేసిన నల్లమిల్లి

**అనపర్తి, జులై 7, (ప్రభాతవార్త):** ఇటీవల బాలికలతో పాద పూజ చేయించుకున్న అనపర్తి ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కి పిర్యాదు చేసినట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. అనపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం అయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పూర్వపు రాచరి కపు వ్యవస్థలో రాజులు కూడా ఇటువంటి చర్యలకు పాల్పడే వారు కాదని, ఆ రోజులలో మఠాధిపతులు, పిఠాధిపతులు లేదా పెద్ద పెద్ద పూజ్యగురువులు ఉంటే వాళ్ళకు రాజులు ఆ విధమైన మర్యాదలు చేసేవారన్నారు. కానీ అనపర్తి నియోజకవర్గంలో ఒక కొత్త దేవుడు ఉద్భవించి పాద పూజలు చేయించుకుని ఒక అవధూత లేక ఒక దైవాంశ సంభూతుడులాగా ఒక నడిచే దేవుడిలాగా భావిస్తున్నారని విమర్శించారు. బాలికలను ఈ విధమైన కార్యక్రమాలకు ఉపయోగించడం అనేది చట్ట ప్రకారంగా చాలా నేరమని, వివిధ సందర్భాలలో రాజ్యాంగాన్ని పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేయడం జరిగిందన్నారు. పాద పూజ జరగడం అక్కడ మహిళలు, బాలికలు ఆ



కార్యక్రమంలో భాగస్వాములు కావడం, అదే విధంగా కొంత మంది మహిళలు ఈ కొత్త దేవుడి కాళ్ళపైన పువ్వులు చల్లడం ఇలాంటి చేష్టలు వల్ల ఎమ్మెల్యే ప్రవర్తించిన విధానం చాలా గర్హనీయమన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి చేసిన పనులను తాము నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్‌కు పిర్యాదు చేసినట్టు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను,తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# జవాబుదారీతనంతో కూడిన పౌర సేవలు

**ఆలమూరు, జులై 07, (ప్రభాత వార్త):** రాష్ట్రంలో అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇంటింటి సర్వే ద్వారా అందవలసి ఉన్న సేవలు గుర్తించి అర్హత కలిగిన వారికి నేడు వాటిని అందించడం జరుగుతోందని తాసిల్దార్ ఐపి శెట్టి, ఎంపీడీవో జాన్ లింకన్ అన్నారు. ఆలమూరు మండలం చొప్పెల్ల ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, సర్పంచ్ దంగేటి చంద్రకళ, చింతలూరు సర్పంచ్ మార్గాన్ని కరుణశ్రీ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికార యంత్రాంగం పాల్గొని ధ్రువపత్రాలు అందచేశారు. ప్రజల సమయం వృధా కాకుండా ఇంటి వద్దనే పౌర సేవలు అందించే దిశలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలోనూ, సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని, ప్రజలకు సేవ చేయడానికి ఎటువంటి సర్వీస్ ఛార్జీ లేకుండా 11 రకాల సేవలను ఎటువంటి లంచాలకు తావులేకుండా ప్రజలకు మంచి సేవలు అందించడమే లక్ష్యంగా ప్రజల ముంగిటికే అందిస్తున్నామని అన్నారు. చొప్పెల్ల గ్రామ పరిధిలో సుమారు 1600 దరఖాస్తులు



రాగా, చింతలూరు గ్రామంలో 1050 దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు తోరాట సీతామహాలక్ష్మి, నామాల శ్రీనివాసు, యనమదల నాగేశ్వరరావు, దియ్యన పెద్దకాపు, నేలపూడి రత్నకుమారి, మన్యం వీరబాబు, జాంప్రోలు మాణిక్యం, డిప్యూటీ తాసిల్దార్ జానకి రాఘవ, వ్యవసాయ అధికారిని సోమిరెడ్డి లక్ష్మీ లావణ్య, ఈఓపిఆర్డి రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఎం శ్యామసుందరం, వెంకటరెడ్డి, వీఆర్వోలు సిహెచ్ సూర్యనారాయణమూర్తి, కే శేఖర్, పలువురు అధికార యంత్రాంగంతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం




**కాట్రేనికోన, జులై 7, (ప్రభాతవార్త):** వర్షాకాలంలో వ్యాధులు బారిన పడకుండా ఉండేందుకు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాట్రేనికోన పిహెచ్సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ శ్రీహరి తెలియజేశారు. స్థానిక సిద్ధార్థ డిగ్రీ కళాశాలనందు విద్యార్థులకు కీటక జనిత వ్యాధులయిన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు మొదలైనవి దోమల ద్వారా వ్యాపిస్తాయని వీటి నివారణకు గాను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జూలై 2023 యాంటీ డెంగ్యూ మంత్ లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఎల్పిడిసి లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెన్లో భాగంగా శరీరంపై స్పర్శ లేని మచ్చలు కలిగి ఉన్న వాటిని సస్పెక్టెడ్ కేసుగా గుర్తించి స్థానిక పిహెచ్సి కి పంపించవలసిందిగా విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగరాజు, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్త దుర్గ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతపై డ్రై డే ఫ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం లిఖిత, డాక్టర్ పి నీలిమ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సఖినేటిపల్లిలో షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ



**సఖినేటిపల్లి, జులై 7, (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన సఖినేటిపల్లి ముత్యాలమ్మ గుడి వద్ద ప్రొడక్షన్ నెంబర్ 3 బ్యానర్పై కృష్ణ లైటింగ్ అండ్ సౌండ్ సిస్టం నాయుడు బాబి నిర్మాణ సారధ్యంలో నేటి సమాజంలో భార్య పాత్రపై షార్ట్ ఫిలింని దర్శకుడు కోరాడ సాయి తెరకెక్కించారు. త్వరలో అన్ని యూట్యూబ్ ప్లాట్ఫాములపై ఈ షార్ట్ ఫిలింని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనికి కెమెరామెన్గా శ్రీను, అసిస్టెంట్ డైరెక్టర్గా దేవ శ్యాం సుందరం పనిచేశారు. మోరం నాయుడు, శిరినీడి వెంకట్రావు, నల్లి నిర్మల్ రాజు, నల్లి డేవిడ్, మెండు నారాయణమూర్తి, రేష్మ, రమ్య తదితరులు దీనిలో నటించారు. నాయుడు, నాగ భాస్కర్, చైతన్య, కృష్ణ, కదలి రాంబాబు తదితరులు ఈ చిత్రీకరణకు సహకరించారు.

## శాకంబరీదేవి ఊరేగింపులో బత్తుల



**సీతానగరం, జులై 7, (ప్రభాతవార్త):** మండలంలో రఘుదేవపురం గ్రామంలో శాకంబరీ దేవి అమ్మవారి ఉత్సవాలలో జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఆషాడ మాసం సందర్భంగా శాకాంబరీ దేవిని పలు రకాల కూరగాయలు పళ్ళతో అలంకరించారు. రఘుదేవపురం బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన అమ్మవారి ఊరేగింపులో గ్రామ ఆడపడుచులు అంతా చీరసారే పసుపు కుంకుమలతో అమ్మవారిని పల్లకిలో ఊరేగించగా బత్తుల వెంకటలక్ష్మి ఊరేగింపులో పాల్గొన్నారు. బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆషాడం సందర్భంగా ప్రత్యేకంగా జరిగే ఈ శాకంబరీ దేవి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆలయ ధర్మకర్త కాంద్రు నాగేశ్వరరావు, మట్ట వెంకటేశ్వరరావు, నాగారపు సత్తిబాబు, గడగొట్టి ప్రశాంత్ కుమార్, అడపా లోకేష్, కర్రీ మనోహర్ జనసేన పార్టీ సైనికులు వీర మహిళలు వనుము వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 12న పి.గన్నవరం నియోజకవర్గంలో టిడిపి బస్సు యాత్ర



**పి.గన్నవరం, జులై 7, (ప్రభాతవార్త):** నియోజకవర్గంలో ఈ నెల 12వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రను నిర్వహించనున్నట్లు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ గంటి హరీష్ మాధుర్ తెలిపారు. ఈ మేరకు పి.గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో మండలంలోని వాడ్రేవుపల్లి గ్రామంలో ఆయన భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర నిర్వహణపై చర్చించారు. వాడ్రేవుపల్లి గ్రామంలోని కమ్మ కళ్యాణ మండపాన్ని బస్సు యాత్ర సందర్భంగా బహిరంగ సభ నిర్వహించేందుకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్, టిడిపి మండల అధ్యక్షుడు తోలేటి సత్తిబాబు, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రకు విశేష స్పందన : గొల్లపల్లి



**మల్కిపురం, జులై 7, (ప్రభాతవార్త):** భవిష్యత్తు గ్యారెంటీ కార్యమానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యరావు అన్నారు. గుడిమెల్లంక గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ అద్యక్షులు చెల్లింగి సత్యనారాయణ ఇంటివద్ద అడబాల యుగంధర్ అద్యక్షతన జరిగిన సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా అయిదు జోన్లలో జరుగుతున్న భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని అన్నారు. వైస్సార్సీపీ పాలన లో రాష్ట్ర ప్రజలు నిరాశ, నిస్పృహతో ఉన్నారని అందుకే భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రకు మంచి స్పందన లభిస్తుందని అన్నారు. బస్సు యాత్ర చేస్తున్న టీడీపీ నాయకులకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని, మహిళలు హారతులతో స్వాగతం పలుకుతున్నారని అన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వినతిపత్రం రూపంలో నాయకులకు అందజేయవచ్చు అన్నారు. రాజోలు నియోజకవర్గంలో జులై 13వ తేదీన జరగబోవు బస్సు యాత్రను విజయవంతం చెయ్యాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముప్పర్తి నాని, రాపాక నవరత్నం, తాడి సత్యనారాయణ, రాపాక ఆనంద కుమార్, కోళ్ల జయకృష్ణ, కట్టా వెంకటరమణ, జంపన సత్యనారాయణ రాజు, పిండి సత్యనారాయణ, బందెల పద్మ, చెల్లుబోయిన హెలీనా హరికృష్ణ, కడలి నాగేశ్వరరావు, అల్లూరు మోహన్ రాజు, గొల్ల శ్యామ్, రాపాక సత్యనారాయణ, చెల్లింగి జగన్, గంటా రాజారావు, కాండ్రేగుల వెంకటేశ్వర్లు, పెచ్చెట్టి తాతయ్య, యాండ్ర పెద్దిరాజు, చెల్లుబోయిన గణేశ్వరరావు, గుబ్బల లక్ష్మణరావు, ముత్యాల త్రినాధరావు, కెవివి. సత్యనారాయణ, ప్రభాకర్ కట్టా బాబులు, దేవ నరేష్, తాడి సురేష్, కట్టా సత్తిపండు, నల్లి బాబురావు, చింతా బాపూజీ, కట్టా వాసు, మైనం వెంకటస్వామి, చవ్వాకుల వెంకటరత్నం, దొడ్డా ఏడుకొండలు, దొడ్డా బాబులు, అనిశెట్టి అంజి, పిల్లి జయప్రకాష్, కట్టా తరుణ్, చిక్కా నాగేశ్వరరావు, గుత్తుల ఉమా, తాడి రాము, ఒగ్గు నాని, పితాని సూరిబాబు, కట్ట భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో గదీర్ వేడుకలు ఊరేగింపు

**మామిడికుదురు, జులై 7, (ప్రభాతవార్త):** మామిడికుదురు మండలం, నగరం గ్రామంలో షియా ముస్లింలకు చెందిన విద్యార్థులు గదీర్ పండుగ సందర్భంగా ప్రభుత్వ షియా ఖాజీ మౌలానా సయ్యద్ అబ్బాస్ బాఖరి ఆధ్వర్యంలో మంజిలే కర్బలా నుండి బార్గాహే పన్జేషా విలాయత్ వరకు ఆనందోత్సాహాలతో ఊరేగింపు జరిపారు. మౌలానా అబ్బాస్ బాఖరి పిల్లలను ఉద్దేశించి గదీర్ పండుగ గురించి వివరిస్తూ, ఇస్లామిక్ సంవత్సరంలో చివరి నెల జిల్ – హిజ్జా అంటే హజ్ నెల అని, ముస్లింలు ఈ నెలలోనే హజ్ చేస్తారన్నారు. మక్కాలో ఇస్లాం ప్రవక్త తన జీవితంలోని చివరి సంవత్సరంలో హజ్ చేసిన అనంతరం మదీనాకు తిరిగి వస్తుండగా దాదాపు 15నుండి20 కి.మీ.వచ్చేసరికి అక్కడ అల్లాహ్ దేవదూత జిబ్రియేల్ ద్వారా సందేశాన్ని పంపిస్తారు.ఆ సందేశం ఏమిటంటే "ఓ ప్రవక్తా' నీ తర్వాత వారసుడిగా ఉండేందుకు ఓ దూతను నియమించు, ఈ సందేశం ఇప్పటికీ ఖురాన్లో ఒక శ్లోకం రూపంలో ఉంది. అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం, ప్రవక్త యాత్రికులందరినీ గదీర్ క్షేత్రంలో నిలిపివేసి, అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం, అతను తన బంధువు, అల్లుడు అయిన హజ్రత్ అలీ ప్రపంచానికి నాయకుడిగా, గురువుగా ఉంటారని తెలిపారు. ఆ సమయంలో ఆ మైదానంలో



లక్షా ఇరవై వేల మంది కంటే ఎక్కువ మంది ఉన్నారు. ఆ రోజు జిల్–హిజ్జా మాసం పద్దెనిమిదో తేదీ.ఆనాటి నుండి నేటి వరకు షియా ముస్లింలు అల్లాహ్, ప్రవక్త యొక్క ఆజ్ఞలను పాటిస్తూ ఇస్లాం యొక్క పెద్ద పండుగగా జరుపుకుంటారు. పండుగ రోజు కొత్త బట్టలు ధరిస్తారు, ప్రత్యేక నమాజులు చదివి, పేదలకు దాన ధర్మాలు చేస్తారు. హజ్రత్అలీని ప్రవక్త తర్వాత ఆయన యొక్క వారసుడిగా పరిగణించి, విశ్వసిస్తూ గౌరవార్థం పద్యాలను పఠిస్తారు.

# సిపిఐ బస్సుయాత్ర జయప్రదం చేయాలి

## రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ రావు


**ఆలమూరు, జులై 7, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరులో శుక్రవారం స్థానిక సమతా కార్యాలయం నందు కొత్తపేట నియోజకవర్గం కార్యదర్శి కొండే రామకృష్ణ అధ్యక్షతన సిపిఐ జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 6వ తేదీ వరకు జరగబోయే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జరుపుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బస్సు యాత్రలో భాగంగా ఆగస్టు 21వ తేదీన అమలాపురంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లాలోని అన్ని మండల శాఖల నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అలాగే కొత్తపేట నియోజకవర్గంలో ఆగస్టు 9వ తేదీన జరగబోయే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభని విజయవంతం చేయాలన్నారు.



ఈ సమావేశంలో జిల్లా సిపిఐ సెక్రెటరీ కే.సత్తిబాబు, రామచంద్రపురం నియోజకవర్గ కార్యదర్శి పి.రాము, ముమ్మిడివరం నియోజకవర్గ కార్యదర్శి శీలం వెంకటేష్, అమలాపురం నియోజక వర్గం కార్యదర్శి ఎన్.శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వి.శ్యామ్యూల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ జి.రవికుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ బి.బాలకృష్ణ, పలువురు మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మళ్లీ వైసీపీ ప్రభుత్వమే గెలుస్తాదని నమ్మించే ప్రయత్నం! సోషల్ మీడియా దుష్ప్రచారం

## కొట్టి పారేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్



**గోకవరం, జులై 7, (ప్రభాతవార్త):** 2019లో పీ.కే తప్పుడు సలహాలతో అబద్ధాలు మోసపూరిత మాటలతో ప్రజల్ని ఏమార్చి అధికారం చేజిక్కించుకున్న సీఎం జగన్మోహన్ రెడ్డి మళ్ళీ అదే కుట్రతో ఏపీలో ప్రధాన ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాతో పాటు 250 పైగా స్వతంత్ర యూట్యూబ్ చానల్స్ ను కోట్ల రూపాయల ప్రజాధనంతో కొనుగోలు చేసి తనకు అనుకూలంగా దుష్ప్రచారం చేసుకుంటూ ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఏదో చేసేసామని, సర్వేలన్నీ మాకే అనుకూలంగా ఉన్నాయని, అన్నివర్గాలు మా పరిపాలనను అభినందిస్తున్నట్లు, మొత్తం చెప్పినవన్నీ నెరవేర్చినట్లు, రాష్ట్ర ప్రజలు చాలా ఆనందంలో ఉన్నట్లు, తిరిగి రాష్ట్ర ప్రజలు వైసీపీకే ఓట్లు వేస్తారని 2024 లో కూడా వైసిపి ప్రభుత్వమే వస్తాదని స్వతంత్ర యూట్యూబ్ చానల్స్ ద్వారా ఎలివేషన్లు ఇచ్చుకుంటూ, దుష్ప్రచారం చేస్తూ మళ్లీ కొత్త కొత్త కుట్రపూరిత ఆలోచనలతో ప్రజలను నమ్మించే ప్రచారం చేయిస్తున్నారు. గత 2019లో కూడా ఈ ఐ ప్యాక్ ప్రశాంత్ కిషోర్ మరియు అతని సోషల్ మీడియా బృందానికి వేల కోట్లు కుమ్మరించి చంద్రబాబుపై అబద్దాలు, అవాస్తవాలు విషప్రచారం చేసి గద్దెనెక్కాడు. అప్పట్లో చంద్రబాబుపై చేసిన తప్పుడు ఆరోపణలు అధికారంలో ఉండి ఒక్కటి కూడా నిరూపించలేకపోయాడు ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని 2024లో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం రావడం ఖాయమని, మీ సోషల్ మీడియా మిగతా మీడియాలు తప్పుడు ప్రచారాలు రాష్ట్ర ప్రజలు గమనించారని, మీరు ఎంత నటించిన ఎన్ని అబద్ధాలు ఆడిన, ఎన్ని ఎత్తులు పై ఎత్తులు వేసిన రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మీ దుష్ప్రచారం అంతా రాష్ట్ర ప్రజలు నమ్ముతా లేదని, రాబోయే ఎన్నికలలో మీకు భంగపాటు తప్పదని, లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు ఆభూతకల్పనలతో మాయ చేసి, మసిపూసి మారేడుగాయ చేసి ఓట్లు కొల్లగొట్టాలని మీరు పన్నే కుట్ర పూరిత పన్నాగం నెరవేరడం కల్లని భరత్ సోషల్ మీడియా దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టినాడు.

# నాగుల్లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం

**పి.గన్నవరం, జులై 7, (ప్రభాతవార్త):** మండలంలోని నాగుల్లంక గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ మేరకు పి. గన్నవరం మండల పరిషత్ అధ్యక్షురాలు, సి హెచ్ సి అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి భూలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, నాగుల్లంక గ్రామ సర్పంచ్ యల్లమెల్లి కృష్ణవేణి, వాడ్రేవుపల్లి గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి ఉమామహేశ్వరి పాల్గొని ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.



ఈ సందర్భంగా ఆ సిహెచ్సి పరిసరాలను, రోగులకు అందుకున్న సదుపాయాలను వారు పరిశీలించారు.

## అవ్వ నోట జగనన్న మాట



**అమలాపురం రూరల్, జులై 7, (ప్రభాతవార్త):** అవ్వ ఎలా ఉన్నావ్... నెల నెల పింఛన్ వస్తుందా... ఇంతకీ ఆ పింఛన్ ఎవరు ఇస్తున్నారో తెలుసా అంటూ ఓ వృద్ధురాలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆప్యాయంగా పలకరించారు. దాంతో ఆ వృద్దురాలు నోట జగనన్న మాట వచ్చింది... జగనన్న ఇస్తున్నారంటూ ఆ వృద్ధురాలు చెప్పడంతో గడపగడపకు కార్యక్రమంలో నవ్వులు విరబూసాయి. నీకు కూడా జగనన్నేన అంటూ ఆ అవ్వతో డాక్టర్ శ్రీకాంత్ ఎంతో ఆప్యాయతతో ముచ్చటించారు. మర్చిపోకుండా జగనన్నను గుర్తుపెట్టుకోవాలంటూ ఆ అవ్వకు శ్రీకాంత్ సూచించారు. ఈ సంఘటన అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామ పరిధి ముంగండవారి పేటలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చోటు చేసుకుంది.

## ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం



**మామిడికుదురు, జులై 7, (ప్రభాతవార్త):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మామిడికుదురు సెంటర్లో ఘనంగా నిర్వహించారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నూటుకుర్తి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఆకుమర్తి రత్నకుమారి ఎమ్మార్పీఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాజన నేత మంద కృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నేదునూరి రాజేష్, మంద గాంధీ, కండేళ్ళ వెంకటేశ్వరరావు, ముసూడి నరసింహస్వామి, మల్లవరపు దుర్గాప్రసాద్, ఆకుమర్తి వెంకట రమణ, చుట్టుగుల్ల బుజ్జిబాబు, సిర్రా శ్రీనివాసరావు, తవిటికి భాను కృష్ణ, ఆకుమర్తి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి వేతనదారుల హాజరు తనిఖీ చేసిన డ్వామా పిడి



**ప్రత్తిపాడు. జూలై 7 (ప్రభాతవార్త):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనితీరు నందు డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి ఆకస్మిక తనిఖి చేసారు. ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామ పంచాయితీ నందు ఆకస్మిక తనిఖీ చేసి మస్తర్లు మరియు ఉపాధి వేతనదారుల హాజరు తనిఖీ చేయడం జరిగినది. ఉపాధి వేతన దారులతో సమావేశమై షెడ్యూల్ క్యాస్ట్ మరియు షెడ్యూల్ తెగ వేతనదారులకు 100 రోజులు పని కల్పించవలసినదిగా ఆదేశించియున్నారు. కనీసం 5 గంటలు పని చేస్తే వారికి రోజుకు రూ.272 లు రావడం జరుగునని మరియు వర్ష కాలములో చేయు పనులు గుర్తించి అంచనాలు తయారు చేసి ఉపాధి వేతనదారులకు పని కల్పించవలసినదిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమములో ఎ.పి.ఓ అమరాది నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు క్షేత్ర సహాయకులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.


## కల్వర్టు పరిశీలించిన సబ్ కలెక్టర్



**సీతానగరం, జులై 7, (ప్రభాతవార్త):** మండలంలో బొబ్బిల్లంక మిర్తిపాడు మధ్య బురద కాలువపై వంతెనను సబ్ కలెక్టర్ చైత్ర వర్షిణి, వ్యవసాయ శాఖ జేడీ ఎస్ మాధవరావు, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు తదితరులు పరిశీలించారు. బురద కాలువపై నిర్మించిన వంతెన వల్ల ఆగస్టు నెల నుంచి డిసెంబర్ నెల వరకు సుమారు 8 వేల ఎకరాలలో నీరు నిలిచిపోయి నియోజకవర్గంలో అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారని కావున సమస్యను పరిష్కరించాలని గతంలో నిర్మించిన వంతెన నిర్మాణంలో లోపం ఉండడం వల్లే ముంపు ఏర్పడుతుందని దానిని సరి చేయాలంటూ గత నెల 22వ తేదీన రైతులు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ తదితరులు వంతెన వద్ద రైతుల నుంచి వివరాలు సేకరించారు. నివేదికను కలెక్టర్ కి అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. కోటి, ములగాడ, కూనవరం, మిర్తిపాడు, కాపవరం గ్రామాల రైతులు వ్యవసాయ శాఖ ఏవో సూర్య రమేష్, ఎంపీపీ గుర్రాల జ్యోస్న పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంభీర్‌పై లక్నోఫ్రాంచైజీ ఓనర్స్ గుస్సా

**న్యూఢిల్లీ:** లక్నోసూపర్‌జెయింట్స్ తమ టీమ్ మెంటార్‌గా కొనసాగుతున్న టీమిండియా మాజీఓపెనర్ బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్‌పై వేటువేసేందుకు సిద్ధం అవుతోంది. రెండుసీజన్లలో టీమ్ టైటిల్ అందుకోలేక పోవడంతోపాటు అనవసర గొడవలతో టీమ్‌ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాడని మేనేజ్‌మెంట్ గంభీర్‌పై ఆగ్రహంతో ఉంది. ఐపిఎల్ 2023 సీజన్ సందర్భంగా ఆర్సీబీ అభిమానులతోపాటు స్టార్‌ప్లేయర్ కోహ్లీతోగంభీర్ గొడవకు దిగడంపై లక్నో మేనేజ్‌మెంట్ కోపంగా ఉంది. గొడవ కారణంగా లక్నో ఫ్రాంచైజీని అభిమానించేవారికంటే ద్వేషించేవారే ఎక్కువయ్యారు. జట్టుకు ఈ సంఘటన తీరని నష్టం కలిగించిందని యాజమాన్యం ఆగ్రహంతో ఉంది. ఇప్పటికే సోషల్‌మీడియా ప్రతినిధిని మార్చారు. గంభీర్‌పై వేటు వేయడంపై ఆలోచనచేస్తున్నారు.ఇదే విషయమై గంభీర్‌ను కూడా వివరణ కోరనున్నారు ఐపిఎల్ 2024 మినీవేలం వరకూ తుదినిర్ణయం తీసుకుంటారని అంచనా. ఇతర జట్లకంటే ఐపిఎల్‌లో ఎల్ఎస్జీకి ఫ్యాన్స్ బేస్ చాలా తక్కువగా ఉందని కెప్టెన్ రాహుల్‌కూడా తడబడుతుండటంతో ఫ్యాన్స్ పెరగడంలేదని టీమ్ ఓనర్స్ గుర్తించారు. ఐపిఎల్‌లాంటి లీగ్స్‌కు ఫ్యాన్‌బేస్ చాలా అవసరమని గుర్తించిన ఎల్లెస్జీ ఫ్రాంచైజీ ఆదిశగా కూడా యోచనచేస్తోంది. మరోవైపు గంభీర్‌కూడా సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో ఐపిఎల్ 2024కు దూరంగా ఉండాలనుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతంఎంపిగా ఉన్న గంభీర్ మళ్లీ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకు యత్నిస్తున్నాడు. ఇదేక్రమంలో ఆతడు మెంటార్‌గా ఉండేందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది.



## పాక్ టీమ్ పర్యటన కోసం
# భారత్‌కు ప్రత్యేక బృందం




**కరాచి:** భారత్ వేదికగా ఈ ఏడాదిచివరిలో జరిగే వన్డే వరల్డ్‌కప్ షెడ్యూలు వచ్చేసింది. మెగా టోర్నీలో ఎలా ఆడాలో ఎలాంటి టీమ్‌ను ఎంపికచేయాలనే అంశాలపై అన్ని జట్లు ఇప్పటినుంచే వ్యూహాల్లో ఉన్నాయిదాయాది పాకిస్థాన్ మాత్రం ఈ టోర్నీలో పాల్గొనే విషయమై ఇప్పటివరకూ స్పష్టత ఇవ్వలేదు. అటు పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డుకూడా భారత్‌లోపర్యటించేందుకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని తేల్చింది. దీనితో పాక్‌ప్రధాని షెహబాజ్‌షరీఫ్ ఒక అత్యున్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసారు. విదేశాంగమంత్రి భిలావల్‌భుట్టో నేతృత్వంలోని కమిటీ ప్రపంచకప్‌కోసం భారత్‌లో పాక్ పర్యటించే విషయమై నిర్ణయించాల్సి ఉంటుంది. భారత్ పాకిస్థాన్‌లకుసంబంధించిన అన్ని అంశాలపై ఈకమిటీ చర్చించి తుది నివేదికనున ప్రధానికి అందించనుంది. పిసిబిలోపాక్‌ప్రధానికి పేట్రన్ ఇన్‌చీఫ్ హోదా ఉంది. ఈ కమిటీలో పాక్‌క్రీడల శాఖమంత్రి అహసాన్ మజారి, మరియం ఔరంగజేబ్, అసద్ మహమూద్, ఖమర్‌జమాన్‌కైరా, మాజీ దౌత్యాధికారి తారిక్ ఫాత్మీలు ఉన్నారు. భారత్‌కు ఒక ఉన్నతస్థాయి బృందాన్ని పంపి పాక్ మ్యాచ్‌లు ఆడే వేదికల్లో భద్రతపై పరిశీలించాలన మంత్రులు ఇప్పటికే పిసిబికి సూచించారు. పిపిబి తాత్కాలిక చీఫ్ జకా ఆష్రాఫ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సల్మాన్ తసీర్ దర్బన్‌లోజరిగే ఐసిసి సమావేశంలోపాల్గొనేందుకు శనివారం వెళ్లనున్నారు. భద్రతా కారణాలుచూపించి పాకిస్థాన్‌లో పర్యటించేందుకు భారత్ పదేపదే విముఖత వ్యక్తంచేస్తున్న విషయాన్ని వారు సమావేశంలో చర్చించారు. ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలు ఉన్న కారణంగా భారత్ పాక్‌లు ఐసిసి, ఆసియాకప్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. అక్టోబరు 15న భారత్‌పాక్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని మోడీ స్టేడియంలోజరుగుతుంది.

# లీడ్స్ గ్రౌండ్‌లోని మెక్‌కల్లమ్‌కు నోఎంట్రీ

### హెడ్‌కోచ్‌తో సెక్యూరిటీగార్డు వాగ్వాదం

**లీడ్స్:** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్, ఆసీస్‌లమధ్య జరుగుతున్న మూడో టెస్టు ఆసక్తిగా సాగుతోంది.రెండోరోజు ఆటలో మొత్తం 11 వికెట్లు పడటంతో మ్యాచ్ మలుపులు తిరుగుతూ సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగుల స్వల్ప ఆధిక్యం సంపాదించిన ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో తడబడుతోంది. శుక్రవారం ఆటముగిసే సమయానికి 116/4తో నిలిచిన కంగారూ జట్టు 142 పరుగుల ఆధిక్యంలో ఉంది.ప్రస్తుతానికైతే ఆ జట్టుదే కాస్త పైచేయిగా కనిపిస్తోంది. మూడో టెస్టుప్రారంభానికి ముందు హెడ్డింగ్లీ స్టేడియం ప్రవేశ ద్వారం వద్ద ఎంట్రీపాస్‌లేదని ఇంగ్లండ్‌ప్రధాన కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను లోపలికి అనుమతించలేదు. ఇంగ్లండ్ మీడియాలో ఈ నిలిపివేతపై భారీ కథనాలు వచ్చాయి. సరైన ఎంట్రీపాస్ లేకపోవడంతో మెక్‌కల్లమ్‌ను భద్రతా సిబ్బంది గేటువద్ద ఆపేసారు. డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డ్ మెక్‌కల్లమ్‌ను గుర్తుపట్టలేదు. అంతేకాకుండా ఆతడితో వాగ్వాదానికి దిగాడు. దీనితో అక్కడగందరగోళ పరిస్థితి ఏర్పడటంతో సెక్యూరిటీ గార్డ్ తన ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడటానికి ప్రయత్నించారు. ఈక్రమంలో సహనం కోల్పోయిన మెక్‌కల్లమ్ తీవ్రపరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుందనిభద్రతా సిబ్బందిని హెచ్చరించి అక్కడినుంచి ముందుకువెళ్లిపోయాడు.



# వింబుల్డన్‌లో అల్కరాజ్ హాల్‌చల్

### ప్రీక్వార్టర్స్‌కు జెస్సికా, అజరెంకా

**వింబుల్డన్:** వరల్డ్ నంబర్‌వన్ టాప్‌సీడ్‌ప్లేయర్ కార్లోస్ అల్కరాజ్ వింబుల్డన్‌లో దుమ్మురేపాడు. వరుసగా రెండో ఏడాది ఈ స్పెయిన్ యువకెరటం మూడోరౌండ్‌లోకి వచ్చాడు. పురుషుల సింగిల్స్‌లో రెండోరౌండ్ మ్యాచ్‌లో టాప్‌సీడ్ అల్కరాజ్ 6:4, 7:6, 6-3తో ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్‌ను ఓడించాడు.రెండున్నర గంటలపాటు సాగిన ఈమ్యాచ్‌లోప్రత్యర్థినుంచి ప్రతిఘటన ఎదురయినా అద్భుత ఆటతీరుతో అల్కరాజ్‌మూడు సెట్లలోనే మ్యాచ్‌ను ముగించాడు. ఈ మ్యాచ్‌లో ఐదు ఏస్‌లు సంధించిన అల్కరాజ్ 32 విన్నర్లుకూడా కొట్టాడు. మూడో రౌండ్ మ్యాచ్‌ల్లో ఎనిమిదవ సీడ్ ఇటలీకి చెందిన సిన్నర్ 3-6, 6-2, 6-3, 6-4తో ఫ్రాన్స్‌కు చెందిన హాలిస్‌పై విజయం సాధించారు. పోలెండ్‌కు చెందిన హుర్కాజ్ 7-6, 6-4, 6-4తో 14వ సీడ్ ఇటలీకి చెందిన ముసేటిని కంగుతినిపించాడు.మరోమ్యాచ్‌లో కజకిస్థాన్‌కు చెందిన బబ్లిక్ జర్మనీకి చెందిన మార్టెరర్‌పై నెగ్గి ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించాడు. అయితో సీడ్ గ్రీస్‌కు చెందిన సిట్సిపాస్ కష్టంగా రెండో రౌండ్ దాటాడు. హోరాహోరీపోరులో మాజీ ఛాంపియన్ బ్రిటన్‌కు చెందిన ఆండ్రీ ముర్రేపై గెలిచాడు. మహిళల సింగిల్స్‌లో బెలారస్ స్టార్ విక్టోరియా అజరెంకా తన జోరు కొనసాగిస్తోంది. ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. మూడోరౌండ్ మ్యాచ్‌లో అజరెంకా రష్యాకు చెందిన కసకీనాను ఓడించింది. ఈమ్యాచ్‌లో 5సార్లు ప్రత్యర్థి సర్వీస్‌బ్రేక్‌చేసిన అజరెంకా18 విన్నర్లు సాధించింది. వింబుల్డన్‌లో మొదటిరెండురోజులు వర్షంరావడంతో తొలిరౌండ్‌మ్యాచ్‌లు మూడోరోజుకూడా కొనసాగాయి.




# కోహ్లీ, సచిన్‌లను మించిన బిలియనీర్ క్రికెటర్

**వదోదర:** క్రికెట్‌లో బిలియనీర్లు ఎవరంటే ముందుగా వచ్చేపేర్లు విరాట్‌కోహ్లీ, మహేంద్రసింగ్ ధోనీ, రోహిత్‌శర్మ ఇలా రకరకాల పేర్లు వస్తాయి. కోహ్లీ నికర ఆస్తి వెయ్యికోట్లు దాటిందంటారు. మాజీ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నికర ఆస్తులు 1250 కోట్లు, ఎంఎస్‌ధోనీ ఆస్తివిలువ 1040 కోట్లు ఉంటుందన్న అంచనాలు జోరుగా ఉంటాయి. వీరందరికీ మించిన బిలియనీర్‌క్రికెటర్ మరొకరు వెలుగులోకి వచ్చారు. క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం ఎంతమాత్రం లేని ఆతనిపేరు సమర్‌జిత్ రంజిత్ సింగ్ గైక్వాడ్. ఆయన ఆస్థి విలువ సుమారు 20 వేలకోట్లకుపైమాటే. గైక్వాడ్‌కు ఇంత ఆస్థి రావడానికి కారణం ఆయన కుటుంబ నేపథ్యమే. వదోదర మహారాజు రంజిత్‌సింహ్‌ప్రతాప్‌గైక్వాడ్, శుభంగిరాజేల ఏకైక కుమారుడే సమర్‌జిత్‌సింగ్ గైక్వాడ్. 2012లో తన తండ్రి మరణానంతరం సమర్‌జిత్‌కు మహారాజుగా పట్టాభిషేకం జరిగింది. అతిపెద్దప్రైవేటు నివాసం అయిన లక్ష్మీవిలాస్‌ప్యాలెస్, మోతిబాగ్‌స్టేడియం, మహారాజ ఫతేసింగ్‌మ్యూజియంలకు ఇతడే యజమాని. 600ఎకరాలకుపైగా రియాల్టీభూములున్నాయి. గుజరాత్, వారణాసిలలో 17 దేవాలయాలు, ట్రస్ట్‌లను కూడా నిర్వహిస్తున్నారు. 2002లో వంకనేర్‌రాష్ట్రకుటుంబానికి చెందిన రాధికా రాజేని వివాహంచేసుకున్నారు. ఇద్దరుక ఉమార్తెలు 2014లో నవంబరులోభారతీయ జనతాపార్టీలోచేరారు. అయితేక్రియాశీల రాజకీయాలకు ఆయన దూరం. క్రికెట్‌పరంగాచూస్తే బరోడా తరపున 1987-89 మధ్య రంజీట్రోఫీలో ఆరుమ్యాచ్‌లు ఆడి 119 పరుగులుచేసాడు. అత్యధిక స్కోరు 65, మూడు క్యాచ్‌లు అందుకున్నాడు. బరోడా క్రికెట్ అసోసియేషన్‌కు అధ్యక్షుడుగా కూడా పనిచేసారు.

# గంగూలీ ఆన్‌లైన్ కోచింగ్

### 'సౌరభ్‌గంగూలీ మాస్టర్‌క్లాస్' యాప్ షురూ!



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అయితే తన 51వ పుట్టినరోజు సందర్భంగా గంగూలీ కీలకప్రకటనచేసారు.సౌరభ్ గంగూలీ మాస్టర్‌క్లాస్‌పేరుతో యాప్‌ను అందుబాటులోకి తెచ్చి నాయకత్వ లక్షణాలపై ఆన్‌లైన్‌కోర్సు ప్రవేశపెడుతున్నట్లు ట్వీట్‌చేసాడు. 16 ఏళ్ల అంతర్జాతీయ క్రికెట్, పెద్దసంఖ్యలోమ్యాచ్‌లు ఆడిన అనుబంతో నా 51వ పుట్టినరోజున కీలక నిర్ణయం తీసుకున్నా. నేను నేర్చుకున్న అంశాలను మీకోసం తీసుకొస్తున్నా సౌరభ్‌గంగూలీ మాస్టర్‌క్లాస్ అనే యాప్‌ద్వారా మొదటిసారినాయకతక్వంపై ఆన్‌లైన్‌కోర్సును అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించాడు. ఇందుకోసం కృషిచేసిన క్లాస్‌ప్లస్ ఎడ్‌టెక్ స్టార్టప్‌కు ధన్యవాదాలని చెప్పాడు. గంగూలీ నిర్ణయానికి మాజీ క్రికెటర్లు బిసిసిఐ ప్రధాన కార్యదర్శి జైషా అభినందిస్తూనే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జైషాతోపాటు సురేష్‌రైనా, యువరాజ్‌సింగ్, వసీమ్ జాఫర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌క్రికెట్‌కు నువ్వుధరించిన జెర్సీ, నువ్వాడిన కాలం ఎంతోప్రత్యేకం. టీమిండియాను ఉన్నతశిఖరాలకు చేర్చిన ఘనత సాధించిన కెప్టెన్‌గా చరిత్రలో నిలిచిపోతామని వసీమ్‌జాఫర్ అన్నాడు. సురేష్‌రైనా మాట్లాడుతూ మైదానంలోనూ, బయటా కూడా నువ్వు నిజమైన లెజెండ్ అని కొనియాడాడు.

# పెప్సికోకు ఢిల్లీ హైకోర్టు షాక్

**న్యూఢిల్లీ, జులై 8:** న్యూయార్క్‌కు చెందిన ప్రముఖ కంపెనీ పెప్సికో ఇంక్ ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కంపెనీ లేస్ పొటాటో చిప్‌ల కోసం ప్రత్యేకంగా పండించిన బంగాళ దుంప రకానికి సంబంధించిన పేటెంట్‌ను రద్దు చేసిన ఆర్డర్‌పై పెప్సికో ఇంక్ చేసిన అప్పీల్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. మొక్కల రకాలు, రైతుల హక్కుల పరిరక్షణ అథారిటీ 2021లో పెప్సికో ఎఫ్‌సి5 బంగాళాదుంప రకానికి మంజూరు చేసిన మేథో రక్షణను ఉపసంహరించుకుంది. భారతదేశ నియమాలు విత్తన రకాలపై పేటెంట్‌ను అనుమతించడం లేదని పేర్కొంది. విత్తన రకంపై కంపెనీ పేటెంట్‌ను క్లెయిమ్ చేయలేమని రైతుల హక్కుల కార్యకర్త కవిత కురుగంటి వాదించడంతో పెప్సికో పేటెంట్ కవర్‌ను అథారిటీ తొలగించింది. పేటెంట్ కవర్ రద్దుపై పెప్సికో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. అధికారిక నిర్ణయంపై పెప్సికో చేసిన అప్పీల్‌ను ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నవీన్ చావ్లా జులై 5 నాటి ఉత్తర్వుల్లో తోసిపుచ్చారు. 'మాకు ఆర్డర్ గురించి తెలుసు, దానిని సమీక్షించే ప్రక్రియలో ఉన్నాము' అని పెప్సికో ఇండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. 1989లో భారతదేశంలో మొట్టమొదటి పొటాటో చిప్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసిన యుఎస్ స్నాక్స్, డ్రింక్స్ తయారీదారు పెప్సికో, ఎఫ్‌సి5 సీడ్ రకాన్ని రైతులకు సరఫరా చేసింది. దీనికి ప్రతిగా వారు తమ ఉత్పత్తులను కంపెనీకి స్థిర ధరకు కంపెనీకి విక్రయిస్తారు. పెప్సికో ఎఫ్‌సి5 రకాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేసిందని కంపెనీపేర్కొంది. ఎఫ్‌సి5 రకం బంగాళాదుంప చిప్స్ వంటి స్నాక్స్ చేయడానికి అవసరమైన తేమను తక్కువగా కలిగి ఉంటుందని చెప్పింది. సాగుదారులు దాని పేటెంట్‌ను ఉల్లంఘించారని ఆరోపించింది. పేటెంట్ ఉల్లంఘనకు పాల్పడినందుకు కంపెనీ ఒక్కొక్కరి నుంచి 10 మిలియన్ రూపాయల కంటే ఎక్కువ పరిహారాన్ని డిమాండ్ చేసింది. నెలరోజుల్లోనే పెప్సికో రైతులపై దావాలను ఉపసంహరించుకుంది. పెప్సికో భారతదేశంలో పేటెంట్ ఉల్లంఘన సమస్యలను ఎదుర్కొంటున్న రెండవ అతిపెద్ద కంపెనీగా ఉంది.




# క్యాష్‌బ్యాక్స్, రివార్డ్స్‌పై జీఎస్టీ వడ్డింపు

**న్యూఢిల్లీ, జులై 8:** క్రెడిట్ కార్డు వినియోగదారుల్లో దీని వినియోగంపై పలు అనుమానాలు ఉన్నాయి. కార్డు వినియోగించడం వల్ల వచ్చే రివార్డు పాయింట్లు, క్యాష్ బ్యాక్స్‌పై ఆదాయపు పన్ను ఉంటుందా అని అనుమానాలు ఉన్నాయి. చాలా ఫైనాన్స్ సంస్థలు వినియోగదారులను ఆకర్షించేందుకు కొనుగోళ్లపై తక్షణ తగ్గింపులు, రివార్డ్ పాయింట్లు, క్యాష్‌బ్యాక్‌లు, ఉచిత మెంబర్‌షిప్స్ వంటి ప్రయోజనాలను అందిస్తున్నాయి. అయితే క్రెడిట్ కార్డ్ వినియోగం ద్వారా పొందే రివార్డులపై పన్ను విధించబడుతుందని కస్టమర్లు గమనించాలి. వాటిని ఇన్‌కమ్ ఫ్రమ్ అదర్ సోర్సెస్ కింద వర్గీకరించబడతాయని గుర్తుంచుకోవాలి. ఎవరైనా కార్డుహోల్డర్ ఒక ఆర్థిక సంవత్సరంలో మొత్తం క్యాష్‌బ్యాక్ రూ.50వేలు దాటి పొందినట్లయితే అది పన్ను పరిధిలోకి వస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. క్రెడిట్‌కార్డు కంపెనీలు సాధారణంగా ఒక ఆర్థిక సంవత్సరంలో రివార్డులు లేదా రూ.5వేల కంటే ఎక్కువ క్యాష్‌బ్యాక్‌లపై 10శాతం చొప్పున టిసిఎస్‌ని మినహాయించు కుంటాయి. ఆదాయపు పన్ను చట్టంలోని వివిధ సెక్షన్ల కింద తగ్గింపులు, మినహాయింపులను క్లెయిమ్ చేయడం ద్వారా క్రెడిట్‌కార్డ్ రివార్డ్‌లపై పన్ను బాధ్యతను తగ్గించుకోవచ్చు. రానున్న కాలంలో క్రెడిట్ కార్డ్ ద్వారా చేసే కొనుగోళ్ల ద్వారా పొందే క్యాష్‌బ్యాక్‌పై ప్రభుత్వం కత్తెర వేసేందుకు జిఎస్‌టిని తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. గతంలో కార్డు ఛార్జీలు, ఫీజుపై మాత్రమే జిఎస్‌టి ఉండేది. చెల్లించాల్సిన మొత్తంపై మాత్రం వర్తించేది కాదు. కానీ ప్రస్తుతం క్యాష్‌బ్యాక్ ఆఫర్లను మార్కెటింగ్ బ్రాండింగ్ సర్వీస్‌పరిధిలోకి తీసుకురావాలని కూడా చూస్తోంది. దీనికి అనుగుణంగా జిఎస్‌టి పరిధిని విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. కానీ దీనిపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.




# వాణిజ్యం

# హిందుస్థాన్ జింక్ మధ్యంతర డివిడెండ్

**ముంబై, జులై 8:** హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి డివిడెండ్‌ను ప్రకటించింది. ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.7 మధ్యంతర డివిడెండ్‌ను ఇవ్వడానికి ఇటీవల జరిగిన బోర్డు మీటింగ్‌లో నిర్ణయించారు. కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్న దాని ప్రకారం, మధ్యంతర డివిడెండ్ చెల్లింపు తేదీ జులై 15, 2023గా పేర్కొంది. ఈ చెల్లింపు కారణంగా కంపెనీ మొత్తం రూ.2,957.72 కోట్లను తన షేర్‌హోల్డర్లకు చెల్లింపులు చేయనుంది. ఇంతకుముందు హిందుస్థాన్ జింక్ 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.75.5 డివిడెండ్ ప్రకటించింది. గతమూడేళ్లలో కంపెనీ చేసిన అతితక్కువ మధ్యంతర డివిడెండ్ ప్రకటన కూడా ఇదే. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌లో వేదాంత లిమిటెడ్ 64.92 శాతం వాటా కలిగి ఉంది. దీని ప్రకారం, వేదాంతలిమిటెడ్‌కు డివిడెండ్ రూపంలో రూ.1,920 కోట్లు లభిస్తాయి. హిందుస్థాన్ జింక్ షేర్లు ఈ యేడాది 4.7 శాతం పెరగ్గా, వేదాంత షేర్లు 11.1 శాతం పడిపోయాయి.




# యుపిఐతో ఇ-రూపీ జోడీకి ఆర్‌బిఐ కసరత్తు!

**న్యూఢిల్లీ, జులై 8:** యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ)తో సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) కలిసి పరస్పరం సహకారం పొందేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంకు ప్రయత్నిస్తోంది. దీనికి సంబంధించి ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ రవి శంకర్ ఓ సమావేశంలో వివరించారు. సిబిడిసి (ఇ-రూపీ) విస్తరణ కోసం యూపిఐతో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చాలా మంది వద్ద క్యూఆర్ కోడ్‌లు ఉన్నాయి. ఇదే సమయంలో ప్రజల వద్ద, వ్యాపారుల వద్ద సిబిడిసి వంటి డిజిటల్ కరెన్సీ ఉంటే క్యూఆర్ కోడ్ ద్వారా నగదు లావాదేవీలు నిర్వహించవచ్చు. ఇప్పటికే 9 బ్యాంకులు ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. రానున్న రోజుల్లో మరో మూడు-నాలుగు బ్యాంకులు కూడా ఆ దిశగా ప్రయత్నిస్తున్నాయని అన్నారు. సిబిడిసి అనేది నగదు కావడం మూలంగా ఆర్‌బిఐ యుపిఐ విధానం తరహాలో ఈ ప్రక్రియను వేగవంతం చేయకూడదని భావిస్తోంది. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లపై ప్రభావం ఏర్పడుతుంది. తద్వారా వినియోగదారులు వినియోగం తగ్గిస్తారని రవి శంకరన్ తెలిపారు. ఆర్‌బిఐ గతేడాది డిసెంబర్ నుంచి డిజిటల్ రూపాయి సిబిడిసిని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. దశలవారీగా రిటైల్ విభాగంలోనూ దీన్ని అందుబాటులోకి తెచ్చిన ఇ-రూపీని ఎస్‌బిఐతో ఐసిఐసిఐ వంటి దిగ్గజ బ్యాంకులు కూడా అందుబాటులోకి తెచ్చాయి.

# ఇకపై మొబైల్‌తోనే క్యాష్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ, జులై 8:** డెబిట్ కార్డు మర్చిపోయినా, మొబైల్ ఉంటే చాలు ఏటిఎంలో డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. మొబైల్ ఫోన్ సాయంతో డబ్బు తీసుకొనే సదుపాయాన్ని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకొచ్చింది. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ద్వారా అన్ని ఏటిఎంలలో కార్డు రహిత నగదు ఉపసంహరణను ప్రవేశపెట్టింది. దీంతో ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్స్ ద్వారా డెబిట్ కార్డు లేకపోయినా డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఫోన్ పే, గూగుల్‌పే వంటి యుపిఐ యాప్స్‌తో పాటు ఆయా బ్యాంకు యాప్స్‌ను కూడా వినియోగించొచ్చు. ఎస్‌బిఐ వినియోగదారులైతే, యోనో, ఐసిఐసిఐ బ్యాంకు హోల్డర్లయితే ఐమొబైల్ యాప్‌ను వినియోగించొచ్చు. ముందుగా సదరు ఎటిఎం యుపిఐ సదుపాయం పనిచేస్తుందో లేదో చూసుకోవాలి. మన ఫోన్‌లో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. తర్వాత ఎటిఎం స్క్రీన్‌పై విత్‌డ్రా సెక్షన్‌లో 'క్యూఆర్ క్యాష్ ఆప్షన్' ఎంచుకోవాలి. అప్పుడు తాత్కాలిక క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుంది. దీన్ని కేవలం ఒకసారి మాత్రమే వినియోగించుకొనేందుకు వీలుంటుంది. ఆ తర్వాత మీ యాప్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ స్కానర్ ఆప్షన్ ఉపయోగించి ఎటిఎం స్క్రీన్‌పై ఉన్న క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయాలి. ఆ తర్వాత యుపిఐ పిన్ ఎంటర్ చేయడం ద్వారా లావాదేఈ పూర్తి చేయొచ్చు. నెలకు రూ.లక్ష వరకు యుపిఐ ఆధారంగా ఎటిఎంలో డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చని ఆర్‌బిఐ మార్గదర్శకాలను జారీచేసింది. బ్యాంకుల నియమ నిబంధనల ఆధారంగా రోజువారీ విత్‌డ్రా పరిమితులు ఉంటాయి. ఈ విత్‌డ్రా సమయంలో ఏదైనా అంతరాయం ఎదురై డబ్బు రాకున్నా వెంటనే దగ్గర్లో ఉన్న బ్యాంకులో తెలియచేయాలి. దీంతో కొద్దిరోజుల్లోనే ఆ డబ్బు తిరిగి మీ అకౌంట్‌లో జమ అవుతుంది.



# 2025 నాటికి దేశవ్యాప్తంగా ఇథనాల్ కలిపిన పెట్రోల్ పంపులు

**న్యూఢిల్లీ, జులై 8:** దేశవ్యాప్తంగా ఇ20 పెట్రోల్‌ను విక్రయించే ఇంధన పంపుల సంఖ్యను పెంచే చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పురి అన్నారు. పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్‌ను కలిపి విక్రయించే పెట్రోల్‌ను ఇ20గా పరిగణిస్తారు. 2025 నాటికి దేశవ్యాప్తంగా ఇ20 పంపులను అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఈ యేడాది ఫిబ్రవరి మొదటి వారం నుంచి ఇ20 పెట్రోల్ పంపులను ప్రారంభించామని, ఇప్పటి వరకు మొత్తం 600 అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరో రెండేళ్లలో దేశంలోని అన్ని ప్రాంతాల్లో వీటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. 2013-14 సమయంలో పెట్రోల్‌లో ఇథనాల్ వాటా 1,53 శాతం నుంచి ఈ యేడాది మార్చి నాటికి 11.5 శాతానికి పెరిగింది. పరిమాణంపరంగా ఇథనాల్ కలిపిన పెట్రోల్ 38 కోట్ల లీటర్ల నుంచి 202-22 నాటికి 433.65 కోట్లకు చేరింది. బయో ఫ్యూయెల్ ఇంధనాన్ని విక్రయించే పెట్రోల్ పంపుల సంఖ్య 2016లో 29,890 నుంచి ఏకంగా 67,640కి పెరిగాయని మంత్రి పేర్కొన్నారు. కాగా 2025 నాటికి 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ విక్రయించాలని కేంద్రం లక్ష్యంగా ఉన్న విషయం విదితమే.

# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, జులై 8:** దేశంలోని అతి పెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రుణాలపై వడ్డీరేట్లను పెంచింది. బ్యాంకు నిర్ణయంతో రుణగ్రహీతలు ఇఎంఐని పెంచాల్సి వస్తోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంసిఎల్‌ఆర్‌ని 15 బేసిస్ పాయింట్లు పెంచింది. ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 15 బేసిస్ పాయింట్లు పెరిగి 8.25శాతానికి చేరుకుంది. అంతకుముందు 8.10 శాతంగా ఉంది. ఒక నెల ఎంసిఎల్‌ఆర్ 10 బేసిస్ పాయింట్ల పెంపుతో 8.20 శాతం నుంచి 8.30 శాతానికి పెరిగింది. మూడు నెలల రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచి 8.60శాతానికి చేర్చింది. ఆరు నెలల రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచి 80.90 శాతానికి పెంచింది. ఒక సంవత్సరం పైబడిన రుణాల ఎంసిఎల్‌ఆర్‌లో ఎటువంటి మార్పులేదు. యేడాది కాలపరిమితి కలిగిన ఎంసిఎల్‌ఆర్ ప్రస్తుతం 9.05శాతంగా ఉంది. ఎంసిఎల్‌ఆర్‌ను పెంచుతూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తీసుకున్న నిర్ణయం గృహ రుణ వడ్డీరేట్లను ప్రభావితం చేయదని బ్యాంకు తెలిపింది. ఎంసిఎల్ ఆర్ ఆధారంగా పాత వ్యక్తిగత రుణాలు, ఫ్లోటింగ్ ఆటో రుణాలు మాత్రమే వడ్డీరేటుపై ప్రభావం చూపుతాయి. బ్యాంకుల గృహ రుణాల రెపోరేటుతో అనుసంధానించి ఉంటాయి. ఎంసిఎల్ ఆర్‌ను పెంచుతూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎందుకంటే గత రెండు మానిటరీ పాలసీ కమిటీ సమావేశాల్లోఆర్‌బిఐ పాలసీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.